తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 122 పేజీలు : 10+4 వెల : 6.50

# ప్రగతి రతనాల వీణ
## ...పదేండ్ల నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర అవతరణ
దశాబ్ది ఉత్సవాలు
2014 - 2023

అస్తిత్వం కోసం ఒక జాతి కన్న కల
అలుపెరుగని దశాబ్దాల పోరాటం
అవిశ్రాంత ఆకాంక్షలే ఆయుధం
ఫలితం స్వరాష్ట్ర సాకారం!

అభివృద్ధి కోసం నిరంతర ఆరాటం
సకల జనుల సంక్షేమ సమాహారం
వ్యవసాయ వేదం.. కష్ట జీవుల స్వేదం
ఫలితం తెలంగాణ పురోగమనం!





జమ్మిచెట్టు ఆకులంత
'బంగారం'.. తెలంగాణ!
సమ్మక్కకు నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
నికార్సైన ప్రేమల నిలువెత్తు
'బంగారం'.. తెలంగాణ!
ఇది కట్ల పువ్వు..
ఇది ఊట చెలిమె..
సంతోషం వాకిట్ల
పరుచుకున్న రంగురంగుల
సింగిడి తెలంగాణ!

పదేండ్లలో
వందేండ్ల
అభివృద్ధికి
బాట

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు
జూన్ 2 నుంచి 22 దాకా..

హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి గౌరవ ముఖ్యమంత్రి **శ్రీ కె.చంద్రశేఖర్‌రావు** గారు ఈ వేడుకలను ప్రారంభిస్తారు. సచివాలయ ప్రాంగణంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి జాతికి సందేశం ఇస్తారు.

నున్నగ మెరుస్తున్న రోడ్డు పక్కన మోదుగుపూలు మెరుస్తున్నయి. ఊరి చెరువు నీళ్లల్ల కలువలు కాంతులీనుతున్నయి. చెక్‌డ్యామ్‌ల చేపలు ఎగిరెగిరి మురుస్తున్నయి. పొలంకాడి బోరుబాయి జోరుగ నీళ్లు పోస్తున్నది. పాలపిట్ట పరవశించిపోతుంటే.. పంటచేను పాల కంకులు కంటున్నది. ఎడ్ల బండ్లన్నీ వడ్ల బండ్లు అవుతున్నయ్. కట్ట మైసమ్మ ముందు కోడిని కోసి బోనమెత్తిన పాట.. నడిఊర్ల బతుకమ్మై ఆడుతున్నది. స్వరాష్ట్రం కోసం మహోద్యమమైన తెలంగాణ.. నేడు మహోజ్వలమై వెలుగుతున్నది.. సబ్బండవర్గాల సంక్షేమ సమాహారంగా సంబురం జరుపుకుంటున్నది.

ఇది పదేండ్లల్ల పల్లెపల్లెనా రాశిబోసిన సంపతి!
ఇది ప్రతి ఇంటికీ చేరుకున్న సంక్షేమ ప్రగతి!

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



# దశ దిశలా.. తెలంగాణ వికాస హేల



బతుకు అంటేనే దుర్భరం అన్న రోజుల నుంచి సంక్షేమం అంటే ఇదే అన్న స్థితికి చేరింది తెలంగాణ.
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి పథకం రూపకల్పనలో వినూత్నమైనది, అమలులో విప్లవాత్మకమైనది. ప్రతీది పేదల అభ్యున్నతికి తీసుకొచ్చిందే.
పథకాల రూపకల్పనలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తన మార్కు చూపించారు.





## 2 కోట్ల ఎకరాల మాగాణ.. నా తెలంగాణ

నాడు బీడు భూములు.. నేడు పచ్చని భూములు, నాడు కరెంటు కోతలు.. నేడు నిరంతర వెలుగులు, నాడు క్షామం.. నేడు క్షేమం. ఇదీ తెలంగాణ సాధించిన విజయం, తెలంగాణ రైతన్న గడించిన ఘనవిజయం. రెండు కోట్ల ఎకరాల మాగాణం అని గర్వంగా చెప్పుకొనే గెలుపు. రూ.లక్ష కోట్ల సంపద సృష్టించాం అని పండుగ చేసుకొనేంత సంబురం.

### 'రైతుబంధు'

ఉమ్మడి రాష్ట్రంలో కరువు, పేదరికంతో అల్లాడిన తెలంగాణ రైతన్న.. సాగుకు పెట్టుబడి కూడా పెట్టలేని దుస్థితికి చేరాడు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి, అధిక వడ్డీల బారిన పడి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ పరిస్థితిని తరిమికొట్టేందుకు సీఎం కేసీఆర్ రైతుబంధుకు శ్రీకారం చుట్టారు. ప్రతి రైతుకు ఎంత భూమి ఉంటే అంత భూమికి ఏటా ఎకరాకు రూ.10 వేలు చొప్పున 65 లక్షల మందికి పెట్టుబడి సాయం అందిస్తున్నారు. 2018 వానకాలం సీజన్ నుంచి ఇప్పటి వరకు 10 సీజన్లలో ఏకంగా రూ.65,192 కోట్లు రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశారు. ఇంత భారీ మొత్తం రైతుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో తెలంగాణ మాత్రమే.



### ఉచిత విద్యుత్తు

2016 ఏప్రిల్ 1 నుంచి 9 గంటల ఉచిత విద్యుత్తును, 2018 జనవరి 1 నుంచి 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్తును తెలంగాణ సర్కారు అందిస్తున్నది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే.

### లక్ష కోట్లు పెరిగిన వ్యవసాయ సంపద

2014-15లో పంటలు, పశు సంపద, చేపల నుంచి వచ్చిన ఆదాయం రూ.73,658 కోట్లు మాత్రమే. ఇందులో పంటల వల్ల వచ్చిన ఆదాయం రూ.41,706 కోట్లు. అదే 2020-21లో వ్యవసాయం, అనుబంధ రంగాల నుంచి వచ్చిన మొత్తం ఆదాయం రూ.1.80 లక్షల కోట్లు. ఇందులో పంటల నుంచి వచ్చిన ఆదాయం రూ. 80 వేల కోట్లు. అంటే ఏడేండ్ల కాలంలో లక్ష కోట్ల ఆదాయం పెరిగింది.

### బీమాతో ధీమా

రైతు ఏ కారణం చేత మరణించినా ఆ కుటుంబానికి ఆర్థిక అండ కల్పించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించారు. ఇందుకోసం రైతుబీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా ఆ రైతుకుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నారు. దీనికి బీమా పాలసీ మొత్తాన్ని కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఇలా నాలుగేండ్లలో 1,00,782 రైతు కుటుంబాలకు రూ.5,039 కోట్లు పరిహారంగా చెల్లించింది.

గత ఏడేండ్లలో 43.26 లక్షల మందిని రైతులకు రూ.857.27 కోట్లతో 38.34 లక్షల క్వింటాళ్ల వివిధ రకాల పంటల విత్తనాలు రాయితీపై సరఫరా

### మద్దతు ధర, కొనుగోలు కేంద్రాలు

రైతులు పండిస్తున్న ప్రతి గింజకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణే. ధాన్యం మాత్రమే కాకుండా, ఇతర పంటలను కూడా ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నది. కందులు, మక్కలు, జొన్నలు, శనగలు, పొద్దుతిరుగుడు వంటి పంటలను కొంటున్నది. 2014 నుంచి ఇప్పటి వరకు రూ.10,805 కోట్ల విలువైన 41.09 లక్షల టన్నుల ఉత్పత్తులను ప్రభుత్వం కొన్నది.



## సంక్షేమ జయ కేతనం.. నా తెలంగాణ


రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలపై చేస్తున్న ప్రతి పైసాకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రతిఫలం దక్కుతున్నది. ఆసరా పింఛన్లతో వయోవృద్ధులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా దక్కడంతోపాటు, కుటుంబంలోనూ ఆదరణ పెరిగింది. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో బాల్య వివాహాలకు అడ్డుకట్ట పడింది. మాతా శిశు మరణాల రేటు కూడా గణనీయంగా తగ్గింది. గొర్ల పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలో మాంసం ఉత్పత్తి గతంతో పోల్చితే 22 శాతం పెరిగింది. చేపల ఉత్పత్తిలోనూ దూసుకుపోతున్నది. గురుకుల విద్యాలయాల స్థాపన ద్వారా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల విద్యాభివృద్ధిలో నవశకం మొదలైంది. డ్రాపౌట్స్ తగ్గి, ఉన్నత చదువులు చదివే బాలికల సంఖ్య పెరిగింది. మైనారిటీ బాలికల విద్యలో దేశంలోనే తెలంగాణ నంబర్ 1గా నిలవటం గర్వకారణం. ఒక్కటని కాదు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకం ఆశించిన స్థాయికి మించి సత్ఫలితాలను ఇస్తున్నది. సంక్షేమ పథకాల అమలులో దేశానికే తెలంగాణ రోల్ మాడల్‌గా నిలుస్తున్నది.



## ఆధ్యాత్మిక వైభవం.. నా తెలంగాణ

తెలంగాణ రాష్ట్రం ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకున్నది. దేశంలో ఎక్కడా లేని విధంగా ఓ ప్రణాళికాబద్ధంగా ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. దేశంలోనే అత్యంత పురాతన పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా పేరొందిన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దాదాపు రూ.1,200 కోట్ల వ్యయంతో పునర్నిర్మించిన ప్రభుత్వం, ఇదే క్రమంలో రాష్ట్రంలోని ఇతర ప్రముఖ ఆలయాలను సైతం క్రమంగా అభివృద్ధి చేస్తున్నది. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్(ఎస్‌డీఎఫ్) పథకం కింద జిల్లాల్లో ఆలయాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్నది.





## దళితబంధు దర్జా.. నా తెలంగాణ

దళితుల సముద్ధరణకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా దళితబంధుకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నది. సొంత వ్యాపారాలు, తెలిసిన, నచ్చిన ఉపాధి మార్గాన్ని ఎంచుకుని జీవించడానికి దళితకుటుంబాలకు ఎలాంటి షరతులు, బ్యాంకు లింకేజీ లేకుండా ఏక మొత్తంగా రూ.10 లక్షల నగదును అందిస్తున్నది. పథకం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 38,323 దళిత కుటుంబాలకు ఆర్థిక సాయాన్ని అందజేసింది. రూ.4,400 కోట్ల నిధులను వెచ్చించింది. ఈ పథకానికి 2023-24 బడ్జెట్‌లోనూ భారీగా నిధులను కేటాయించింది. హుజూరాబాద్‌లో పూర్తిస్థాయిలో అమలు చేయగా, మిగిలిన 118 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి 1,100 మంది చొప్పున దళితబంధు పథకం ద్వారా ఆర్థిక సాయాన్ని అందజేయాలని నిర్ణయించింది. అందుకోసం బడ్జెట్‌లో రూ.17,700 కోట్లు కేటాయించింది.

దళితబంధు అమలుకు గుర్తించిన అర్హులు 38,323 మంది

నగదు పొందిన లబ్ధిదారులు 38,323 మంది (100%)

గ్రౌండింగ్ పూర్తయిన యూనిట్లు 38,323 (100%)



## ధరిత్రికి హరిత హారం.. నా తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వ చర్యలతో తెలంగాణలో గ్రీన్‌కవర్ 18 శాతం నుంచి 31.6 శాతానికి పెరిగింది.

2015లో తెలంగాణలో గ్రీన్‌కవర్ 19,854 చదరపు కిలోమీటర్లు ఉండగా, 2021 నాటికి అది 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగింది.

పచ్చదనం పెంపులో హైదరాబాద్‌కు గ్రీన్‌సిటీ అవార్డు దక్కింది. లివింగ్ గ్రీన్ ఫర్ ఎకనమిక్ రికవరీ అండ్ ఇన్‌క్లూజివ్ గ్రోత్ అవార్డునూ హైదరాబాద్ దక్కించుకున్నది.

తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మానసపుత్రికగా చేపట్టిన 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమంతో రాష్ట్రమంతా పచ్చదనం పరుచుకుంటున్నది. హరితహారం ద్వారా ఇప్పటి వరకు 268.13 కోట్ల మొక్కలను నాటారు. 19 వేల ఆవాసాలు, గ్రామపంచాయతీల్లో పార్కులను ఏర్పాటు చేశారు. పల్లెలు, పట్టణాల్లో ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటుతో ఆహ్లాదకర వాతావరణం నెలకొన్నది. యాదాద్రి మాడల్ ప్లాంటేషన్ హరితహారంలో ఒక అద్భుతం. పట్టణాల స్థానికసంస్థల బడ్జెట్‌లో కనీసం10 శాతం కచ్చితంగా హరితహారం, మొక్కల పెంపకం, సంరక్షణ, నర్సరీలు తదితర వాటి కోసం ఖర్చు చేయాలని నిర్ణయించారు. హరితహారం కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవటానికి హరితనిధిని ఏర్పాటు చేశారు.




## చదువుల తల్లి.. నా తెలంగాణ

తల్లిదండ్రులు తమ పిల్లలను ఇంగ్లిష్ మీడియంలో చదివించాలని చూస్తున్నారు. సర్కారు బడుల్లో తెలుగు మీడియంలోనే బోధించడంతో ఇలాంటి వారికి ప్రైవేట్ చదువులే దిక్కవుతున్నాయి. దీంతో ఫీజు భారం మోయక తప్పని పరిస్థితి తలెత్తింది. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని 26 వేల సర్కారు బడుల్లో 1-8 తరగతులకు ఇంగ్లిష్ మీడియం చదువులను ప్రారంభించారు. రాబోయే విద్యాసంవత్సరం నుంచి 9వ తరగతి వరకు విస్తరించనున్నారు.

సర్కారు బడుల స్వరూపాన్ని సమగ్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు - మన బడి, మన బస్తీ - మన బడి కార్యక్రమాన్ని చేపట్టింది. మూడు విడుతల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టగా, 2022-23లో మొదటి విడతలో 1,240 బడులు సిద్ధమయ్యాయి. అందులో పూర్తయినవి పూర్తయినట్టు ప్రారంభోత్సవాలు చేశారు. మొత్తం 3 విడతల్లో 3,41,265 డ్యూయల్ డెస్క్‌బల్లలు, 1,39,585 గ్రీన్ చాక్‌పీస్ బోర్డులను అమర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

డిజిటల్ క్లాసులకు 2014కు ముందు సైట్ బడ్జెట్ రూ.300 కోట్లే కాగా, ప్రస్తుతం రూ.451 కోట్లకు చేరింది.

తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా 35 గురుకుల పాఠశాలలు నడుస్తున్నాయి. 2020-21లో రూ.160 కోట్లు, తాజాగా 172 కోట్లు ఇచ్చారు.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ



# దశ దిశలా.. తెలంగాణ వికాస్ హేల





# నిండు కుండ.. నా తెలంగాణ

**రూ.38,405.2 కోట్లు**
2004–14 వరకు పదేండ్లలో తెలంగాణ ప్రాజెక్టులపై ఉమ్మడి సర్కారు పెట్టిన ఖర్చు

**రూ.1.69 లక్షల కోట్లు**
2014–23 వరకు 9 ఏండ్లలో ప్రాజెక్టులపై తెలంగాణ సర్కారు వెచ్చించిన మొత్తం

75 ఏండ్లలో దేశవ్యాప్తంగా పెరిగిన సాగు విస్తీర్ణం 7.7%

9 ఏండ్లలో తెలంగాణలో పెరిగిన సాగు విస్తీర్ణ శాతం 117%

9 ఏండ్లలో పెరిగిన సగటు భూగర్భ జల మట్టం 4.14 మీటర్లు

**ఏడేండ్లలో తెలంగాణ సర్కారు పూర్తి చేసిన పెండింగ్ ప్రాజెక్టులు:** కల్వకుర్తి, రాజీవ్ భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మిడ్‌మానేర్, సింగూరు కెనాల్స్, ఎల్లంపల్లి, కిన్నెరసాని, పాలెంవాగు, కుమ్రంభీం, మత్తడివాగు, నీల్వాయి, జగన్నాథపూర్

**తెలంగాణ ఏర్పాటు తరువాత మొదలుపెట్టి పూర్తిచేసిన ప్రాజెక్టులు:** కాళేశ్వరం, చనాకా కొరాట బరాజ్, సమ్మక్కసారక్క బరాజ్, భక్తరామదాసు, తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం



## పవర్ హౌస్.. నా తెలంగాణ

- రాష్ట్రం ఏర్పడినప్పుడు మన విద్యుత్తు స్థాపిత సామర్థ్యం 7,778 మెగావాట్లు మాత్రమే. గత 9 ఏండ్లలో దీన్ని రెట్టింపు కంటే ఎక్కువగా సాధించాం. ప్రస్తుతం 18,567 మెగావాట్లకు స్థాపిత సామర్థ్యం చేరుకున్నది.
- రాష్ట్రం ఏర్పడినప్పుడు 128 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం (6.6.2014 నాడు) ఉండగా, 14.3.2023 నాడు ఏకంగా 297.89 మిలియన్ యూనిట్ల వినియోగం జరిగింది. ఇది కూడా ఒక రికార్డు.

### వ్యవసాయానికి 24 గంటల పూర్తి ఉచిత విద్యుత్తు

వ్యవసాయంతోపాటు రాష్ట్రంలోని ప్రతి రంగానికి 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్తును అందించేందుకు వీలుగా రూ.39,321 కోట్లతో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేశారు. 2018 జనవరి 1 నుంచి పూర్తిస్థాయిలో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్తును పూర్తి ఉచితంగా కొనసాగిస్తున్నారు. ఇది దేశంలోనే రికార్డు. అందుకే అనేక రాష్ట్రాల నుంచి అధికారులు, రైతులు, సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు వచ్చి ఇక్కడ రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తును అధ్యయనం చేస్తున్నాయి.



## భువన భవన విజయం.. నా తెలంగాణ

తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖ అద్వితీయమైన విజయాలను నమోదు చేసింది. తొమ్మిదేండ్లలోనే 102లక్షల చదరపు అడుగుల మేర భవనాలు, 8,578 కిలోమీటర్లమేర రోడ్లు, 382 వంతెనలను నిర్మించి తనకు మరే రాష్ట్రమూ సాటిరాదని నిరూపించింది. నూతన సచివాలయం, 125 అడుగుల పొడవైన అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్మారక చిహ్నం వంటి కట్టడాలను నిర్మించింది. తెలంగాణ ఏర్పాటుకు ముందు కేవలం 30.43 లక్షల చదరపు అడుగుల ప్రభుత్వ భవనాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటైన తర్వాత తొమ్మిదేండ్లలో 300 రెట్లు అధికంగా.. అంటే 102.02 లక్షల చదరపు అడుగుల మేర కొత్త నిర్మాణాలు పూర్తి చేసింది.

### బీఆర్ అంబేద్కర్ సచివాలయం

రూ.617 కోట్లతో ప్రభుత్వం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించింది. 28 ఎకరాల్లో 7,79,982 చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 అంతస్థుల్లో 265 అడుగుల ఎత్తుతో దీనిని నిర్మించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఆయా శాఖల ముఖ్య అధికారులు, ఆయా శాఖల కార్యాలయాలను విశాలంగా నిర్మించారు. అన్ని శాఖలూ ఒకే సముదాయంలో ఉండటం దీని ప్రత్యేకత. ఇంత ఎత్తయిన సచివాలయం ఏ రాష్ట్రంలోనూ లేదు. 26 నెలల రికార్డు సమయంలో దీని నిర్మాణాన్ని పూర్తి చేశారు.



## పరిశ్రమల ప్రాభవం

- దేశం నుంచి అంతర్జాతీయ మార్కెట్‌కు జరుగుతున్న ఎగుమతుల్లో తెలంగాణ హవా కొనసాగుతున్నది. దేశం నుంచి జరుగుతున్న 75 శాతం ఎగుమతులు ఐదు రాష్ట్రాలనుంచే జరుగుతుండగా, అందులో తెలంగాణ కూడా ఒకటి.
- రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సామాజిక, ఆర్థిక నివేదిక–2022 ప్రకారం, 2021–22లో తెలంగాణ నుంచి రూ. 2,65,510 కోట్ల విలువైన సరుకు, సేవలు అంతర్జాతీయ మార్కెట్‌కు ఎగుమతి అయ్యాయి.
- 2014–23 మధ్య పరిశ్రమల కోసం టీఎస్ఐఐసీ ద్వారా 28,500 ఎకరాల కేటాయింపు.
- టీఎస్ఐఐసీ ఆధ్వర్యంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలతో పారిశ్రామికవాడల ఏర్పాటు.
- వీటి ద్వారా వచ్చిన పెట్టుబడులు రూ. 2.62 లక్షల కోట్లు, 17.62 లక్షలమందికి ఉద్యోగాలు.



## ఆరోగ్యం.. ఆనందం

ఉమ్మడి రాష్ట్రంలో కునారిల్లిన వైద్యారోగ్య రంగం స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా ఎదిగింది. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలు ప్రజావైద్యంపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాయి. ఫలితంగా ఒకప్పుడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అని పాడుకున్న రోజుల నుంచి.. నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు అని సంబురంగా వెళ్లే రోజులు వచ్చాయి.

**న్యూట్రిషన్ కిట్ :** గర్భిణుల్లో పోషకాహార లోపం, రక్తహీనత లేకుండా కాపాడేందుకు ప్రభుత్వం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ పథకాన్ని ప్రారంభించింది.

**కేసీఆర్ కిట్..** మాతాశిశు సంరక్షణపై ప్రత్యేక కేసీఆర్ కిట్లు, అమ్మ ఒడి వాహనాలు వంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఇప్పటివరకు 13.91 లక్షల మంది లబ్ధి పొందగా, ప్రభుత్వం రూ.1,420 కోట్లు ఖర్చు చేసింది.

**కంటివెలుగు:** అంధత్వ రహిత తెలంగాణ లక్ష్యంగా కోటిన్నర మందికి పరీక్షలు నిర్వహించి 80 లక్షల మందికి కండ్లద్దాలు పంపిణీ చేశారు.



## ఐటీలో మేటీ.. నా తెలంగాణ

ఐటీ ఎగుమతులు 26%, ఉద్యోగాలు 24% వృద్ధి

ప్రత్యక్షంగా, పరోక్షంగా 20 లక్షల మందికి ఉపాధి

దేశంలో స్టార్టప్ క్యాపిటల్‌గా నిలిచిన తెలంగాణ

భారీగా పెరిగిన పెట్టుబడులు రెట్టింపైన కొలువులు

ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించిన సాఫ్ట్‌వేర్

**కొత్తగా గ్రిడ్ పాలసీ:** హైదరాబాద్ గ్రోత్ డిస్పర్షన్ (గ్రిడ్)పాలసీలో భాగంగా ఔటర్ రింగు రోడ్డు లోపల ఉన్న 11 పారిశ్రామిక వాడలను ఐటీ పార్కులుగా అభివృద్ధి చేసేందుకు ఆదేశాలను జారీ చేసింది.

ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 26 శాతం ఉండగా, ఐటీ ఉద్యోగావకాశాలు 24 శాతం వృద్ధి చెందాయి. ఫార్చ్యూన్ 500 కంపెనీల్లో స్థానం పొందిన 20కి పైగా బహుళ జాతి కంపెనీలు(ఎంఎన్‌సీ) హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్నాయి.

**స్టార్టప్ క్యాపిటల్:** టీహబ్‌తో వేల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయి. హైదరాబాద్ కేంద్రంగా స్టార్టప్‌లు తమ కార్యకలాపాలను నిర్వహిస్తూ, విశ్వవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు రచించుకుంటున్నాయి. ఇటీవల హైదరాబాద్ కేంద్రంగా జరిగిన టై గ్లోబల్ సమ్మిట్-100 ఎమర్జింగ్ స్టార్టప్‌ల జాబితాలో టీ-హబ్‌లోని 13 స్టార్టప్‌లకు చోటు లభించింది.



## విశ్వ నగర దృశ్యం..

హైదరాబాద్‌ను దేశంలో అగ్రభాగాన నిలిపింది తెలంగాణ ప్రభుత్వం. తొమ్మిదేండ్లలోనే బెస్ట్ సిటీగా మార్చి ప్రపంచ దేశాలను హైదరాబాద్ వైపు తిప్పింది. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు జీహెచ్‌ఎంసీ విశేష కృషి చేస్తున్నది.

జీహెచ్‌ఎంసీ పరిధిలో ప్రతిరోజు ఆరు వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు వస్తున్నాయి. వీటిని 4,500 స్వచ్ఛ ఆటోల ద్వారా ఇంటింటి నుంచి, కమర్షియల్ ప్రాంతాల నుంచి సేకరిస్తున్నారు. వీటిని నగరంలోని 17 ట్రాన్స్‌ఫర్ స్టేషన్లకు తరలిస్తున్నారు.

రవాణా వ్యవస్థను సిగ్నల్ రహితం గా మార్చింది. తొలి విడతలో రూ.5,937 కోట్లతో 48 చోట్ల ఎస్ఆర్‌డీపీ ప్రాజెక్టులతో తొమ్మిదేండ్లలోనే 35 చోట్ల (రూ.3,248.53 కోట్లు) ఫ్లై ఓవర్లు, అండర్‌పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్‌యూబీలను అందుబాటులోకి తీసుకువచ్చింది. మరో 13 చోట్ల రూ.3,515.33 కోట్ల విలువైన పనులు పురోగతిలో ఉన్నాయి.

జారీచేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ

వార్త

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.

-శామ్యూల్ జాన్సన్

# ఫీజుల తగ్గింపు 'మాట'ల్లోనేనా?

ఆశ అత్యాశగా మారితే అక్రమాలకు, అవకతవకలకు, అవినీతికి అడ్డూఅదుపు ఉండదంటారు. అత్యాశకాస్త దురాశగారూపాంతరం చెందితే ఎలాంటి ప్రమాదకర దుష్ప్రరిణామాలు దాపురిస్తాయో వేరే చెప్పక్కర్లేదు. దురదృష్టంకొద్దీ ఆ పరిస్థితి విద్యావిధానంలో చోటుచేసుకుంటుంది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ విద్యా వ్యాపారం విస్తరించిపోతున్నది. ముఖ్యంగా రాత్రికిరాత్రే కోట్లు సంపాదించి తెల్లవారే సరికి కుబేరులు అవుతారనే ఆరాటపడే కొందరు దురాశపరులు మొత్తం విద్యావ్యవస్థ ప్రమాణాలను అడుగంటిస్తున్నారేమోననిపిస్తున్నది. అధ్యయనంతో విజ్ఞానాన్ని ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచి సమాజ అభ్యున్నతికి ఉపయోగపడేలా విద్యార్థినీ విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా ఉండాల్సిన విద్యావిధానాన్ని వ్యాపార వస్తువుగా మార్చేశారు. ప్రభుత్వరంగంలో పడిపోతున్న విద్యాప్రమాణాలను ఆసరాగా తీసుకొని కొన్ని ప్రైవేట్ సంస్థలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకుంటున్నారు. ఈ విద్యాసంవత్సరం ఆరంభం కానునండడంతో తల్లిదండ్రులు విధిలేని పరిస్థితుల్లో ప్రైవేట్ సంస్థలు అడిగిన ఫీజులు చెల్లించాల్సి వస్తున్నది. అవునన్నా, కాదన్నా ఏ అవకాశం లేక ఆర్థిక స్తోమత లేనివారే మరో గత్యంతరం లేక సర్కారు బడులకు పంపుతున్నారు. ప్రభుత్వంలో ఉండేకొందరు పెద్దలు, మరికొందరు అధికారులు ఒక వ్యూహం ప్రకారం ప్రభుత్వరంగంలో విద్యాప్రమాణాలను దిగజార్చుతున్నారేమోననిపిస్తున్నది. దీనిని అవకాశంగా తీసుకొని కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఇక ఇంటర్మీడియేట్ విద్యపరిస్థితి అయోమయంగా ఉంది. ఇంటర్మీడియేట్ కోర్సు అనేది ఎంతో కీలకమైంది. ఉన్నత విద్యకు పునాది వంటిది. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు పడే కీలక దశ ఇదే. అందుకే ఆ స్థాయిలో అటు విద్యార్థులు, ఇటు తల్లిదండ్రులు ఎంతో జాగ్రత్తలు తీసుకుంటారు. పిల్లలకు నాణ్యమైన చదువులు చెప్పించేందుకు తలతాకట్టుపెట్టి వేలాది రూపాయల డబ్బు వెచ్చిస్తుంటారు. విద్యార్థులు కూడా ఇల్లు,ఒల్లు పట్టించుకోకుండా తపస్సు మాదిరి ఆ రెండేళ్లు అహర్నిశలు కష్టపడి శక్తికి మించిన శ్రమ చేస్తారు. ఈ చదువుల కోసం ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్న విద్యార్థులు ఎందరో ఉన్నారు. ఇంటర్మీడియేట్ బోర్డు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ఇంటర్మీడియేట్ మొదటిసంవత్సరం అడ్మిషన్లకోసం ఈ నెల 12న ఇంటర్‌బోర్డు షెడ్యూల్డ్ జారీ చేసింది. పదిహేను నుంచి అడ్మిషన్లు ప్రారంభించుకోవడానికి అనుమతించింది. జూన్ 30వరకు అడ్మిషన్లు కొనసాగుతాయని షెడ్యూల్డ్‌లో ఇంటర్‌బోర్డు స్పష్టం చేసింది. కానీ మే నెలాఖరువరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వేసవి సెలవులు కొనసాగుతాయి. దీంతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు జరగడం లేదు. కానీ ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో గత పదిహేనో తేదీ నుండే అడ్మిషన్ల జోరు అందుకున్నది. ఇలాంటి చర్యలు ప్రైవేట్ విద్యను ప్రోత్సహించే విధంగా ఉన్నాయనే విమర్శలను తోసిపుచ్చలేం. ఇక ఫీజుల విషయంలో నియంత్రణే లేదని చెప్పొచ్చు. చట్టాలు లేవనికాదు. ఉన్న చట్టాలను అమలు చేయకపోవడం దురదృష్టకరం. అధిక ఫీజుల విషయంలో 1983లోనే చర్యలు తీసుకోవాలని పావులు కదపడం ఆరంభించారు. అప్పట్లోనే కొన్ని నిబంధనలను విధించారు. క్యాపిటేషన్ పేరుతో వసూలు చేస్తున్న కొన్ని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడం ఆరంభించారు. ఆ కార్యక్రమం త్రికరణశుద్ధిగా జరగలేదు. ఆ తర్వాత 1994లో ఏకంగా ఒక జీవో జారీ చేసింది. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించే ప్రైవేట్ యాజమాన్యాలపై ఉక్కుపాదం తప్పదన్నట్లుగా హెచ్చరికలు జారీచేశారు. అవన్నీ ఉత్తరకుమార ప్రగల్భాలని తేలిపోయింది. ఆ తర్వాత రాజశేఖర్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది మంది సభ్యులతో కమిటీ వేశారు. ఆ కమిటీ సమగ్ర అధ్యయనం తర్వాత ఒక నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ఆయా స్కూళ్లు కల్పిస్తున్న సౌకర్యాల ప్రకారం ఎ,బి,సి, అంటూ మూడు కేటగిరిలుగా పాఠశాలలను విభజించారు. దీని ప్రకారం ఏయే స్కూళ్లు ఎంతెంత ఫీజు వసూలు చేయాలో సూచిస్తూ నివేదికలో పేర్కొన్నారు. కానీ అవి కూడా అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత కూడా ఎన్నో మార్పులు చేర్పులు చేస్తున్నా అవేమీ పట్టించుకున్న దాఖలాలు కన్పించలేదు. మంత్రులు మాట్లాడు తూనే ఉన్నారు. హెచ్చరికలు చేస్తూనేఉన్నారు. అధిక ఫీజుల వసూళ్ల ఏ మాత్రం ఆగడంలేదు. వారు ఎందుకు అలా మాట్లాడుతున్నారో తమకు తెలుసు, వారికీ తెలుసు అన్నట్లుగా కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయి. అందుకు తగ్గట్టుగానే ఏ ఒక సంస్థ నిర్దిష్టమైన, పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కొత్త చట్టాలు తీసుకువస్తాం, కఠిన చర్యలు తీసుకుంటాం అనే హెచ్చరికలు భయపడే రోజులుపోయాయి. ఒకవేళ కొత్త చట్టాలు తెచ్చినా,వాటి నుంచి ఎలా తప్పించుకోవాలో తెలుసుకోలేని అమాయ కులుకారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను వాడుకునేందుకు మార్గాలను అన్వేషించక మానరు. వారికి మార్గాలు చూపించేవారు కొందరు ప్రభుత్వంలోనే ఉంటారు. ఇప్పుడు కావాల్సింది కమిటీలు, చట్టాలు, హెచ్చరికలు, ప్రకటనలు కాదు. నిబంధనలకు వ్యతిరేకంగా ఫీజులు ఏయే ప్రైవేట్ యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయో తెలియంది కాదు. తెలుసుకోవడం కూడా పెద్దకష్టం కాదు. అలాంటి వారిపై త్రికరణశుద్ధిగా చర్యలు తీసుకోగలిగితే ఈ విద్యావ్యాపారానికి కొంతవరకైనా ఫుల్‌స్టాఫ్ పెట్టించగలరు.

యుద్ధకాలంలోనైనా, శాంతి సమయంలోనైనా ప్రభుత్వ ఆశయం ఒక్కటే కావాలి.



విలియం హెన్రీ హ్యారిసన్

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

## ప్రజావాక్కు

### చర్చల సంస్కృతిని పునఃప్రతిష్టించాలి

పలు వివాదాల నడుమ ఒక చారిత్రక ఘట్టం పూర్తయింది. పార్లమెంట్ నూతన భవనాన్ని ప్రధాని ఉత్సవ వాతావరణం లోఆవిష్కరించారు. రానురానూ పార్లమెంట్‌లో ఆరోగ్యకరమైన చర్చల మాట అటుంచి అసలు చర్చలే తగ్గిపోతున్నాయి. తొలి సభకు నేడు నడుస్తున్న 17వలోక్‌సభకు చర్చాకాలం సగానికి కన్నా తక్కువ రోజులకు పడిపోయింది. బహుశా ప్రస్తుత సభ కనిష్టకాలం చర్చలుజరిగిన సభగా గుర్తింపునకు నోచుకోవచ్చు. ముఖ్య మైన ఆర్థిక బిల్లులు, ప్రాముఖ్యత కలిగినవి కూడా నిమిషాల్లో పాస్‌అవుతున్నాయి. అధికార ప్రతిపక్షాలు తమ మాటే నెగ్గాలన్నధోరణికి కట్టుబడి, పట్టువిడుపులు ప్రదర్శించడంలేదు. సెషన్స్ తుడిచిపెట్టుకుపోవడం మామూలైంది. లోతుగా పరిశీలించాల్సిన బిల్లుల్ని స్టాండింగ్ కమిటీలకు పంపే ఆచారం దూరమవుతుంది. వైరిపక్షాలు భిన్నకోణంలో ఒక సమస్యను పరిష్కారాన్ని చూసి చివరకు ఒక ఉత్తమమైన నిర్ణయానికి రావడం చర్చల ముఖ్య ఉద్దేశ్యం.

-డా.డి.వి.జి.శంకరావు, పార్వతీపురం

### సమస్యను పరిష్కరించండి

రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ కుర్చీ వివాదం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశం రోజురోజుకు ముదిరి కొలిక్కి రాకపోవడం గమనార్హం. వీసీ నియమించిన వ్యక్తిని ఈసీ ఒప్పుకోకపోవడం, ఈసీ నియమించిన రిజిస్ట్రార్‌ను వీసీ సమ్మతించకపోవడం అధికార పెత్తనం తలపిస్తోంది. రెండేళ్లుగా ఇలా జరుగుతూ రెండు సంవత్సరాల్లో తొమ్మిది సార్లురిజిస్ట్రార్లు మారడమే దీనికి నిదర్శనం. ఆర్డర్ కాపి చూపించాలని దళితుడికి అవమానం జరిగిందని, విధులకు ఆటంకం కలిగిందని విమర్శలు చేసుకోవడం శోచనీయం. అదేవిధంగా ప్రభుత్వ హెచ్చరికలు బేఖాతరు చేసి రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేయడం రాజకీయమైంది.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రిజిల్లా

### పార్లమెంటు భవనం ఎందుకు?

పార్లమెంటు భవనం అంటే ప్రజాసమస్యలు చర్చించి వాటికి పరిష్కార మార్గాలు వెతికే వేదిక. అయితే పాత పార్లమెంటు భవనంలో అలా ఎప్పుడు జరగలేదు. పార్లమెంటు సమావేశాలు జరిగినప్పుడల్లా అధికారప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు అడ్డుకుంటూ, కొట్టుకుంటూ దాన్నో రణరంగంగా మారుస్తుంటే వారిసమావేశాల ఉద్దేశ్యం ఏ ఒక్కసారి నెరవేరేదికాదు. ముందుముందు సమావేశాలు ఎలా జరుగుతాయో .

-మిథునం, హైదరాబాద్

### పునర్విభజన చట్టంలో లొసుగులు

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా సమస్యలునానాటికీ జఠిలమవుతూనే ఉన్నాయి. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 371ప్రకారం పార్లమెంట్ ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం ఈ యేడాది జూన్2తో తొమ్మిదేళ్లపూర్తయి, పదోసంవత్సరంలోకి అడుగు పెడుతోంది. విభజన ప్రక్రియపూర్తయి పదేళ్ల కావస్తున్నా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు హక్కుల భంగం, ఆర్థిక నష్టమే మిగిలింది. గతంలో కొన్ని సందర్భాల్లో రెండు రాష్ట్రాలు సఖ్యతతో ముందడుగు వేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం సహకరించని కారణంగా చట్టంలోని అనేక అంశాలు అపరిష్కృతంగానే మిగిలాయి. ఈ చట్టంలో అత్యంత కీలకమైన 9వ,10వ షెడ్యూల్ లో పేర్కొన్న సంస్థలు ఇంకా యుద్ధవాతావరణంలోనే కొనసాగుతున్నాయి. కొన్ని సంస్థల్లో ఉద్యోగులు, చరాస్తుల విభజన జరిగినప్పటికీ ఆర్థిక లావాదేవీల లెక్క తేలలేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బెట్టింగ్ మత్తులో యువత

క్రికెట్ క్రీడలో అసామాన్యమయిన క్రీడాకారులను గుర్తించి దేశానికి అందించడమే కాకుండా వారిలోని నైపుణ్యానికి పదును పెట్టి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచిందని చెప్పడంలో అతిశయోక్తిలేదు. అయితే ఇది నాణానికి ఒకవైపు మాత్రమే. ఫ్రాంచైజ్‌ల తరపున ఆడుతున్న కొంతమంది ఆటగాళ్లు కొన్ని సందర్భాల్లో గెలుపుకోసం ఆరాటంలో ఒకరిపై ఒకరు రాగద్వేషాలను ప్రదర్శిస్తూ తమమధ్య దూరాన్ని పెంచుకుంటున్నారు. దేశం కోసం కలసికట్టుగా ఆడే అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఈ పరిస్థితి కొనసాగితే చాలా ప్రమాదం. అంతేకాకుండా మితిమీరిన క్రికెట్ ఆడడం వలన క్రీడాకారులు ఫిట్నెస్ కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. బెట్టింగ్ మత్తులో పడుతున్న యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు.

-రత్నాల ప్రకాశరావు, విశాఖపట్నం

### ప్రభుత్వం ఆదుకోవాలి

దేశంలో సినిమా వ్యాపార వాణిజ్య సముదాయాలు మూతపడకుండా ప్రభుత్వం ఆదుకోవాలి. గత మూడు సంవత్సరాలుగా సినిమా పరిశ్రమ నష్టాలకు గురవుతుంది. సినిమా థియేటర్లకు ప్రేక్షకుల కరువుకావడం వల్ల థియేటర్‌లు మూతపడుతున్నాయి. ఈ మధ్య హైదరాబాద్‌లో పివిఆర్ సినిమా వాణిజ్య సముదాయం మూతపడింది. అలాగే మరికొన్ని మూతపడే అవకాశం ఉంది. టిక్కెట్ రేట్‌లు పెరగడం, ఒటిటిలలో త్వరగా రిలీజ్ కావడం కరోనా కారణంగా ఈ పరిస్థితి వస్తుంది.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మారుతున్న రాజకీయ సమీకరణాలు

*తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్‌ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు.*



డాక్టర్ తిరునావారి శేషు

మరొక ఐదు నెలల్లో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు మూడోసారి జరగబోతున్న ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. గత రెండు ఎన్నికల్లో కాంగ్రెస్‌పై సునాయాసంగా విజయం సాధించి అధికారంలోకి వచ్చిన బిఆర్‌ఎస్ ఈసారి జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ బిజెపి నుండి బలమైన రాజకీయ సవాల్‌నీ ఎదుర్కొనే వాతావరణం కనిపిస్తుంది. 2018 ముందస్తు శాసనసభ ఎన్నికలలో 88 శాసనసభ స్థానాలలో గెలిచి తిరుగులేని విజయాన్ని సాధించిన బి.ఆర్.ఎస్‌కి ఈసారి జరగబోయే శాసనసభ ఎన్నికలలో ఆస్థాయి విజయం దక్కే అవకాశాలు లేవనే మాట ఆ పార్టీ నాయకుల నుండే వెలువడడం విశేషం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి 9 వసంతాలు పూర్తి చేసుకొని 10 వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ ఈ తొమ్మిది సంవత్సరాలలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని బిఆర్‌ఎస్ నమ్మకంతో ఉంటే ప్రభుత్వ ప్రజావ్యతిరేకత విధానాలే బిఆర్‌ఎస్‌ని ఓడించి అధికారాన్ని కట్టబెడతాయని కాంగ్రెస్, బిజెపిలు భావిస్తున్నాయి. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాన్ని ఒక్కసారిగా మార్చివేసిందనే చెప్పాలి. గత రెండు శాసనసభ ఎన్నికలలో అధికారం కోసం ముఖాముఖి తలపడిన బిఆర్‌ఎస్ కాంగ్రెస్ పార్టీలు 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలు గెలవడం తన ఓటు బ్యాంకుని గణనీయంగా పెంచుకోవడం, జిహెచ్‌ఎంసి కార్పొరేషన్ ఎన్నికలలో అనుకూల ఫలితాలు దుబ్బాక హుజురాబాద్ శాసనసభ ఉప ఎన్నికలలో గెలుపుతో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి కూడా మూడోపక్షంగా తెరమీదకు వచ్చి బిఆర్‌ఎస్‌ని బలంగా ఢీకొడుతున్న తరుణంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలు నిస్తేజంగా ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోయటమే కాదు క్షేత్రస్థాయిలో బిఆర్‌ఎస్‌ని ఎదుర్కోవడానికి సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించింది. అంతేకాకుండా వివిధ జిల్లాల్లో వ్యక్తిగత ప్రతిష్ట కలిగి గెలుపోటములను ప్రభావితం చేసే నాయకులు ముఖ్యంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జుపల్లి కృష్ణారావు లాంటి ముఖ్యమైన నేతలు బిజెపిని కాదని కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకోవడం కాంగ్రెస్ అధిష్టానం ముఖ్యంగా రాహుల్‌గాంధీ ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను స్వయంగా పర్యవేక్షించడం కాంగ్రెస్‌కి రోజురోజుకి బలం పెరగడమేకాదు ప్రజలలో కూడా తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌పై అనుకూలత పెరిగింది. కర్ణాటక ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సానుకూలత కాంగ్రెస్ వైపుకి మళ్లుతున్న ఛాయలు కనపడుతున్నాయి. కాంగ్రెస్ ఓటు బ్యాంకు దరిదాపు 35 శాతానికి పెరిగినట్టుగా కనపడుతుంది. కాంగ్రెస్ మరొక మూడు నాలుగు శాతం ఓటు బ్యాంకుని పెంచుకోగలిగితే గెలుపుపై కాంగ్రెస్‌కి ఆశలు చిగురిస్తాయి. తెలంగాణలో బలమైన పార్టీగా ఎదిగి 2023 శాసనసభ ఎన్నికలలో గెలవాలనే బిజెపి ఆశలను కాంగ్రెస్ దెబ్బతీయబోతుందనే చెప్పాలి. బెంగాల్ తరహాలోనే ఇతరపార్టీలలోని బలమైన నాయకులను పార్టీలోకి చేర్చుకొని




బలపడాలనే వ్యూహాన్ని బిజెపి సమర్థవంతంగా అమలు చేయలేకపోగా కొత్తగా పార్టీలోకి చేరిన వాళ్లని ఎలా కాపాడుకోవాలనే ఆత్మరక్షణలో భారతీయ జనతాపార్టీ పడిపోయింది. ఇక్కడేకాంగ్రెస్ తన రాజకీయ వ్యూహానికి పదునుపెట్టింది. గతంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరిన బలమైన నాయకులను కాంగ్రెస్‌లోకి తిరిగి రావాలని విజ్ఞప్తి చేయడమే కాదు వారు రావడానికి సిద్ధంగా ఉన్నారనే సంకేతాలు పంపడం ద్వారా ఒక విధంగా కాంగ్రెస్, బిజెపిపై పైచేయి సాధించిందనే చెప్పాలి. బిజెపి, బిఆర్‌ఎస్‌లోని అసంతృప్త నేతలు తమ పార్టీలో చేరడానికి సిద్ధంగా ఉన్నారని కాంగ్రెస్ పన్నిన రాజకీయ వ్యూహం కాంగ్రెస్‌కి కలిసి వచ్చే అవకాశం లేకపోలేదు. కర్ణాటక శాసనసభ ఎన్నికలలో లింగాయత్ ఒక్కలింగలు ఓబిసిలు దళితులు మైనార్టీలు కాంగ్రెస్‌వైపు మొగ్గు చూపడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కానీ తెలంగాణలో సామాజిక సమీకరణాలు ఏ ఒక్క రాజకీయ పార్టీకి అనుకూలంగా లేవు. గతంలో అధికార పక్షానికి అనుకూలంగా ఉన్నా ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కొన్ని సామాజిక వర్గాల ఓట్లలో చీలికవచ్చే అవకాశం ఉండటం ముఖ్యంగా మైనార్టీల ఓట్లు ఈసారి జాతీయ ప్రయోజనాల దృష్ట్యాఎక్కువగాకాంగ్రెస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. బిసిల ఓట్లను ప్రసన్నం చేసుకునే పార్టీకి విజయ అవకాశాలు మెరుగుపడే అవకాశం లేకపోలేదు. అందుకే రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీల ఓట్లపై కన్నేసి బిసి డిక్లరేషన్లను ప్రకటిస్తున్నాయి. రెడ్డి దళిత మైనార్టీ ఓట్లతోపాటు మెజారిటీ బిసి కులాల ఓట్లను పొందగలిగితే కాంగ్రెస్ తన విజయ అవకాశాలను మెరుగుపరుచుకోగలుగుతుంది. రెండు పర్యాయాలు ఒకే ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన సహజంగా ప్రభుత్వంపై ఏర్పడే ప్రభుత్వ ప్రజావ్యతిరేకతను ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎదుర్కోవాల్సి రావటమే కాదు గతంతో పోలిస్తే ప్రతిపక్షాలు బలం కూడా పెరిగింది. కాబట్టి మూడోసారి గెలిచి అధికారంలోకి రావడం అధికార పక్షానికి అంత తేలికైన విషయం కాదు. ధరలు పెరగడం నిరుద్యోగం, దళిత బంధు లాంటి పథకంలో అవినీతి డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, నిరుద్యోగ భృతి విషయంలో ప్రభుత్వం మాట తప్పటం రైతులకు గిట్టుబాటు ధర దొరకకపోవడం కల్లాల్లో పండిన వడ్లను సకాలంలో కొనే నాథుడు లేకపోవడం పరీక్షా పత్రాల లీకు అవినీతి లిక్కర్ కుంభకోణంలో ఆరోపణలు, ధరణి సమస్యలు ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు ప్రభుత్వ విజయవకాశాలను దెబ్బతీసే అవకాశం లేకపోలేదు. ప్రజలలో అసంతృప్తిని కనిపెట్టిన ప్రభుత్వం దిద్దుబాటు చర్యలు మొదలుపెట్టింది. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం గ్రామపంచాయతీలకు పెండింగ్ నిధులను విడుదల చేయడం కులవృత్తిదారులకు లక్ష రూపాయలు లాంటి పథకాలు తీసుకొచ్చి వివిధ వర్గాలను సంతృప్తిపరచాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. కానీ ఈ ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయి అనేది ఎన్నికల వరకు వేచి చూడాల్సిందే. తెలంగాణ శాసనసభ ఎన్నికలు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం కూడా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో మరొకసారి గెలిచి దేశ రాజకీయాలలో ప్రభావంతమైన పార్టీగా ఎదగాలని బిఆర్‌ఎస్ భావిస్తుంది. దక్షిణాదిలో అధికారంలో ఉన్న ఏకైక రాష్ట్రం కర్ణాటకను కోల్పోయిన బిజెపి తెలంగాణలో గెలిచి దక్షిణాదిలో విస్తరించాలని భావిస్తుంటే తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో గెలిచిన పార్టీకి దేశంలో రాజకీయంగా సానుకూలత ఏర్పడుతుందనటంలో సందేహం లేదు. ●

# ఎన్నికలంటే ఉచితాలు ప్రకటించడమేనా?

రావుశ్రీ

గత దశాబ్దకాలంగా పార్లమెంటు, శాసనసభల ఎన్నికలంటే జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు కేవలం ఉచితాలు, సంక్షేమ పథకాలతోనే ఎన్నికల్లో నిలబడటం, అధికారాన్ని కైవసం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. ఇదేనా స్వాతంత్య్ర సమర యోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన స్వయం ప్రతిపత్తి కలిగిన దేశంగా, ప్రతీ ఒక్కరూ ఆత్మాభిమానంతో తలెత్తుకుని నిలబడే భారతదేశమా అని మేధోమథనం చేసే పరిస్థితి నెలకొంది. దేశంలో పేదరికం నిర్మూలనకు, మహిళా అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేయడం మంచిదే కానీ కేవలం అధికారం చేపట్టడానికి అపరిమితమైన ఉచితాలు సంక్షేమ పథకాల పేరుతో కేంద్రంతోపాటు దాదాపు అన్ని రాష్ట్రాలు పీకల్లోతు అప్పులో కూరుకుపోతున్నాయి. ఒక పార్టీకి మించి మరొకటి ఇబ్బడిముబ్బడిగా ఉచితాలు తమ తమ రాజకీయ మేనిఫెస్టోలో పొందుపరుస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ గద్దెనెక్కుతున్నారు. ఈ రకమైన పాలన ఆత్మనిర్భర్ భారత్‌కు ఊతం ఇస్తుందా అనే ఆలోచన చేయాలి. దేశ ప్రజలు తమ కాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితి కల్పించడానికి ముఖ్యంగా విద్య,వైద్యం అదించేందుకు పార్టీలు తమ మేనిఫెస్టోను సిద్ధం చేసుకోవాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలి. కనీస అవసరాలైన కూడు, గూడు, నివాసం అందించే దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. అధిక ధరలకు కళ్లెం వేయాలి. అధిక ధరల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన ఉపాధి లేక పెరిగిన ధరలకు కొనుగోలు చేయలేక సామాన్య, బడుగు వర్గాల ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బీడాబిక్కి జనం పెరిగిన తట్టుకోలేక కొన్నిసార్లు పస్తులుండాల్సి వస్తుంది. పర్యావరణ పరిరక్షణకై పాటుపడాలి. పెరుగుతున్న కాలుష్యాలను అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. కాలుష్యాల వల్ల నగరాలను వదిలేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక ముందుగా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి. అవినీతిరహిత దేశంగా భారత్‌ను నిర్మించాలి. అవినీతి అధికారులపై చర్యలు చేపట్టాలి. అవినీతిని దేశం నుంచి పారద్రోలేందుకు అవసరమైన అన్ని



చట్టాలు చేయాలి. కేవలం చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు అవి అమలు అయ్యేవిధంగా చర్యలుచేపట్టాలి. రైతులకు వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా పారిశ్రామిక రంగాలు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలి. ఉత్పత్తి పెంచుట ద్వారానే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయని గ్రహించాలి. ఎగుమతులు పెరగడం ద్వారా విదేశీ మారకద్రవ్యనిల్వలు పెరుగుతాయి అనిగ్రహించాలి. రెన్యువబుల్ ఎనర్జీవాడకం పెంచాలి. తద్వారా పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ జరుగుతుందని, వాటికి ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా 2024లో త్వరలో జరిగే వివిధ రాష్ట్రాల శాసనసభల ఎన్నికల సందర్భంగా దేశంలో పెరుగుతున్న నిరుద్యోగ నిర్మూలనకు, అధిక ధరలు తగ్గించే మార్గాలు ప్రధాన అజెండాగా వివిధ రాజకీయ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించుకోవాలి. భవిష్యత్తులో 500 ట్రిలియన్ డాలర్ల అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, అభివృద్ధి చెందిన దేశంగా భారత్ నిలబడాలంటే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేయాలి. కుల,మత ప్రాంతీయ భాషా లింగ ఆధారంగా ప్రజల మధ్యచిచ్చుపెట్టే సంస్కృతికి స్వస్తిపలకాలి. దేశవ్యాప్తంగా ప్రజల వాస్తవపరిస్థితిని మార్చేవిధంగా ప్రణాళికలు ప్రకటించాలి. పేదరికం, అవిద్య, అనారోగ్యం, అవినీతి వంటి రుగ్మతలపై ఎన్నికల సమర శంఖారావం పూరించాలి. చరిత్ర పాఠాలను తొలగించుట ద్వారా, పేర్లుమార్పు చేయడం ద్వారా దేశ భవిష్యత్తు మారదు అని గ్రహించాలి. ప్రభుత్వరంగ సంస్థలను పరిశ్రమలను కార్పొరేట్లకు ధారాదత్తం చేయడం మానుకోవాలి. లాభాల్లో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలి. ఈ 21వ శతాబ్దంలో ఆధునీకరణ సమాజంలో మనదేశ ప్రజలు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకుని ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే వారిగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అశాస్త్రీయ ఆలోచనలవైపు పయనించేటట్లు చేయరాదు. ముఖ్యంగా యువత, ఓటర్ల విజ్ఞతతో రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్‌కు భరోసా కల్పించే పార్టీలకు అండగా నిలవాలి. తాత్కాలిక ఉపశమనాలు, ఉద్రేకాలకు లోనుకాకుండా, తమ భవిష్యత్‌ను తీర్చిదిద్దే వారిని అక్కున చేర్చుకోవాలి. దేశ సంపద కొంతమంది పెట్టుబడిదారుల చేతిలో పెట్టే సంస్కృతికి స్వస్తి చెప్పే పార్టీలవైపు చూడాలి. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక లోకానికి యువత, మహిళల అభ్యున్నతికి పాటుపడే రాజకీయ పార్టీలవైపు ఓటర్ల దృష్టి సారించి వారి భవిష్యత్తు కోసం పయనించాలి. ●

# దశాబ్ది తెలంగాణ సంబురాలు

మిద్దె సురేష్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకుని జూన్ 2న దశాబ్దిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అవతరణ దినోత్సవం సంబురాలు 21 రోజుల పాటు రోజుకు ఒక ప్రత్యేకతతో కార్యక్రమాలు చేయనుంది రాష్ట్ర ప్రభుత్వం. దశాబ్ది ఉత్సవాల నిర్వహణకు 105 కోట్లు కేటాయించి ఆ ఉత్సవ వేడుకలలో అందరిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయించింది. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయం ఉట్టిపడేలా సంబురాలు ఘనంగా నిర్వహించాలని ప్రణాళిక తయారు చేసింది. ఆనాడు తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలనలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా వెనుకబడింది. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి ప్రత్యేక రాష్ట్రం ద్వారానే సాధ్యం అవుతుందని భావించి తెలంగాణ ఉద్యమంలో నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ముందుకు వెళ్లి, పోరాట అమరులత్యాగ ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యమ ఆశయాలను అమలు చేస్తూ వ్యవసాయానికి సాగునీరు అందించాలనే లక్ష్యంతో పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, అతి తక్కువ కాలంలో నిర్మించిన భారీ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా ప్రతి ఎకరానికి సాగునీరు అందిస్తున్న ఘనత కెసిఆర్‌ది. మిషన్ కాకతీయతో ప్రతిచెరువు, కుంట పునర్నిర్మాణం చేసి నిండు జలకళల కనబడుతూ ఒకప్పుడు నెర్రలు వారిన భూమిని నేడు కృష్ణా,గోదావరి జలాలతో తడుపుతున్నారు. రైతులు యేడాదికి రెండు పంటలు పండిస్తూ రాజులా జీవిస్తున్నారు. రైతులకు ఉచిత 24 గంటల కరెంట్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. రైతులకు ఉచిత ఎరువులు వ్యవసాయ సామాగ్రిలకు రాయితీలు కల్పిస్తుంది. రైతులు పండించిన పంట దాచుకోవడానికి గోదాములు, గిడ్డంగులు, రైతులు సమావేశాలు నిర్వహించుకోవడానికి రైతు వేదికలు ఏర్పాటు చేసింది. రైతుబంధు, రైతు బీమాతో రైతుకు అండగా నిలబడుతుంది తెలంగాణ సర్కారు. రైతును రాజు చేయాలనే లక్ష్యంతో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు క్షేమం గురించి ఆలోచిస్తూ రైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను తీసుకువచ్చినప్పుడు రైతులకు మద్దతుగా నిలబడి కేంద్రంతో పోరాడాడు కెసిఆర్. గత పాలనలో రైతుల ఆత్మహత్యలు ఎటు చూసినా బీటలు వారిన నేలతో ఎడారిలా కనబడేది. అప్పటి గొర్లకాపరులు మేపు కోసం పక్క రాష్ట్రాలకు తీసుకువెళ్లిన చరిత్ర ఉంది. అటువంటి పరిస్థితుల నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో ఇతర రాష్ట్రాల కూలీలు తెలంగాణకు ఉపాధికై వలస వస్తున్నారు. ఒక్కప్పటి కరవుజిల్లా పాలమూరు నేడు పచ్చని మాగనితో కళకళలాడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇంటికి చుట్టాలు వస్తున్నారు అంటే భయమేసేది.




ఎందుకంటే తాగడానికి నీరు కరవు మైళ్లదూరం నడుచుకుంటు మహిళలు తెచ్చుకునేవారు. ఆ రోజులుపోయి నేడు ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిది. మన పరిపాలన మనకే అని మన ప్రాంత నిధులు సంక్షేమ పథకాల రూపంలో ప్రతిఒక్కరికి చేరాలని భావించి కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నేడు అన్ని కులాల వారికి చేయూత అందిస్తూ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఛైర్మన్‌లను నియమించి, వివిధ కులాల వారికి కార్పొరేషన్, ఫెడరేషన్‌ల ద్వారా రుణాలు మంజూరు చేస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నారు కెసిఆర్. వివిధ మతాల వారిని ఆదరిస్తూ క్రిస్మస్, రంజాన్, బతుకమ్మలకు దుస్తులు పంపిణీ చేస్తూ బోనాలకు నిధులు మంజూరు చేస్తూ అన్ని మతాలను భిన్నత్వంలో ఏకత్వంగా సర్వమతాలను సమానంగా పరిపాలిస్తున్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి సోదరభావంతో తెలంగాణలో జీవిస్తున్నారు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైన పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. అంటే పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ ముఖ్యభూమిక అని చెప్పవచ్చు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక లాభం చేకూరుతుంది. స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ ప్రాంతంలో వాతావరణ, విస్తీర్ణ పరంగా అనుకూలంగా శాంతియుత వాతావరణం ఉంది. కంపెనీ ఏర్పాటుకు కావాల్సిన పూర్తి అనుమతులను నిర్ణీత సమయంలో ఇస్తుంది తెలంగాణ ప్రభుత్వం. నియామకాల విషయంలో ప్రభుత్వం యుత ఆదర్శంగా జీవించాలంటే చిన్ననాటి నుండే విద్యాబుద్ధులు తప్పనిసరి అనిభావించి గురుకులాలు, మండల్ పాఠశాలలు, ప్రభుత్వబడులలో సకలవసతులు కల్పించి వారికి కార్పొరేట్ బడులకు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తుంది తెలంగాణ సర్కార్. శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలు, డిగ్రీలను పునర్నిర్మాణం చేసింది. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఉన్నత చదువును అందిస్తుంది. ఆంధ్రపాలనలో అభివృద్ధికి నోచుకోని యూనివర్సిటీలను బలోపేతం చేసి నూతన హంగులతో తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. ఇతర చదువుల కోసం బయటి దేశాలకు వెళ్లే వారికి ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌ల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది. తెలంగాణ ప్రాంత ఇంజినీరింగ్ విద్యార్థులకు టీహబ్ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం కూడా యువత ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి కుటుంబాలు బాగుంటాయనిభావించి ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీచేస్తుంది. కెసిఆర్ పాలనలో సకల జీవరాసులు మనుగడ సాగిస్తున్నాయి. ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకున్న ప్రతిష్టాత్మక నిర్ణయం హరితహారం దీంతో అటవీ ఉత్పత్తులు పెరగడంతోపాటు వాతావరణ సమతుల్యత ఏర్పడింది. సరైన సమయంలో వర్షాలు రావడంతో భూగర్భజలాలు కూడా పెరిగాయి. నేడు గ్రామాలన్నీ సర్వసుందరంగా తీర్చిదిద్ది తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్‌ది. మహిళలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని వారికి అనేక సంక్షేమపథకాలు అమలు చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్స్ కల్పిస్తుంది. స్థానికసంస్థల ఎన్నికలలో యాభైశాతం రిజర్వేషన్ అమలు చేస్తుంది. మహిళల రక్షణ కోసం షీటీమ్స్‌ను ఏర్పాటు చేసింది. తెలంగాణ ప్రభుత్వం పుట్టిన బిడ్డదగ్గర నుండి వృద్ధులవరకు ఏదోఒకసంక్షేమ పథకం అందుతుంది. బిఆర్‌ఎస్ సంక్షేమం అందని ఇల్లు లేదు, అభివృద్ధిఫలాలు పొందని ఊరులేదంటే అతిశయోక్తికాదు. తెలంగాణ అమరులఆశయాలకై కెసిఆర్ ముందుకు అడుగులువేస్తున్నారు. ●

సాహితీ గత వారం రోజుల్లో విడుదలైన పుస్తకాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM,HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 122 పేజీలు : 10+4 వెల : 6.50

**11న లక్ష మందితో ప్రజాగర్జన: కూనంనేని** 7లో

**ఎల్‌పిజి కమ్మర్షియల్ ధర తగ్గింపు** 8లో




గురువారం రాత్రి విద్యుద్దీపకాంతుల్లో మెరిసిపోతున్న కొత్త సచివాలయం



# ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించే సందర్భం

**రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి కెసిఆర్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** తెలంగాణ స్వయం పాలన తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదవ వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంలో తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదవ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆరు దశాబ్దాల పాలు తెలంగాణ కోసం వివిధ దశల్లో సాగిన పోరాటాలను,ఉద్యమాలను,త్యాగాలను రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిఎం కెసిఆర్ స్మరించుకున్నారు. రాష్ట్ర ఏర్పాటు దిశగా భావజాలాన్ని వ్యాప్తిచేస్తూ ప్రజలను మమేకం చేస్తూ మలిదశ ఉద్యమాన్ని పార్లమెంటరీ పంథాలో ప్రజాస్వామ్య పోరాటం దిశగా మలిపిన తీరును సిఎం గుర్తు ≫9

వానాకాలం సాగుకు..

# అరకొర రుణాలే గతి!



**వాస్తవ ఖర్చుకు భిన్నంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్**

**అందులోనూ మళ్లీ బ్యాంకుల కోత**

**ప్రైవేటు వడ్డీలపైనే రైతులు ఆధారం**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** వానా కాలం సాగు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అరకొర రుణ పరిమితే గతవుతోంది. రైతులు పండించే వివిధ రకాల పంటల పెట్టుబడుల కోసం బ్యాంకులు ఇచ్చే రుణాల పరిమితిని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు (టెస్కాబ్) మొక్కుబడిగా పెంచడంతో రైతులకు పెట్టుబడి కష్టాలు తప్పనిసరి కానుంది. ప్రతీ ఏటా విత్తనాలు, ఎరువులు, కూలీలు, యంత్రాల వినియోగ చార్జీలతో వానాకాలం సాగు పెట్టుబడులు పెరుగుతున్నాయి. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం బ్యాంకుల ద్వారా తీసుకుంటున్న పంట రుణాలు సరిపోక పోవడంతో రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేయక తప్పడం లేదు. ప్రస్తుత వానాకాలం సీజనులో ఒక్కో పంటపై ఇచ్చే రుణాలను కేవలం 7 నుండి 15 శాతం వరకూ మాత్రమే రుణా పరిమితిని పెంచడం జరిగింది. ఎకరం వరి పంట సాగు చేసే రైతులకు ఇప్పటి వరకూ 42 వేల రూపాయలు చొప్పున బ్యాంకులు రుణం ఇవ్వగా, ఈ వానాకాలంలో రుణ పరిమితిని 48 వేల రూపాయలకు పెంచారు. విత్తనోత్పత్తి కోసం 48 వేల రూపాయల నుండి 50 వేల రూపాయలు చేశారు. అలాగే పత్తి సాగు చేసే రైతులకు ఎకరానికి 42 వేల నుండి 45 వేల రూపాయలు, మొక్కజొన్న పంటకు 30 వేల రూపాయల నుండి 34 వేల రూపాయలు, ఆయిల్ పామ్ సాగుకు 40 వేల నుండి 42 వేల రూపాయలు, జొన్నకు 17 వేల నుండి 19 వేల రూపాయలు, కందికి 21 వేల నుండి 22 వేల రూపాయలు, మినుముకు 18 వేల నుండి 22 వేల రూపాయలకు, వేరుశెనగకు 28 వేల నుండి 30 వేల రూపాయలకు రుణ పరిమితిని పెంచారు. అయితే సాగుకయ్యే పెట్టుబడికి, బ్యాంకుల రుణ పరిమితికి ≫9

# మూడోసారీ బిఆర్ఎస్‌దే

## 90 నుంచి 100 స్థానాల్లో ఈజీగా గెలుస్తాం



**అసత్య ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్న విపక్షాలు.. సిఎం అభ్యర్థి ఎవరో చెప్పే దమ్ము ఉందా?**

**మోడీ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉంది.. లేని నిరుద్యోగం గురించి విపక్షాల నిరసనలు**

**నేషనల్ హైవే టెండర్ మాదిరే ఒఆర్ఆర్ టెండర్.. సౌత్ వర్సెస్ నార్త్ అనేది నా వాదన కాదు**

**చేతిలోని రూపాయి పడేసి... చిల్లర ఏరుకోవద్దు.. తెలంగాణ రాష్ట్ర విధానాలు బాగున్నాయన్న ఒవైసీ**

**ఇప్పుడే టిక్కెట్ల విషయంలో ఏమీ చెప్పలేం.. మీడియాతో మంత్రి కెటిఆర్ ఇష్టాగోష్టి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం నీళ్లు,నిధులు,నియామకాలన్న స్ఫూర్తికి అనుగుణంగా పనిచేస్తూ విజయం సాధించిందని, సమగ్ర,సమతుల్య,సమ్మిళిత అభివృద్ధిని సాధించిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పేర్కన్నారు. నీళ్లు,నిధులు,నియామకాలనే స్ఫూర్తితో పదేళ్లుగా పనిచేసి విజయం సాధించినట్లు తెలిపారు. నూతన వైద్యశాలలు,పాఠశాలలు,గురుకులాల ఏర్పాటు,మన ఊరు-మన బడి వంటి కార్యక్రమాలతో విద్య,వైద్య రంగాల్లో గుణాత్మకమైన మార్పు సాధ్యమైందని కెటిఆర్ వివరించారు.మ దేశంలో ఎక్కడా లేనంత వేగంగా రాష్ట్రంలో పరిపాలన సంస్కరణలు జరుగుతున్నాయని కెటిఆర్ పేర్కొన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లోనూ తనదైన ముద్ర వేసిందని వివరించారు. తెలంగాణ అచరిస్తుంది... దేశం అనుసరిస్తుందనే విధానం నినాదంగా మారిందని తెలిపారు. విదేశీ పర్యటన నుంచి వచ్చిన కెటిఆర్ రాష్ట్రావిర్భావం దినోత్సవం సందర్భంగా మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రతిపక్షాలు తొమ్మిదేళ్లుగా పనిలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని కెటిఆర్ ఆరోపించారు. విపక్ష నేతలు ఒక్కసారి కూడా హేతుబద్ధంగా,ఆధారాలతో మాట్లాడ లేకపోయారని విమర్శించారు. చేతిలో ఉన్న రూపాయిని పారేసి చిల్లర ఏరుకోవద్దని ప్రజలను కోరుతున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల పాలనతో,తెలంగాణ పరిపాలనను బేరీజు వేసుకోవాలని కోరారు.చిల్లర రాజకీయాలు చేసి నాయకులను ప్రజలు పట్టించుకోరన్న విశ్వాసం తనకు ఉందని కెటిఆర్ వివరించారు. సచివాలయ నిర్మాణం, వ్యాక్సిన్ల తయారీ లాంటి అంశాల నుంచి మొదలుకొని అన్నింట్లో లేని కోట్ల కుంభకోణం అంటూ ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ కన్నా మంచి మోడల్ ఉంటే చూపాలని కాంగ్రెస్,బిజెపికి.. కెటిఆర్ సవాల్ విసిరారు. ఆరెండు పార్టీలు 75 ఏళ్లుగా చేయని పనిని.. కేవలం 9 సంవత్సరాలలో చేసి చూపిస్తున్నామని పేర్కొన్నారు. వారి పరిపాలన కొత్త సీసాలో పాత సారా మాదిరిగా ఉంటుందని వ్యాఖ్యానించారు. తాము ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టులు కడుతుంటే... కేంద్ర మంత్రులు టాయిలెట్లు, రైల్వేస్టేషన్లలోని లిఫ్టులు ప్రారంభిస్తున్నారని కెటిఆర్ ఎద్దేవా చేశారు. ఇటీవలి విదేశీ పర్యటనలో తెలంగాణ బిడ్డల కోసం 42వేల ఉద్యోగ ఉపాధి అవకాశాలు తీసుకురాగలిగామనికెటిఆర్ తెలిపారు. సచివాలయం, ≫9

## ఆర్టీసీ ఉద్యోగులకు డిఎ

-చైర్మన్ గోవర్ధన్



**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ ఉద్యోగులకు డీఏ ఇవ్వాలని సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ మేరకు ఆర్టీసీ చైర్మన్ బి గోవర్ధన్ గురువారం ఒక ప్రకటనలో ఈ విషయం తెలిపారు. జూలై 2022లో ఇవ్వాల్సిన 4.9 శాతం కరువు భత్యం (డీఏ)ను మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. ఈ డీఏను ఈ నెల వేతనంతో కలిపి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఉద్యమంలో సంస్థ ఉద్యోగులు క్రియాశీల పాత్ర పోషించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇప్పటి వరకూ ఏడు డీఏలను మంజూరు చేశామని, మిగిలిన ఒక్క డీఏను త్వరలోనే ఉద్యోగులకు ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు.

## ఆర్టీసీలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ల బదలీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఆర్టీసీలో పలువురు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లను బదిలీ చేస్తూ సంస్థ యాజమాన్యం నిర్ణయించింది. ఈ బదిలీల్లో ముగ్గురు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్లు ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా పనిచేస్తున్న యాదగిరి పదవీ విరమణ చేయడంతో ఈ స్థానంలో ఖాళీ ఏర్పడింది. దీంతో కరీంనగర్‌లో ఎగ్జిక్యూటివ్ ≫9



గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

**భారత్, నేపాల్ మైత్రీబంధం**

# దశాబ్దాలుగా పటిష్టం

**ప్రధాని మోడీతో నేపాల్ ప్రధాని ప్రచండ ద్వైపాక్షిక భేటీ**

**న్యూఢిల్లీ, జూన్ 1:** భారత్‌నేపాల్‌లమధ్య అనేకరంగాల్లోకొనసాగుతున్న పరస్పరసహకారం మరింత ధృఢంగా మారుతున్నదని, విద్యుత్, కనెక్టివిటీ, వాణిజ్యరంగాలపరంగా ఇరుదేశాలమధ్య సత్సంబంధాలు మరింత మెరుగయ్యాయని ఇరువురుప్రధానులు సంయుక్తప్రకటన చేసారు. నేపాల్‌ప్రధానమంత్రి పుష్పకమాల్ దహాలనప్రచండ గురువారం ప్రధినిమోడీతో ద్వైపాక్షిక చర్చలుజరిపారు. నాలుగురోజుల పర్యటననిమిత్తం భారత్‌లో ఉన్న నేపాల్‌ప్రధాని బాద్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా భారత్‌లోపర్యటించారు. సంస్కృతీసాంప్రదాయాలపరంగానే కాకుండా ఆర్థికవ్యవస్థపరంగాను, ఇందన, మౌఐలికవనరుల రంగాల్లో భారత్‌తో కలిసి పనిచేస్తామని ప్రచండ అన్నారు. ఈ ప్రాంతంలో వ్యూహాత్మక కార్యాచరణపరంగా నేపాల్‌భారత్‌కు అత్యంత ముఖ్యమైన దేశం. ఇరుదేశాలమధ్య దశాబ్దాలనుంచి రోటీబేటీ సంబంధాలు కొనసాగుతున్నాయి. రెండుదేశాలమధ్య ప్రజల్లో వివాహాలు కూడా జరుగుతున్నాయి. భారత్‌లోని ఐదు రాష్ట్రాలతో నేపాల్ 1850 కిలోమీటర్ల వెంబడి సరిహద్దును పంచుకుంటున్నది. సిక్కిం, ≫9

# రేపటి నుంచి 'బడిబాట'

**9 దాకా ఇంటింటి ప్రచారంలో టీచర్లు**

**12 నుంచి 17 దాకా వివిధ కార్యక్రమాలు**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి రేపటి(శనివారం) నుంచి 17 వరకు బడి బాట కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను పాఠశాల విద్య జారీ చేసింది. గురువారం మండల, స్కూల్ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేశారు. నేడు(జూన్2న) రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పాఠశాలల్లో నిర్వహించనున్నారు. ఇక రేపటి(జూన్ 3) నుంచి 9 వరకు ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు ఇంటింటికి ఉపాధ్యాయులు వెళ్లాల్సి ఉంటుంది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి బడిఈడు పిల్లలు ఎంత మంది ఉన్నారు.. వారిలో బడి బయట ఉన్నవారు ఎంత మంది ఉన్నారు తదితర విషయాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. బడిఈడూ ఉన్న పిల్లలను 1వ తరగతిలో చేర్చాలి. అలాగే అంగన్‌వాడీ స్కూల్స్‌లో 1వ తరగతిలో చేర్చడానికి అవకాశం ఉన్న పిల్లలను కూడా స్కూల్‌లో చేర్పించేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇక 10 రెండవ శనివారం, 11 ఆదివారం కావడంతో రెండు రోజులు సెలవులు ఉంటాయి. జూన్ 12 నుంచి రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టాలన సూచించారు. జూన్ 12న మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని అమలు చేయాలి. జూన్ 13న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ(ఎఫ్ఎల్ఎన్) తొలిమెట్టును అమలు చేయాలి. జూన్ 14న సాముహిక అక్షరాభ్యసనం చేయించాలి. జూన్ 15న ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలి. జూన్ 16న ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ యొక్క ప్రాధాన్యతపై అవగాహనను కల్పించాలి. జూన్ 17న బాలిక విద్య ప్రాముఖ్యతను.. అలాగే కేరీర్‌కు సంబంధించిన దిశానిర్దేశనం చేయాలని బడిబాటకు సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశారు. బడిబాటకు సంబంధించి ప్రతి రోజూ డెయిలీ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉంటుందని మార్గదర్శకాలోలన పాఠశాల విద్య శాఖ స్పష్టం చేసింది.

ఢిల్లీ లిక్కర్ స్కాం:

## అప్రూవర్‌గా మారిన శరత్‌చంద్రారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్1:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలకమైన వ్యక్తి సౌత్ గ్రూప్‌లో ముఖ్య సభ్యుడైన శరత్‌చంద్రారెడ్డి తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు అందుకు అనుమతి ఇవ్వాలంటూ ఢిల్లీ రౌస్ అవెన్యూలోని సిబిఐ ప్రత్యేక కోర్టును ≫9



**తెలుగు రాష్ట్రాల్లో**

# 2 సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు

**సర్వేకు అంగీకరించిన రైల్వే బోర్డు**

**ఆరు నెలల్లో సర్వే పూర్తిచేయాలని రైల్వే బోర్డు నిర్ణయం**

**విశాఖపట్టణం- విజయవాడ-శంషాబాద్,**

**విశాఖపట్టణం-విజయవాడ-కర్నూల్ మార్గంలో సర్వే**

**హైదరాబాద్, జూన్ 1 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో మరో కీలక ప్రాజెక్టుకు బీజం పడింది. రెండు రాష్ట్రాల అనుసంధానతను మరింత బలోపేతం చేసేందుకు రెండు కొత్త సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లకు అవసరమైన సర్వేకు రైల్వే బోర్డు ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం - విజయవాడ- తెలంగాణలోని శంషాబాద్ మధ్యలో మొదటిది. విశాఖపట్టణం-విజయవాడ- కర్నూల్ మార్గంలో రెండో రైల్వే లైన్ కోసం సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలుపుతూ దక్షిణ మధ్య రైల్వేకు లేఖ్రగసింది. ఈ మార్గంలో సూపర్‌ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన టెక్నికల్ ఫిజిబిలిటినీ ఈ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. సర్వే అయిన తరువాత ప్రాజెక్టు ముందుకు సాగనుంది. ఈ రైల్వే లైన్లకు సంబంధించి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పలుసార్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి లేఖలు రాసారు. తెలుగు రాష్ట్రాలకు ≫9



# కేరళకు 4న రుతుపవనాలు

**తెలంగాణలోకి 12 నుండి ప్రవేశం**

**వాతావరణ శాఖ తాజా అంచనాలు**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ఇప్పటికే అండమాన్ వ్యాప్తంగా విస్తరిస్తున్న నైరుతి రుతుపవనాలు ఈ నెల 4వ తేదీ నాటికి కేరళను తాకనున్నట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు నైరుతి రుతుపవనాల రాకపై గురువారం మధ్యాహ్నం వాతావరణ శాఖ తాజా అంచనాలను విడుదల చేసింది. గురువారం నాటికి కేరళలోకి నైరుతి రుతుపవనాలు రావాల్సి ఉందని, అయితే ≫9

# డబుల్ ఇంజిన్ కాదు.. ఆయిల్ ఇంజిన్ సర్కార్



డబుల్‌బెడ్ ఇళ్లను ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు

● యుపిలో 20 లక్షల ఆయిల్ ఇంజిన్లు నడుస్తున్నాయి
● తెలంగాణలో ఉచితంగా 24 గంటలు కరెంటు ఇస్తున్నాం: మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** డబుల్ ఇంజిన్ సర్కారు కాదు ఆయిల్ ఇంజన్ సర్కారని ఉత్తరప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ రాష్ట్రంలో కరెంటు దిక్కులేక వ్యవ సాయం సాగు చేయడానికి 20 లక్షల ఆయిల్ ఇంజన్లు నడుస్తున్నాయని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్, శేఖర్‌రావుపేట, బంజేరుపల్లి, మాటిండ్ల గ్రామాల్లో మంత్రి హరీశ్‌రావు గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ ఇంజిన్ సర్కారు ఉన్న మహా రాష్ట్రలోని ఔరంగాబాద్, నాందేడ్ ప్రాంతాలోని ప్రజలకు ఆరు రోజులకోమారు నల్లాలు వస్తాయని చెప్పారని అదే మన రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పుణ్యమాని మిషన్ భగీరథ ద్వారా ప్రతిరోజు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. పక్క రాష్ట్రాలైన ఏపి, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, కర్ణాటకలో 7 గంటల కరెంటు ఇస్తే తెలంగాణలో 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నామన్నారు.

**మీరు నా బలం..మీరే నా బలగం: మంత్రి హరీశ్‌రావు**

మీరే నా బలం..మీరు నా బలగం మీ కోసం ఇంకా కష్టపడుతా.. మరింత సేవ చేస్తా..మీ ఆశీస్సులు, దీవెనలు..మీరిచ్చే బలం ఉన్నంతకాలం మీ సేవ చేస్తూనే ఉంటానని మంత్రి హరీశ్‌రావు అన్నారు. నారాయణరావుపేట మండల పరిధిలోని పల్లాల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకు స్థాపనలు చేసి మాట్లాడారు. వారం రోజుల్లో గర్భిణులకు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అందించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మొదటి విడతలో 40 నుంచి 50 డబుల్ బెడ్ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని గ్రంథాలయానికి ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. పార్టీ జెండా, తెలంగాణ తల్లివిగ్రహాన్ని ఆవిష్కరించారు.



యంనంపేటలో పోచారం ఐటి కారిడార్ నూతన పోలీస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న హోంమంత్రి మహమూద్‌అలీ. చిత్రంలో మంత్రి మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్

## శాంతి భద్రతలతోనే తెలంగాణ అభివృద్ధి

హోంమంత్రి మహమూద్ అలీ

పోలీస్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు మహమూద్‌అలీ, మల్లారెడ్డి, డిజిపి

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 1, ప్రభాతవార్త:** శాంతిభద్రతల విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నంబర్‌వన్ స్థానంలో ఉందని, దీనికి కారణం సిఎం కెసిఆర్ అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని పోచారం మున్సిపల్ యంనంపేటలో నూతనంగా ఏర్పాటుచేసిన పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌ను గురువారం మంత్రులు మహమూద్ అలీ, మల్లారెడ్డి, డిజిపి అంజనీకుమార్, రాచకొండ సిపి చౌహాన్ పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మహమూద్ అలీ మాట్లాడుతూ దేశంలో నేడు అన్ని రంగాల్లో తెలంగాణ నంబర్‌వన్ స్థానంలో ఉందన్నారు. తెలంగాణలో పోలీస్ వ్యవస్థ, పనితీరు దేశంలో ఎక్కడ లేనివిధంగా శాంతి భద్రతలు నెలకొల్పడంలో నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ పోలీసులకు అన్ని విధాలుగా సహాయసహకారాలు అందించి గతంలో పది కమిషనరేట్‌లు ఉన్న తెలంగాణను 29 కమిషనరేట్‌లుగా చేసి శాంతి భద్రతలను పటిష్టం చేశారన్నారు. మంత్రి కేటీఆర్ చొరవతో రాష్ట్రంలోకి పలు ఐటీ పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో 24 గంటల కరెంటు సరఫరా, రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు తెచ్చినట్లు తెలిపారు. మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అమెరికా, లండన్, సింగపూర్ తర్వాత కమాండ్ కంట్రోల్ సెంటర్ మన హైదరాబాద్‌లో నెలకొల్పిన ఘనత మన సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, రాచకొండ కమిషనర్ డీఎస్. చౌహాన్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పిజి ఇసెట్-2023 పరీక్షలు

89 శాతం హాజరు నమోదు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో పీజీ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీఈసెట్-2023 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 4 రోజుల పాటు సాగిన పరీక్షలకు 89.85 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు పీజీఈసెట్-2023 కన్వీనర్ రవీంద్ర రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు మే 29 నుంచి జూన్ 1 వరకు జరిగిన విషయం తెలిసిందే. ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మా డి(పిబి) వంటి కోర్సుల్లో ప్రవేశాల కోసం పీజీఈసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.

పరీక్షను ప్రతి రోజు రెండు సెషన్‌లలో నిర్వహించారు. ఉదయం సెషన్ 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం సెషన్ 2 గంటల నుంచి 4 గంటల వరకు కొనసాగింది. పరీక్షలు మే 30, 31, జూన్ 1 వరకు కొనసాగాయి. మొత్తం హైదరాబాద్ జోన్‌లో 13,109 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 11,711 మంది హాజరయ్యారు. అలాగే వరంగల్ జోన్‌లో 3454 మంది దరఖాస్తు చేసుకుంటే వారిలో 3171 మంది హాజరయ్యారు. మొత్తంగా 16,563 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 14,882 మంది (89.85 శాతం) మంది పరీక్షకు హాజరైనట్టు కన్వీనర్ రవీంద్రారెడ్డి తెలిపారు.

## బిజెపిలో చేరిన పారిశ్రామికవేత్త రాకేష్‌రెడ్డి

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తరుణ్‌చుగ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రముఖ పారిశ్రామిక వేత్త పైడి రాకేష్‌రెడ్డి బిజెపిలో చేరారు. గురువారం బిజెపి రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా రాకేష్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా తరుణ్‌చుగ్ మాట్లాడుతూ తెలంగాణలో సిఎం కెసిఆర్ పాలపై ప్రజలు విసుగుచెంది ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్‌తో కెసిఆర్ పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. కెసిఆర్‌కు లోపాయికారిగా రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నా రన్నారు. కెసిఆర్ అవినీతి పాలనను మోడీ నేతత్వంలో అంతమెందిస్తామన్నారు. ఎంపి అరవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయాలన్నారు.

# అవినీతిరహిత పాలన బిజెపితోనే సాధ్యం

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వానికే ప్రజలు పట్టం గడతారని, అది బిజెపితోనే సాధ్యం అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే స్ఫూర్తికి అనుగుణంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుంది అంటున్న కెటిఆర్ మాటలు కెటిఆర్ చూస్తుంటే నవ్వోస్తుందన్నారు. కెసిఆర్ చెబుతున్న నీళ్లు, నిధులు, నియామకాలు అన్ని కూడా కెసిఆర్ కుటుంబానికి వెళ్లాయన్నారు.

కెటిఆర్ అంటున్న సమగ్ర, సమతుల్య, సమ్మిళిత అభివృద్ధి పేరు మీద కోట్ల రూపాయలు దండుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజల సొమ్ముతో విదేశాలలో పెట్టుబడులు పెట్టుకున్నారన్నారు. ధరణి పోర్టల్ పేరుతో వేల ఎకరాల భూములను కొల్లగొట్టారన్నారు. దేశ ప్రజలకు చేసిన మంచి ఏమిటో దమ్ముంటే చెప్పాలని బిజెపికి కెటిఆర్ విసిరన సవాలును స్వీకరిస్తున్నానని, ఎక్కడికి రమ్మంటారో టైం, డేట్ కెసిఆర్ చెప్పాలన్నారు. కెసిఆర్ కుటుంబం, అవినీతి, నియంతృత్వం పాలనపై కూడా ఎక్కడైనా చర్చకు సిద్ధం, దమ్ముంటే కెటిఆర్ చర్చలకు రావాలన్నారు. కెటిఆర్ పొర్లు దండాలు పెట్టినా, కెసిఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయ్యే అవకాశం లేదన్నారు. ఈ సారి తెలంగాణలో వచ్చేది బిజెపినే అన్నారు. తెలంగాణలో దోచుకున్న అవినీతి సొమ్ముతో దేశ వ్యాప్తంగా రాజకీయాలు చేస్తున్న బిఆర్‌ఎస్‌ను ప్రజలే బొందపెడతారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మోడికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే కెటిఆర్ బిజెపిపై, మోడిపై చిల్లర మల్లర ఆరోపణలు చేస్తున్నారన్నారు. బిజెపి ఏక్ నిరంజన్ పార్టీ కాదని, సమిష్టి నిర్ణయంతోనే తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిని కేంద్ర బిజెపి నాయకత్వం ప్రకటిస్తుందన్నారు. కెసిఆర్ కమిషన్ల సర్కార్‌ను సాగనంపాలని తెలంగాణ ప్రజలు డిసైడ్ అయ్యారన్నారు. అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వాలకే ప్రజలు పట్టగడతారన్నారు.

# ఉదయం 8.30 గంటల్లోపే పతాకావిష్కరణ చేయాలి

22 వరకు కార్యక్రమాల నిర్వహణపై మార్గదర్శకాలు జారీ

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 21 రోజులపాటు దశాబ్ధి ఉత్సవాలను నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా ఈ నెల 20న విద్య శాఖకు సంబంధించి తెలంగాణ విద్యా దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. జూన్ 2 నుంచి 22 వరకు ఏ రోజు ఏయే కార్యక్రమాలు చేపట్టాలి.. వాటిని ఎలా నిర్వహించాలనే దానిపై విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. అందులో భాగంగా జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఉదయం 8.30 గంటల లోపు ప్రధానోపాధ్యాయులు పతాకావిష్కరణ చేయాలని పేర్కొన్నారు. తరువాత జూన్ 3 నుంచి 9 వరకు ఉపాధ్యాయుల ఇంటింటి కార్యక్రమం నిర్వహిస్తారు. జూన్ 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని జిల్లాస్థాయిలో నిర్వహించే కవి సమ్మేళనంలో ఉపాధ్యాయులు పాల్గొనాలని సూచించారు. జూన్ 12న నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే తెలంగాణ రన్‌లో విద్యార్థులు, ఉపాధ్యాయులు విద్యా శాఖ కార్యక్రమాలకు సంబంధించిన ప్లకార్డ్స్‌ను ప్రదర్శించాలి. జూన్ 13న నిర్వహించే మహిళా సదస్సులో మహిళా ఉపాధ్యాయులు పాల్గొనాలి.. ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను సన్మానించాలని పేర్కొన్నారు.

జూన్ 18న నిర్వహించే తెలంగాణ మంచినీళ్ల పండుగలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఫిల్లర్ బెడ్స్, వాటరన ట్రీట్‌మెంట్ ప్లాంట్ల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొనాలి. జూన్ 19న నిర్వహించే తెలంగాణ హరితోత్సవంలో అన్ని పాఠశాలల్లో మొక్కలు నాటాలి. జూన్ 20న తెలంగాణ దినోత్సవం నిర్వహించాలి. 22న అమరుల సంస్మరణలో భాగంగా పాఠశాల ప్రార్థనా సమయంలో అమరుల స్మృతిలో 2 నిమిషాలు మౌనం పాటించి.. వారి త్యాగాలను ప్రస్తుతించాలని పేర్కొంటూ మార్గదర్శకాలను జారీ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన డిఇఇసెట్-2023 పరీక్ష

10 రోజుల్లో ఫలితాలు విడుదల

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ (డీఈఈ)లో ప్రవేశాల కోసం నిర్వహించే డీఈఈసెట్-2023 పరీక్ష గురువారం పశ్రాంతంగా ముగిసింది. పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 79.40 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు డీఈఈసెట్-2023 కన్వీనర్ శ్రీనివాసా చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5న ప్రాథమిక కీని విడుదల చేయనున్నట్టు కన్వీనర్ ప్రకటించారు. అలాగే 10 రోజుల్లో ఫలితాలను విడుదల చేయనున్నట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు. డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మరియు డిప్లమా ఇన్ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్‌ఈ) కోర్సుల్లో 2023-25 విద్యా సంవత్సరానికి గల ప్రవేశాల కోసం కోసం డీఈఈసెట్-2023ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. డీఈఈసెట్ పరీక్షను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియంలో పరీక్షను నిర్వహించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డైట్ కాలేజీల్లో ప్రవేశాలను చేపట్టనున్నారు. తెలుగు మీడియంకు 2575 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2043 మంది (79.34 శాతం), ఇంగ్లీష్ మీడియంకు 3213, ఉర్దూ మీడియంకు 697 మంది దరఖాస్తు చేసుకోగా రెండింటికి కలిపి 3107 మంది(79.46 శాతం) హాజరయ్యారు. మొత్తం మూడు మీడియంలకు కలిపి 6485 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 5144 మంది (79.40 శాతం) పరీక్షకు హాజరైనట్టు కన్వీనర్ శ్రీనివాసా చారి తెలిపారు.

## అరబిందో ఫార్మాలో సాల్వెంట్ లీక్..

అపస్మారకంలో కార్మికులు, ముగ్గురి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (నిజాంపేట్), జూన్ 1 ప్రభాతవార్త:** బాచుపల్లి అరబిందో ఫార్మా కంపెనీలో సాల్వెంట్ లీకై కార్మికులు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అరబిందో ఫార్మా కంపెనీ ప్రాసెసింగ్ యూనిట్-1లో సాల్వెంట్ ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో సాల్వెంట్ లీకై ముగ్గురు కార్మికులు అపస్మారకస్థితిలోకి చేరుకున్నారు. వారిని కాపాడడానికి వెళ్లిన మరో నలుగురు కార్మికులు కూడా తీవ్రఅస్వస్థతకు లోనై స్పృహతప్పి ప్రాసెసింగ్ యూనిట్‌లోనే పడిపోయారు. అపస్మారకస్థితిలో ఉన్న ప్రేమ్‌కుమార్, గౌరీనాథ్, ప్రసాద్‌రాజు, విమల, గౌరీ, యాసిన్ అలీ, శ్రీనివాస్ రావును కంపెనీ సిబ్బంది హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో తీవ్రంగా గాయ పడిన ముగ్గురి కార్మికుల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనపై బాచుపల్లి పోలీసులు కేసు దర్యాప్తు ప్రారంభించారు.

## బయటకు వెళ్లాలంటే భయపడుతోన్న మహిళలు

బ్రిజ్‌భూషణ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి: సునీతారావు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వ పాలనలో మహిళలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని టిపిసిసి మహిళా అధ్యక్షురాలు సునీతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమా వేశంలో మాట్లాడారు. గత మూడు నెలల నుంచి మహిళా రెజర్లు వారి హక్కుల కోసం జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదన్నారు. బ్రిజ్ భూషణ్ మహిళా రెజర్లను సెక్సువల్‌గా అబ్యూస్ చేశారని, అతనిపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్నా, మోడి సర్కార్ ఎందుకు స్పందించడం లేదన్నారు. బేటి పడావో బేటి బచావో అని గొప్పలు చెప్పుకుంటున్న మోడి సర్కారు దేశంలో మహిళలకు జరుగుతున్నది ఏమిటలన్నారు. పార్లమెంటు నూతన భవన రోజున మహిళా రెజర్లరు న్యాయం పోరాటం చేస్తుంటే మీ దురుసు చర్యలో నేషనల్ ఫ్లాగ్ సైతం కింద పడిందని, అది ఒక బ్లాక్ డే అన్నారు. బిజెపికి పోయే కాలం వచ్చిందన్నారు. మా మహిళలే 50శాతం ఓటు బ్యాంకు కలిగి ఉన్నామన్నారు. దేశం గర్వించేలా చేసిన ఒక మహిళా రెజ్లర్లు ఏడుస్తుంటే మీ ప్రభుత్వం బాగుపడుతుందా అంటూ ప్రశ్నించారు. మహిళా రెజ్లర్లపై లైంగికంగా వేధింపులు జరుగుతున్నాయని చెప్తుంటే ఎందుకు మోడి, అమిత్ షాలు మాట్లాడటం లేదన్నారు. మేము కష్టపడి ఆడపిల్లలను పెంచి పోటీలకు పంపిస్తుంటే గోల్డ్ మెడల్స్ వస్తున్నాయన్నారు. బ్రిజ్ భూషణ్ ఎవిడెన్స్‌ని మాయం చేశాడని, ఆధారాలుంటే చెప్పండి, నేను ఉరివేసుకుంటా అంటున్నాడు. ఈ విధంగా గోల్డ్‌మెడల్ తీసుకువచ్చిన మహిళపై అనుచితంగా ప్రవర్తిస్తే ఏ కన్న తల్లిదండ్రులకు బయటకు పంపిస్తారన్నారు. వెంటనే బ్రిజ్ భూషన్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:01/06/23

DAY - SINGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 553417
2nd Prize Rs.7000/- 38110
3rd Prize Rs.3500/-
01829 18085 49546 50245 51902
52568 55693 60772 95351 97213
4th Prize Rs.200/-
0203 0352 1325 1424 3324 4062 4552
7128 7657 7894
5th Prize Rs.100/-
1620 2033 2528 6987 7105 7106 7241
8456 8787 8809
6th Prize Rs.50/-
0042 2145 3257 5001 6363 7837 8786
0267 2147 3346 5008 6588 7888 8864
0306 2173 3396 5087 6675 7941 8884
0313 2331 3557 5105 6732 7951 8933
0526 2524 3624 5174 6742 7985 9041
0564 2536 3671 5207 6877 8043 9561
0888 2777 3845 5222 7042 8156 9675
0949 2799 3974 5361 7046 8241 9809
1075 2933 3985 5437 7175 8355 9830
1204 3053 4102 5625 7228 8429 9874
1476 3054 4151 5771 7395 8457
1888 3082 4166 6063 7421 8483
1969 3103 4200 6178 7423 8503
1979 3110 4505 6206 7568 8518
2098 3202 4538 6326 7607 8726

DAY - KUIL SERIES Dr No:189
1st Prize Rs.100000/- 946782
2nd Prize Rs.7000/- 63177
3rd Prize Rs.3500/-
03356 06319 12071 13791 27167
32508 48408 86640 87315 87612
4th Prize Rs.200/-
1050 1167 4015 4826 5974 7107 7998
8092 9030 9244
5th Prize Rs.100/-
0165 0254 0707 0876 2184 3703 6309
8763 9011 9229
6th Prize Rs.50/-
0166 1307 2244 3638 5481 7468 9243
0196 1345 2409 3659 5699 7600 9245
0386 1369 2420 3681 5824 7626 9291
0391 1518 2482 3875 5859 7659 9380
0446 1554 2513 4418 6033 7924 9421
0538 1585 2530 4463 6105 7993 9868
0561 1727 2541 4659 6174 8027 9895
0715 1812 3024 4783 6208 8371 9903
0769 1857 3082 4787 6355 8474 9926
0821 1885 3301 4878 6388 8656 9962
0910 1942 3369 4896 6513 8690
0989 1957 3400 5100 6686 8777
1176 2015 3494 5190 6762 8854
1203 2175 3516 5371 6964 8937
1206 2208 3603 5455 7137 9156

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:01/06/23

DAY - ROSA SERIES Dr No:189
1st Prize Rs.100000/- 625361
2nd Prize Rs.7000/- 87660
3rd Prize Rs.3500/-
20060 36643 41375 59018 65595
70944 85920 90263 94136 98983
4th Prize Rs.200/-
0149 1366 1573 2781 2792 3713 4098
5249 7659 9972
5th Prize Rs.100/-
0928 0932 1712 3494 4038 4132 5618
6326 7613 8052
6th Prize Rs.50/-
0032 1724 2814 4690 5830 7385 8857
0156 1808 2857 4713 6044 7465 9044
0245 1893 2977 4820 6087 7552 9216
0348 1971 3248 4911 6103 7777 9232
0434 2064 3345 4912 6168 7827 9395
0458 2123 3565 5024 6215 7852 9458
0488 2197 3869 5037 6256 7858 9463
0520 2254 3882 5097 6342 7929 9613
0606 2294 3969 5146 6346 7948 9642
0751 2422 3975 5221 6414 8170 9762
0906 2431 4118 5257 6630 8190
1148 2459 4160 5415 6638 8222
1585 2546 4215 5497 6725 8495
1592 2743 4470 5609 6826 8697
1719 2808 4497 5736 6985 8850

DAY - DEAR SERIES Dr No:189
1st Prize Rs.100000/- 867246
2nd Prize Rs.7000/- 60431
3rd Prize Rs.3500/-
49284 53752 56776 63505 64829
78662 81963 85260 91798 97547
4th Prize Rs.200/-
0172 2135 3182 3460 5107 5746 5848
6228 6482 8699
5th Prize Rs.100/-
0209 0991 2643 3819 4026 6521 7739
7819 8047 8178
6th Prize Rs.50/-
0321 1813 3122 5109 6026 7696 9147
0334 1884 3159 5171 6362 7821 9179
0397 2087 3189 5231 6479 7879 9204
0605 2092 3270 5340 6544 8022 9364
0625 2095 3311 5346 6664 8179 9367
0735 2161 3333 5546 6697 8292 9368
0738 2281 3461 5614 6829 8322 9562
0752 2308 3753 5616 7042 8509 9646
0776 2496 3841 5625 7094 8617 9815
0866 2573 4005 5662 7337 8623 9823
1267 2622 4021 5781 7395 8678
1411 2809 4182 5811 7453 8797
1645 2855 4480 5818 7462 8898
1753 2868 4585 5961 7653 8953
1757 2956 4925 5976 7681 8998

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:01/06/23

DAY - THANGAM SERIES Dr No:189
1st Prize Rs.100000/- 324370
2nd Prize Rs.7000/- 38599
3rd Prize Rs.3500/-
15847 28859 31621 40451 57554
69044 71452 76875 94191 99959
4th Prize Rs.200/-
0282 0709 0761 1813 2494 2818 2923
2988 4577 5822
5th Prize Rs.100/-
0700 2451 3067 3388 4134 4537 5512
8233 9466 9669
6th Prize Rs.50/-
0065 0920 2080 3217 4785 6799 8962
0091 0999 2163 3368 4797 7091 9085
0097 1058 2292 3671 4841 7486 9142
0241 1061 2390 3726 4899 7549 9287
0318 1146 2437 3735 5181 7606 9307
0327 1207 2492 3825 5350 7848 9361
0550 1375 2549 3893 5574 8155 9515
0558 1385 2572 3925 5604 8391 9542
0602 1437 2689 4011 5681 8535 9684
0669 1524 2814 4021 5820 8669 9902
0782 1555 3004 4396 5928 8716
0860 1633 3019 4461 6073 8741
0892 1803 3047 4635 6343 8760
0896 1854 3191 4654 6421 8765
0913 2007 3192 4700 6501 8771

DAY - VAIRAM SERIES Dr No:48
1st Prize Rs.50000/- 176215
2nd Prize Rs.7000/- 31797
3rd Prize Rs.3500/-
14590 18587 19248 43052 53218
62069 63448 65054 66085 74171
4th Prize Rs.200/-
0610 1033 1465 5070 5855 6670 7072
7676 7777 8905
5th Prize Rs.100/-
4019 5093 5660 5961 6298 6894 7942
8118 9032 9704
6th Prize Rs.50/-
0031 2254 3571 4855 6400 7767 9271
0269 2420 3589 5212 6414 7877 9316
0381 2528 3616 5301 6527 7896 9321
0420 2553 3690 5485 6551 7918 9341
0671 2613 3702 5636 6578 8020 9401
0758 2646 4107 5645 6833 8310 9663
0787 2660 4257 5747 6869 8371 9725
1070 2827 4271 5801 6963 8647 9876
1286 2851 4356 5841 6991 8657 9942
1341 3014 4453 5969 7018 8693 9951
1355 3100 4585 6010 7163 8751
1454 3488 4637 6029 7201 8787
1579 3496 4789 6105 7443 8791
2140 3534 4815 6291 7579 8981
2234 3537 4824 6380 7760 8989

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:01/06/23

DAY - NALLANERAM SERIES Dr No:189
1st Prize Rs.50000/- 526151
2nd Prize Rs.7000/- 56868
3rd Prize Rs.3500/-
00820 01473 05887 09883 11544
40395 56503 58226 77134 81859
4th Prize Rs.200/-
0414 2577 3084 4289 4789 5476 6144
6888 8757 8814
5th Prize Rs.100/-
0180 0978 1288 3970 5566 7294 7802
7955 8003 9866
6th Prize Rs.50/-
0150 2424 3802 5005 6178 7634 9261
0318 2442 3861 5129 6193 7650 9324
0636 2640 3964 5143 6304 7740 9340
0999 2823 4048 5262 6319 7870 9344
1132 2934 4219 5306 6609 8089 9357
1287 3123 4223 5328 6745 8104 9434
1311 3143 4251 5468 6834 8289 9796
1350 3157 4266 5505 6930 8290 9816
1721 3209 4327 5518 6950 8733 9856
1785 3418 4337 5536 7058 8751 9935
1970 3527 4343 5755 7088 8831
2072 3543 4362 5820 7120 8846
2098 3600 4448 5898 7518 9055
2154 3720 4490 5900 7528 9146
2175 3748 4517 5975 7578 9227

DAY - MANI SERIES Dr No:48
1st Prize Rs.50000/- 479486
2nd Prize Rs.7000/- 95183
3rd Prize Rs.3500/-
04989 16947 22449 29636 32893
37217 53392 74142 90247 97779
4th Prize Rs.200/-
0241 1796 1842 4085 5747 5784 6810
7124 7206 8586
5th Prize Rs.100/-
0016 1604 2746 3859 4126 5969 6922
7348 8422 8854
6th Prize Rs.50/-
0094 1657 2878 4136 5342 7523 9059
0158 1778 2904 4145 5364 7544 9141
0196 1792 2920 4214 5793 7639 9223
0276 1933 2946 4229 5815 7706 9245
0328 1947 2998 4273 5828 7897 9371
0375 2097 3086 4379 5908 7973 9507
0397 2182 3152 4390 6064 8027 9638
0496 2187 3251 4511 6194 8184 9760
0617 2253 3278 4517 6314 8199 9800
0647 2416 3332 4573 6446 8207 9865
0770 2450 3378 4698 6629 8517
0851 2461 3833 5149 6921 8688
0874 2483 3931 5205 7053 8843
1104 2660 3998 5216 7163 9003
1562 2865 4132 5324 7473 9058

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:01/06/23

DAY - KUMARAN SERIES Dr No:189
1st Prize Rs.50000/- 975238
2nd Prize Rs.7000/- 83365
3rd Prize Rs.3500/-
03875 11232 24972 39636 40922
58273 64528 70556 77878 91759
4th Prize Rs.200/-
2896 3543 5498 6189 6562 6769 7126
8089 9885 9917
5th Prize Rs.100/-
0498 0725 1025 2697 2764 4534 5320
6939 8888 9894
6th Prize Rs.50/-
0197 1851 3773 5208 6509 7950 9062
0201 1977 3966 5211 6577 7967 9074
0595 1998 4011 5255 6771 8033 9278
0774 2167 4066 5472 6791 8139 9344
0880 2369 4085 5526 6822 8199 9351
0885 2488 4090 5714 7089 8253 9380
0909 2573 4199 5719 7230 8255 9450
1170 2655 4433 5793 7478 8343 9522
1277 2668 4507 5823 7526 8399 9686
1392 2954 4732 5833 7625 8465 9991
1524 3011 4799 6090 7684 8519
1652 3039 4885 6265 7708 8696
1679 3419 4913 6294 7820 8740
1727 3459 5095 6323 7854 8841
1824 3709 5116 6502 7862 8959

DAY - VISHNU SERIES Dr No:189
1st Prize Rs.50000/- 737508
2nd Prize Rs.7000/- 63843
3rd Prize Rs.3500/-
01722 09956 10870 13462 29736
45180 64840 68750 71544 72161
4th Prize Rs.200/-
0752 0755 3060 3180 4207 4439 5517
7437 8923 9972
5th Prize Rs.100/-
0199 0551 1206 1407 1824 4644 5796
6267 8230 9036
6th Prize Rs.50/-
0051 0843 2427 4855 6276 7904 9251
0062 0847 2823 5311 6296 8034 9493
0128 1057 3324 5319 6327 8143 9563
0129 1081 3470 5350 6376 8190 9597
0215 1321 3534 5391 6409 8328 9628
0261 1405 3580 5393 6523 8347 9686
0357 1573 3615 5444 6581 8368 9691
0419 1588 3772 5557 6742 8450 9730
0556 1735 4284 5677 7315 8489 9787
0580 1778 4288 5729 7384 8631 9949
0583 1985 4374 5862 7474 8931
0660 2077 4387 5897 7547 8945
0689 2098 4572 6147 7562 9065
0728 2156 4621 6179 7634 9176
0829 2272 4800 6208 7779 9232

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:01/06/23

SWARNALAXMI SERIES Dr No:189
1st Prize Rs.50000/- 347107
2nd Prize Rs.7000/- 71841
3rd Prize Rs.3500/-
14334 25198 47613 58418 58857
67736 71223 82201 82590 93734
4th Prize Rs.200/-
0469 0777 4235 5967 6103 6118 6769
6987 8005 9097
5th Prize Rs.100/-
1481 1926 3577 3668 4497 4760 5794
6920 7514 9566
6th Prize Rs.50/-
0061 1842 2945 4716 5725 7141 8505
0107 1957 3027 4719 5800 7158 8873
0141 2016 3070 4976 5914 7260 8916
0319 2035 3169 5078 6026 7285 9224
0349 2120 3376 5192 6119 7493 9321
0466 2165 3421 5243 6128 7550 9375
0606 2247 3553 5249 6412 7559 9780
0617 2289 3788 5260 6447 7933 9804
0757 2376 3988 5277 6545 7939 9937
0821 2447 4343 5426 6606 8049 9991
0923 2463 4352 5456 6672 8121
1036 2603 4388 5482 6924 8209
1131 2676 4395 5627 6986 8302
1443 2742 4553 5664 7026 8321
1748 2756 4564 5705 7135 8404

DAY - LION SERIES Dr No:48
1st Prize Rs.50000/- 357173
2nd Prize Rs.7000/- 68751
3rd Prize Rs.3500/-
13574 24162 35918 46256 57565
68367 79106 81126 81859 92316
4th Prize Rs.200/-
0652 1910 2127 3536 4807 6407 6596
7550 8733 9663
5th Prize Rs.100/-
0803 1968 2135 4196 4894 5056 6678
7180 8642 9809
6th Prize Rs.50/-
0002 0805 2709 4122 5952 7343 8860
0005 0837 2949 4291 6124 7372 8882
0022 0847 3182 4313 6140 7431 8924
0118 0948 3267 4382 6219 7829 9045
0131 0981 3313 4434 6261 8051 9306
0232 1399 3506 4665 6394 8061 9328
0303 1475 3522 4697 6421 8083 9651
0507 1883 3531 5111 6469 8118 9730
0555 1941 3631 5184 6497 8137 9825
0573 1947 3660 5305 6500 8258 9860
0579 2073 3768 5526 6580 8430
0612 2133 3789 5585 6604 8432
0670 2450 3936 5855 6906 8484
0736 2616 3995 5859 6939 8519
0797 2647 4067 5919 7198 8536

# 111 జిఒను యథావిధిగా కొనసాగించాలి

ప్రతిపక్షాలు పట్టించుకోకుంటే సుప్రీంను ఆశ్రయిస్తాం: సత్యాగ్రహ దీక్షలో ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 111 జీవోను యథాతథంగా కొనసాగించాలని అందుకు ప్రతిపక్ష పార్టీలన్నీ పోరాటం తీవ్రతరంచేయాలని వివిధ పక్షాల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు గురు వారం బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్య క్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసి భవన్‌లో సత్యాగ్రహదీక్ష నిర్వహించారు. దీనికి ఎంపి. ఆర్.కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ కిసాన్‌సెల్ అధ్యక్షులు కోదండరెడ్డి తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ 111 జీవో పరిరక్షణ ప్రధాన ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపిలో మరింత ధీటుగా పోరాడాలన్నారు. ఆపార్టీలు న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వరకు వెళ్లకపోతే తామే సుప్రీంకు వెళ్ళి ఈ జిఒలను రక్షిస్తామని ప్రభుత్వ అవినీతిపై ప్రధాని ఫిర్యాదు చేస్తామన్నారు. కోదండరెడ్డి మాట్లాడుతూ ఈ జివోద్వారా హైదరాబాద్ పరిరక్షించబడ్డ వైనాన్ని తెలియజేస్తూ ఎన్నికలకు నాలుగు నెలల ముందే ఈప్రభుత్వం ఎత్తివేత నిర్ణయం తీసుకోవడం దర్మార్గమన్నారు. ప్రభుత్వం కేవలం అవినీతి కొరకు లక్షల కోట్ల దోపిడీకి నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వాధినేతలు, మంత్రులు, చెరుల పరిధిలో సొంత ఇళ్లు, ఫాంహౌజ్‌లు కట్టు కుని వరదనీరు వస్తే అధికారులను బెది రించి తూములు వదులుతున్నారని మండి పడ్డారు. అధ్యక్షులు ఎర్ర సత్య నారా యణ మాట్లాడుతూ పర్యావరణాన్ని జీవశాస్త్రానికి విరుద్ధంగా 5నుంచి 50 లక్షల విలువైన దాదాపు లక్ష ఎకరాల భూములను కొని 10నుంచి 15కోట్లకు ఎకరా చొప్పున అమ్ముకోవ దానికి వీలుగా ఈఅశాస్త్రీయ, ప్రమాదకర చర్యలకు ప్రభుత్వం పూనుకుందన్నారు. 1995లో జంటజలాశయాలు పర్యా వరణ సమతుల్యత దెబ్బతినే నిర్మాణా లను ఉపక్రమిస్తున్న తరుణంలో సుప్రీం కోర్టులో వచ్చిన వ్యాజ్యంతో నాటి ప్రభు త్వానికి ఆదేశాలు రావడంతో పర్యావరణ, నీటిపారుదల నిపుణులు హైదరాబాద్ పరిరక్షణ కోణంలో నివేదక అమలు చేసి 111 జిఒ తెచ్చారన్నారు. కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, లాల్ కృష్ణ, వేముల రామకృష్ణ, నందగోపాల్, మల్లేష్, అంజి, సుధాకర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్న ఎంపి ఆర్.కృష్ణయ్య, కోదండరెడ్డి, ఎర్ర సత్యనారాయణ, గుజ్జ కృష్ణ తదితరులు

# గాంధీభవన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలు

**టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్**

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. ఉదయం 10.30గంటలకు గాంధీభవన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నట్లు, 11 గంటలకు గన్‌పార్కు వద్ద ఉన్న అమరవీరులకు లోకసభ మాజీ స్పీకర్ మీరాకుమారి, కాంగ్రెస్ సీనియన్ నేతలు నివాళులు అర్పిస్తారన్నారు. 11.15గంటలకు నిజాం కళాశాల వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని, ఈ యాత్రను మీరాకుమారి ప్రారంభిస్తారన్నారు. ఈ పాదయాత్ర గన్‌ఫౌండ్రీ, ఆబిడ్స్ నెహ్రూ విగ్రహం నుంచి మొజాంజాహీ మార్కెట్ మీదుగా గాంధీభవన్‌కు చేరుకుంటుందన్నారు. అనంతరం గాంధీభవన్ ఆవిర్భావసభ ఉంటుం దన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన ముఖ్యులకు సన్మానం ఉంటుందన్నారు. ఈ కారనక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేతో పాటు సీనియర్ నాయకులు పాల్గొంటారన్నారు.

# రాజేష్‌ది ఆత్మహత్య అయిఉండొచ్చు

## అనూనం వ్యక్తంచేసిన రాచకొండ సిపి చౌహాన్

**హైదరాబాద్ (మన్సూరాబాద్), జూన్ 1, ప్రభాతవార్త:** హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో సంచనలం సృష్టించిన రాజేష్ ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చుని రాచకొండ సిపి డిఎస్ చౌహాన్ అనుమానం వ్యక్తం చేశా రు. ఎల్‌బినగర్ సిపి క్యాంపు కార్యాలయంలో సిపి మీడియాతో మాట్లాడుతూ యేడాది క్రితం ఒక మిస్‌డ్ కాల్ వలన రాజేష్, హయత్‌నగర్‌కు చెందిన ప్రభుత్వ టీచర్ సుజాత మధ్య పరిచయం పెరిగి వివాహేతర సంబంధానికి దారితీసిందన్నారు. కొంతకాలంగా సుజాత ప్రవర్తనపై కుటుంబసభ్యులకు అనుమానం వచ్చింది. ఐతే గత నెల 24వ తేదీ రాత్రి సుజాత ఆత్మహత్యకు యత్నించగా తొలుత ఆమెను దగ్గరలోని ఆసుపత్రిలో చేర్పించి తర్వాత అవేర్ గ్లోబల్ ఆసుపత్రిలో చేర్పించారు. సుజాతకు ఫోన్‌చేసినా సమాధానం రాకపోవ డంతో మరుసటి రోజు సాయంత్రం సుజాత ఇంటి సమీపంలో ఏమి జరిగిందని చుట్టుపక్కల వారితోపాటు సుజాత కుమార్తెను రాజేష్ వాకబుచేసి తిరిగి వెళ్లి పోయాడు. మళ్లీ 26న సుజాత ఇంటి సమీపంలో తచ్చాడడంతో అనుమానంతో సుజాత కూతురు తన స్నేహితుడైన వంశీతో పాటు సోదరుడు జయచంద్రకు విషయం తెలిపింది. జయచంద్ర అతని స్నేహితుడు జస్వంత్ బైక్‌పై వెళ్లారు. తమ ఇంటి సమీపంలోని కుంట్లూర్ రోడ్‌లోని చాయ్ దుకాణంలో ఉన్న రాజేష్‌ను గుర్తించి ముగ్గురు ప్రశ్నించి, అతని వద్ద ఉన్న ఫోన్‌ను తీసుకుని పరిశీలించారు. ఆ వెంటనే కోపంతో జయ చంద్ర రాజేష్ చెంపపై కొట్టాడు. ద్విచక్రవానంపై రాజేష్‌ను ఎక్కించుకుని సూర్యనగర్ కాలనీకి తీసుకెళ్లి హెచ్చరించి వెళ్లిపోయారు. గత నెల 29న అదే ప్రాంతంలోని సిఎస్ఆర్ కాలనీలో నివసించే వెంకటేశ్వర్లు కుంట్లూర్‌లో వాకింగ్ చేస్తుండగా దుర్వాసన రావడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన హయత్‌నగర్ పోలీసులు విచారించారు.

**ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చు: సిపి**

ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా రాజేష్ ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని, ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడనే అనుమానం తమకు ఉందని సిపి చౌహాన్ తెలిపారు. రాజేష్ మృతి చెంది 48 గంటలు అయినం దున ఆత్మహత్య అనేది ఇంకా నిర్ధారణకు రాలేదన్నారు. పూర్తిగా అన్ని నివేదకలు వచ్చిన తర్వాత హత్యా లేక ఆత్మహత్య అనేది తెలు స్తుందన్నారు. హయత్‌నగర్‌కు చెందిన సజాత, రాజేష్‌ల మృతి చెందిన క్రమంలో సిసి టీవి పుటేజ్‌లే కీలకంగా మారాయి, దీంతో ఇరువురు ఒక అభిప్రాయంతోనే ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

# తెలంగాణ ఆచరిస్తుంది... దేశం అనుసరిస్తుంది



## పదేళ్లకు చేరిన తెలంగాణ ప్రగతి ప్రస్థానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంతో పాటు స్వయం పాలన కూడా అదే రోజు ప్రారంభం కావడం చారిత్రక సందర్భం. స్వరాష్ట్రంలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా ఉద్యమ సారధి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పదవీ ప్రమాణం చేశారు. 2 జూన్ 2014 నాటి నుంచి స్వయం పాలనలో మొదటి అడుగు పడింది. ఉద్యమ ఆకాంక్షలకు తెలంగాణ 2 జూన్,2023 వరకు తొమ్మిదేండ్లు పూర్తి చేసుకుని పదేండ్లలో అడుగిడనున్నది. ఈ మేరకు సిఎం కెసిఆర్ డాక్యుమెంట్‌ను విడుదల చేసింది. సిఎం కెసిఆర్ దార్శినిక పాలన,ప్రగతి సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాల్లో గుణాత్మక మార్పు వచ్చింది.

నేడు తెలంగాణ అభివృద్ధి,సంక్షేమాల్లో ఒక మోడల్‌గా దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా ప్రారంభమైన ఈ పయనం దేశానికే కాదు మానవ సమాజానికి ఎన్నో పాఠాలను నేర్పింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాజనీతిని కనబరుస్తూ పనిచేస్తే ఎలాంటి ఫలితాలు సాధించవచ్చో తెలిపేందుకు తెలంగాణ ప్రగతి ఒక కొలమానం. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాలు జీవితాల్లో వెల్లివిరిస్తున్న సుఖసంతోషాలే అందుకు నిదర్శనం. కెసిఆర్ సారథ్యంలో మొదట తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆర్థిక అస్థిరత,అభద్రతను ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాల్లోని వారికి ఆసరా పథకంతో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. 3.5 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 44,12,882 మందికి ప్రతి నెల ఆసరా పెన్షన్లు అందుతున్నాయంటే మామూలు విషయం కాదు. నాటి నుంచి 10 వసంతంలోకి అడుగిడే వరకు అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా దేశమే అచ్చెరువొందే రీతిలో పలు పథకాలను అమలు చేస్తూ కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని లిఖించింది. కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్, రైతుబంధు,రైతు భీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంట్,కెసిఆర్ కిట్, కెసిఆర్ న్యూట్రీషన్ కిట్, బర్రెల పంపిణీ,గొర్రెల పంపిణీ, చేప పిల్లల పంపిణీ,ఆత్మగౌరవ భవనాలు,ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు, సెలూన్లకు ఉచిత విద్యుత్ సరఫరా, గిరిజన తండాలకు గ్రామ పంచాయతీ హోదా, గురుకులు,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు,బ్రాహ్మణులకు ఉన్నత విద్యార్జనకై ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లు,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ వంటి ప్రతిష్టాత్మక పథకాలతో ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నది. తెలంగాణ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ఆచరిస్తున్న పలు కార్యక్రమాలను,పథకాలను దేశంలోని అనేక రాష్ట్రాలతో పాటు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. సిఎం కెసిఆర్ సారథ్యంలో స్వరాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం సాధించిన వ్యవసాయరంగ ప్రగతి నేడు దేశానికే దిక్సూచీగా నిలిచింది. తెలంగాణ వ్యవసాయ రంగం వ్యవసాయాధారిత భారత దేశానికి వొక నమూనా మార్పును తెచ్చింది. సిఎం కెసిఆర్ రైతుల గుండెల్లో రైతుబంధావుడిగా కొలువై వుండటం వెనక 60 ఏండ్ల తన్లాటకు సమాధానంగా ఉంది. నేడు తెలంగాణలో దళితులు,గిరిజనులు సంక్షేమ శిఖరాన నిలిచి ప్రగతి ఫలాలను అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో వెనుకబడిన తరగతులు ఒకోక అడుగు ముందుకు వేస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. గంగాజమున తెహజీబ్‌కు నిలయమైన తెలంగాణలో మైనారిటీలు దేశంలో మరెక్కడా లేని విధంగా భరోసాతో ప్రగతి పథంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ వస్తే ఏమొచ్చిందని అడిగినోళ్లకు... నేడు తెలంగాణ రాష్ట్ర అవిష్కరిస్తున్న అద్భుత విజయాలే సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

దేశంలో మరే రాష్ట్రంలోనూ అమలు చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా రూ.50వేల కోట్లకు పైగా నిధులతో పలు రకాల ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నది. పదేళ్లకు చేరుకున్న స్వరాష్ట్ర పాలనాకాలంలో దాదాపు 5లక్షల కోట్ల రూపాయలను ఆసరా పింఛన్లు, సహా పలు రకాల ఇతర సంక్షేమ పథకాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. ఇది పేదల్లో ఆర్థిక భరోసాను ఆత్మగౌరవాన్ని నింపాయి. దళితబంధు రూ.10లక్షల గ్రాంటును ఉచితంగా అందిస్తున్నది. దేశంలోనే అతిపెద్దదైన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. తెలంగాణ సచివాలయానికి అంబేద్కర్ పేరును సిఎం కెసిఆర్ పెట్టి, ఏప్రిల్ 30న నూతన సచివాలయాన్ని ప్రారంభించారు. గిరిజనులకు ప్రత్యేకంగా ఆత్మగౌరవ భవనాలు నిర్మించారు. ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. సెలూన్లకు ఉచిత విద్యుత్, నాయీ బ్రాహ్మణులకు చేయూత నిచ్చారు. అగ్రవర్ణాలలో పేదల సంక్షేమంపై సర్కార్ దృష్టి సారించింది.

# ప్రేమించిన యువతి తిరస్కరించడంతో యువకుడి ఆత్మహత్య

**విజయవాడ,జూన్1, ప్రభాతవార్తప్రతినిధి:** హైదరాబాద్‌లో ఇంజినీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థి కృష్ణానదిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు.గుంటూరు జిల్లా తాడేపల్లి వద్ద ఈ విద్యార్థి నదిలో దూకి ఆత్మహత్య చేసుకు న్నట్లు సమాచారం.తెలంగాణాలోని సూర్యాపేట జిల్లా మోతే మండలం మాజీ ఎంపీపీ కుమారుడు లోకేశ్ ఈ నెల 29న తాను ఇక కనిపించనని తల్లి దండ్రులకు సమాచారమిచ్చాడు.ఆ తరువాత ఇంట్లోంచి వెళ్లిపోయినట్లు ఇంట్లో వారు గుర్తించారు.లోకేష్ ఇంటి నుంచి వచ్చేసిన తరువాత విజయవాడ వచ్చి కృష్ణానదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు,లోకేష్ హైదరాబాద్ సమీపంలోని ఒక ఇంజినీరిర్ కళాశాలల్లో బీటెక్ మూడో సంవత్సరం చదువుతున్నాడు.అయితే ఈ వ్యవహారంలో ఆ యువతి లోకేష్ ప్రేమను తిరస్కరించడంతో అతను ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లోంచి నుంచి వచ్చిన లోకేష్ చివరిసారిగా తన ప్రేమించిన యువతిని ప్రాదేయపడ్డాడని బంధువులు చెబుతున్నారు. ఆత్మ హత్య చేసుకుంటానని చెప్పినా ఆమె తిరస్కరించ డంతో విజయవాడ వచ్చి ఆత్మహత్య చేసుకున్నా డని బంధువులంటున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కెసిఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నం

## టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ పేరు చెప్పి సిఎం కెసిఆర్ ప్రజలను మోసం చేసారని, మోసపు మాటలతో మభ్యపెట్టే పథకాలతో మోసం చేసి గద్దెను ఎక్కారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. పదేళ్లల్లో ప్రజలు కెసిఆర్ మోసాలను గమనించారని, కెసిఆర్‌ను గద్దె దించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈమేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ, ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర కాంక్షను కాంగ్రెస్ పార్టీ, సోనియాగాంధీ నెరవేర్చారన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేయబోతున్న కార్యక్రమాలలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. తెలంగాణ పేరుతో మోసం చేశారన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ ఇల్లు, ఇంటికో ఉద్యోగం అంటూ అనేక పథకాల హామీ ఇచ్చి మోసం చేశారన్నారు.

# కెసిఆర్ కాగితం పులి.. ఆయన కథ ముగిసింది : గద్దర్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** కెసిఆర్ ఎక్కడ పోటీ చేసినా .అక్కడికి వెళ్లి ఆయనకు వ్యతిరేకంగా పాటపాడతానని ..ఆయన ఒక కాగితపు పులి అని ..ఆయన ఎరా ముగిసిందంటూ ప్రజా గాయకుడు గద్దర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంఘాలు, పార్టీలన్నీ పార్టీలకు అతీతంగా కలిసి కెసిఆర్‌ను కూలుద్దాం అని పిలుపునిచ్చారు. ఈమేరకు గురువారం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "పదేండ్ల తెలంగాణను దండుకున్నది ఎవరు ? దగాపడ్డది ఎవరు ? అనే అంశంపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి గద్దర్‌తోపాటు మాజీ ఎంపి బూరనర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ ,ఎస్సీకార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి, తదితరులు హాజరై ప్రసంగించారు. ప్రజల కోసం తాను ఏమీ చేయలేకపోయానని ..ప్రజలంతా తనను క్షమించాలని గద్దర్ కోరారు. తెలంగాణను బాగు చేసుకోవాలంటే ..అన్నివర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే అందరం కలిసి కెసిఆర్‌ను గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మాట్లాడుతూ తన రాజకీయం కోసం కెటిఆర్ నటిస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నాడన్నారు.

# తిరుమలలో అద్భుతమైన పాలన

## సినీనటుడు మోహన్‌బాబు

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో ఇదివరకు ఎన్నడూ లేని విధంగా అద్భుతమైన పరిపాలన సాగుతోందని, భక్తులకు మరింత మంచి సౌకర్యాలు ఏర్పాటుచేయడంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కృషి అభినందనీయమని సినీనటుడు మంచు మోహన్‌బాబు అన్నారు. త్వరలో 100 కోట్ల రూపాయలతో చిత్రం నిర్మిస్తు న్నానని, మంచు విష్ణు వివరాలు వెల్లడిస్తాడని తెలిపారు. రజనీకాంత్ వ్యవహారంపై మాట్లాడ టానికి సాయంత్రం వరకు సమయం సరిపోదని, వివాదాల జోలికి ఇప్పుడువెళ్ల దలచుకోలేదన్నారు. తిరుమలలో భక్తులకు మంచి దర్శనం చేయించేలా ఇఒ ధర్మారెడ్డి పాలన అద్భుతంగా ఉందని కొనియా డారు. కుటుంబసభ్యులతో కలసి గురువారం ఉదయం తిరుమలకు వచ్చిన నటుడు మోహన్ బాబు ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఆలయంలోనికి చేరుకు న్నారు. వెంకన్నను దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేద పండితులు వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 11న లక్ష మందితో కొత్తగూడెంలో ప్రజాగర్జన బహిరంగ సభ

## సిపిఐ నేత కూనంనేని

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న లక్ష మందితో ప్రజాగర్జన పేరుతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజలెదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీర్చాలని డిమాండన చేశారు. అలాగే పార్లమెంటు ఎన్నికల నాటికి బీజేపీని ఓడించడానికి రాష్ట్రంలోని లౌకిక పార్టీలన్నీ ఒకేతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, శ్రీనివాస్, శంకర్‌తో కలిసి కూనంనేని గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడి యాతో మాట్లాడారు. తెలం గాణ దశిబ్ధి ఉత్సవాల సందర్భంగా జూన్ 5న తాము బహిరంగ సభను నిర్వహించ తలపెట్టిన ప్రాంతంలోనే సింగరేణి విద్యుత్ డేను నిర్వ హిస్తుండటంతో .. తమకు జూన్ 4న గ్రౌండ్ ఇవ్వడానికి సింగరేణి అంగీక రించకపోవడంతో .. తప్పని సరి పరిస్థితుల్లో ప్రజాగర్జన బహిరంగ సభను జూన్ 4 నుంచి వాయిదా వేసుకొని 11న నిర్వహిస్తు న్నట్టు తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ అవతరణ దినోత్సవాలను నిర్వహించ నున్నట్టు కూనంనేని సాంబశివరావు మీడియాకు తెలిపారు.

# అంచనాలకు తగ్గని గోవిందుడి హుండీ ఆదాయం!

## మేనెల కానుకల రాబడి రూ.110.02కోట్లు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కునేందుకు తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే రెట్టింపయినా హుండీ ఆదాయం కూడా అంచనాలకు తగ్గడం లేదు. 2023 నూతన సంవత్సరం ఆరంభంనుంచి 110కోట్ల రూపాయ లకు తగ్గకుండా కానుకల ద్వారా హుండీ ఆదాయం చేకూరుతోంది. తాజాగా మేనెలకు సంబంధించి వడ్డీకాసులవాడి హుండీ ఆదాయం 110.02కోట్లు రూపాయలు గడించింది. సరాసరి రోజువారీగా 3కోట్ల రూపాయలకు తగ్గకుండా హుండీ కానుకల ఆదాయం లభించిందనేది టిటిడి అంచనా. మే నెల 22వ తేదీ 4.56కోట్లు రూపాయలు, 2వతేదీ 4.35కోట్లు, 15వతేదీ 4.32కోట్లు, ఆతరువాత వరుసగా 3.50కోట్ల రూపాయలు పైగానే ఆదాయం వచ్చింది. మేనెలలో 5వతేదీ హుండీ ఆదాయం 2.72కోట్లు రూపాయలు చేకూరగా 3వతేదీ 2.92కోట్లు లభించింది. ఇలా మిగిలిన రోజుల్లో 3.50కోట్లరూపాయలకు పైగానే ఆదాయం వచ్చింది. ఇక ఏడుకొండలవాడి దర్శనాలకు సంబంధించి మేనెలలో సరాసరి 23.38లక్షల మందికి పైగా భక్తులకు దర్శనం చేయించారు. సాధారణ సర్వదర్శనంతో బాటు సర్వదర్శనం టైమ్‌స్లాట్, ఆఫ్‌లైన్‌లో దివ్యదర్శనం టోకెన్లతో బాటు ఆన్‌లైన్ దర్శనాలు ఇలా ప్రత్యేక దర్శనాల లోనూ దేశవిదేశాలనుంచి వచ్చిన భక్తులను అనుమ తించి టిటిడి ఆలయ అధికారులు ప్రశాంతంగా, సాఫీగా ప్రతి భక్తునికి దర్శనం చేయించారు. వేసవిసెలవులు రద్దీ కొనసాగుతూ సర్వదర్శనానికి సరాసరి 35గంటలపైగానే సమయం పట్టినా భక్తులు ఏ మాత్రం దేవదేవుని దర్శనం చేసుకు నేందుకు వెనుకడుగువేయలేదు. ఈ నేపథ్యంలో మేనెలలో తిరుమలేశుని దర్శనం చేసుకున్న భక్తుల సంఖ్య అనూహ్యంగానే పెరిగింది. గత ఏడాది మేనెలలో ఒక్క హుండీ ద్వారానే తిరుమల తిరు పతి దేవస్థానానికి 130.5కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. ఈ ఏడాది వరుసగా 2023 జనవరిలో 123.07కోట్లు రూపాయి హుండీ ద్వారా ఆదాయం గడించగా, ఫిబ్రవరిలో 114.29 కోట్లు రూపాయలు, మార్చినెలలో 120.29కోట్లు, ఏప్రిల్‌లో 114.12కోట్లు రూపాయల మేరకు ఆదాయం వచ్చింది. గత ఏడాది మార్చినెల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య కూడా రెట్టింప వుతోంది. ఇదే సమయంలో ఇష్టదైవం శ్రీవేంకటేశ్వర స్వామిని సంతృప్తికరంగా దర్శించుకుంటున్న భక్తుల సంఖ్యతోబాటు స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డుసృష్టిస్తోంది. నూతన ఏడాదిలో గత ఐదు నెలలుగా వరుసగా 110కోట్ల రూపాయలు పైగానే హుండీ ఆదాయం అధిగమిస్తోంది. నెలవారీగా ఏడుకొండలకు చేరుకుంటున్న భక్తుల సంఖ్య సరాసరి 20లక్షలమంది నుంచి 25లక్షలమంది వరకు ఉంటుంది.

**నెలనెలా రెట్టింపవుతున్న భక్తులు :**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు సరాసరి ప్రతినెలా 25లక్షలమంది వరకు భక్తులు వస్తున్నారు. రోజురోజుకూ భక్తుల సంఖ్య రెట్టింప వుతూ దాని ప్రభావం హుండీపై కూడా గణనీయంగా చూపుతోంది. సాధారణరోజులు, వారాం తపు తేడా లేకుండా సరాసరి 85వేలమందిపైగా భక్తులకు దేవదేవుని దర్శనం చేయిస్తున్నారు. మేనెలలో రోజువారీగా భక్తుల సంఖ్యను గమనిస్తే 14వతేదీ 87,022మంది భక్తులు, 20న 85,297మంది, 21న 84,539మంది భక్తులు, 23న 88,604మంది, 26వతేదీ 79,486 మందికి భక్తులకు వెంకన్న దర్శనం చేయించారు. మిగిలిన రోజుల్లో 75వేలమందివరకు భక్తులు వడ్డీకాసులవాడిని దర్శనం చేసుకున్నారు.

# దక్షిణ మధ్య రైల్వేలో మే నెలలో రూ.500 కోట్లకు పైగా ఆదాయం

## 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా

**గుంతకల్లు రైల్వే, జూన్ 1 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మే మాసంలో 26.11 మిలియన్‌ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.513.41 కోట్ల రూపాయల ప్రయాణికుల ఆదాయాన్ని ఆర్జించడంతోపాటు, సరుకు రవాణాలో అత్యాధికంగా మరో 12.517 మిలియన్ టన్నుల సరుకును వివిధ ప్రాంతాలకు రవాణా చేసింది. దక్షిణ మధ్య రైల్వే 2023మే నెలలో ప్రయాణికుల, సరుకు రవాణా విభాగంలో అత్యుత్తమ నెలవారీ పనితీరును నమోదు చేసింది. జోన్ మొదటి సారిగా నెలవారి ప్రయాణికుల ఆదాయంలో రూ.500 కోట్ల మార్కును అధిగమించింది. దాని ద్వారా ప్రయాణికుల ఆదాయాన్ని మే 2023లో, రూ.513.41 కోట్లు ఆర్జించింది. ఏప్రిల్, 2023లో ఆర్జించిన అత్యుత్తమైన రూ.467.82 కోట్లు కంటే అధికము. అదే విధంగా జోన్ మే 2023 నెలలో 12.517 మిలియన్ టన్నుల సరుకు రవాణా మునుపెన్నడూ లేని విధంగా చేసింది. ఇది మార్చి 2023లోని అత్యుత్తమ 12.370 మిలియన్ టన్నులు కంటే అత్యధికం. జోన్ 2023 మే నెలలో 26.11 మిలియన్ల మంది ప్రయాణికులను చేరవేసింది. గత 2023 మే నెలలో 21.12 మిలియన్ల ప్రయాణికులతో పోలిస్తే 24శాతం వృద్ధిని సాధించింది. సాధారణ రైళ్లు కాకుండా వేసవి కాలంలో అదనపు రద్దీ అవసరాలను తీర్చడానికి మే నెలలో జోన్ 538 ట్రిప్పుల ప్రత్యేక రైళ్లను నడి పించి. ఇది అదనంగా 4.65 లక్షల మంది ప్రయాణికులను రవాణా చేయడం ద్వారా రూ.36.52 కోట్ల ఆదాయం సంపాదించింది. సరుకు రవాణా విభాగంలో, జోన్ మే 2023లో 12.517 ఎమ్ టిలుల సరుకును రవాణా చేసింది. ఇది ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా ఒక నెలలో సాధించిన అత్యుత్తమ సరుకు రవాణా లోడింగ్, గత సంవత్సరం నమోదైన సంబంధిత లోడింగ్ కంటే ఇది దాదాపు 7 శాతం ఎక్కువ. అదే సమయంలో సరుకు రవాణా ఆదాయం ఈ ఏడాదిలో 14 శాతం వృద్ధి చెందిరు. మే 2023లో రూ.1213.36 కోట్లు నమోదు చేసింది. గత ఏడాది మే, 2022లో 1065.15 కోట్లు నమోదు చేసింది. జోన్ యొక్క మొత్తం సరుకు రవాణా లోడింగ్‌లో బొగ్గు 7శాతం వృద్ధిని నమోదు చేస్తూ 6.484 ఎంటిల లోడింగ్‌ను అందించడం ద్వారా వృద్ధిని కొనసాగించింది. దక్షిణ మధ్య రైల్వే మొత్తం సరుకు రవాణాలో దోహదపడిన ఇతర ముఖ్యమైన వస్తువులు : సిమెంట్ 3.106 ఎంటిలు, ఆహార ధాన్యాలు 0.44 ఎమ్ టీలు, ఎరువులు 0.740 ఎమ్ టిలు, ఇనుప ఖనిజం 0.363 ఎంటిలు, కంటనర్లు 0.211ఎమ్‌టిలు, జోన్ అనేక రకాల కార్యక్రమాలు, ప్రత్యేకచర్యలను అమలు చేయడం ద్వారా దాని సరుకు రవాణాను బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టిని సారిస్తుంది. కొత్త ట్రాఫిక్‌ను ఆకర్షించడానికి, ఇప్పటికే ఉన్న ట్రాఫిక్‌ను నిలుపుకోవడానికి జోన్ చురకైన పద్ధతిలో కదులుతోంది. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్‌జైన్ ఈ అత్యుత్తమ విజయానికి ఆపరేటింగ్, కమర్షియల్ టీఎంలను అభినందించారు. జోన్లలో ప్రతి నెల ఉత్తమ పనితీరు నమోదవుతున్న తీరుపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జోన్ యొక్క మొత్తం పనితీరును మెరుగుపర్చడానికి దారితీసిన అన్ని విభాగాల సిబ్బంది యొక్క అద్భుతమైన సమన్వయాన్ని జనరల్ మేనేజర్ అభినందించారు.

# భక్తుల సౌలభ్యం కోసం అందుబాటులోకి మరో అతిథిగృహం

## 12 గదులతో ఎస్వీ అతిథిగృహం

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చే భక్తులకు వసతి సౌకర్యం కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మరింతగా ప్రత్యామ్నాయం చేస్తున్నారు. ఇప్పటికే పురాతన అతిథిగృహాలు, కాటేజీలనుదాతల సహకారంతో ఆధునీక రించి అందుబాటులోకి తీసుకువస్తున్నారు. తాజాగా గురువారం ఉదయం తిరుమలలోని సన్నిధానం అతిథి గృహం సమీపంలో తెలంగాణారాష్ట్రం హైదరాబాద్‌కు చెందిన ఫోనిక్స్‌పవర్ ఇన్ఫ్రాసంస్థ నిర్మించిన వేంకటేశ్వర అతిథిగృహాన్ని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , వసతి కల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంద్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణతో కలసి ప్రారంభించారు. ఈ అతిథిగృహం తాళాలను దాత సురేష్ చుక్కపల్లి కుటుంబసభ్యులు రమేష్ చుక్కపల్లి, అవినాష్ చుక్కపల్లి, గోపీకృష్ణ అందజేశారు. రెండు రోజుల్లో ఈ అతిథిగృహం గదులను భక్తులకు కేటాయిస్తారు. విశాలమైన, ఆధునీకరించిన గదులు భక్తులకు వసతి బావుంటుందని తెలిపారు.

# ఆయుధాలతో బెదిరిస్తూ వసూళ్లు.. వ్యక్తి అరెస్టు

## సామాన్యుల భద్రతకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు: జగిత్యాల ఎస్పీ భాస్కర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ భాస్కర్

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** చట్టవ్యతిరేక అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్న అక్రమంగా పిస్టల్ (ఆటో పిస్టోల్ మేడ్ ఇన్ యుఎస్ఏ), మందుగుండు సామాగ్రి కలిగి ఉన్న ఐలాపూర్ గ్రామానికి చెందిన సందరగిరి లక్ష్మి నర్సయ్య తండ్రి లచ్చయ్య అను వ్యక్తిని అరెస్టు చేసినట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ 31న సాయంత్రం అక్రమంగా పిస్టల్,మందుగుండు సామాగ్రి కలిగి ఉండి ఐలాపూర్ నుండి కోరుట్ల వైపునకు వస్తున్నాడని సమాచారం రాగా కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమార్,కోరుట్ల ఎస్సై సతీష్,సిబ్బంది సత్తయ్య,సంతోష్,కేశవ్,సాగర్,శ్రీనులతో ఐలాపూర్ శివారులో వెహికిల్ చెకింగ్ చేస్తుండగా బైక్‌పై వచ్చిన నిందితుడు పోలీస్ వారిని చూసి అక్కడి నుండి తప్పించుకొని పారిపోతుండగా నిందితుడు లక్ష్మినర్సయ్యను పోలీస్ వారు పట్టుకొని పిస్టల్ తదితరాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఐలాపూర్‌కుచెందిన సందరగిరి లక్ష్మినర్సయ్య కొన్నేళ్లుగా పండ్ల వ్యాపారం చేస్తూ రూ.50 లక్షల నష్టపోయాడు. అక్రమ మార్గంలో డబ్బులు సంపాదించేందుకు ముంబై లోని రాజుబాయి అలియాస్ గంగారాం ద్వారా ముంబైకి చెందిన నారాయణ, రమేష్,పాటిల్ బిట్లు అలియాస్ బంటిల సహాయంతో ముంబైలో పిస్టల్ కొని ఐలాపూర్‌కు తీసుకొచ్చాడు. డిఎస్పీ రవీంధర్‌రెడ్డి,కోరుట్ల సిఐ ప్రవీణ్‌కుమార్,కోరుట్ల ఎస్సై సతీష్,సిబ్బందిని ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అభినందించారు. సామాన్య ప్రజానీకానికి వారి భద్రతకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

# నెలాఖరుకు శ్రీనివాససేతు పనులు పూర్తికావాలి: టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**తిరుమల,జూన్ 1ప్రభాతవార్తప్రతినిధి:** దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తులకు సౌకర్యవం తంగా,తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా సాఫీగా వాహనాలు తిరుమలకు చేరుకు నేందుకు వీలుగా నిర్మితమవుతున్న శ్రీనివాససేతు వారధి పనులను జూన్‌నెలాఖరుకు పూర్తిచేసి జులై మొదటి నుండి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా పనులు వేగవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆదేశించారు.తిరుపతి నగరంలో శ్రీనివాససేతు 92శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 8శాతం పనులను జూన్ 30కి పూర్తిచేయాలన్నారు. గురువారం టిటిడి పరిపాలన భవనంలో శ్రీనివాససేతు పనులపై టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, టిటిడి సిఇ నాగేశ్వరరావు, నగరపాలకసంస్థ ఎంఇ మోహన్, స్మార్ట్‌సిటీ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చంద్రమౌళితో కలసి సమీక్షించారు.


తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీరు వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్

క్ర.సం.1. టెండర్ నెం.మరియు తేదీ: 07/PJP/2023-2024 తేదీ: 29.05.2023. పనిపేరు: మిషన్ కాకతీయ-జోగులాంబ గద్వాల్ జిల్లా గద్వాల్ మండలంలో వున్న సంగాల చెరువు అభివృద్ధి చేయుట- సిమెంట్ కాంక్రీట్ బ్లాక్స్ ట్రైల్స్ సంగాల బండ్‌పై సరఫరా చేయుట మరియు పరుచుట గురించి. పని విలువ రూ.లక్షల్లో: 62.04. ఎస్‌సి కాంట్రాక్టర్స్‌కు రిజర్వు చేయనైనది. టెండరు స్వీకరించు చివరి తేదీ: 15.06.2023 మధ్యాహ్నం 03.00గం.ల నుండి సాయంత్రం 05.00గం.ల వరకు. సాంకేతిక బిడ్ తెరచు తేదీ: 15.06.2023 సాయంత్రం 5.30గం.లకు. ప్రైస్ బిడ్ తెరచు తేదీ: 17.06.2023 ఉదయం 11.00గం.లకు. సంబంధిత పర్యవేక్షక ఇంజనీర్ వారి చిరునామా: పర్యవేక్షక ఇంజనీర్ , ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్ మిగతా వివరములకు తెలంగాణ రాష్ట్ర "ఇ"ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in/ ను చూడగలరు.

DIPR.No.575-DP/CL/Advt/1/2023-24 తేదీ: 01.06.2023 సం/-.పర్యవేక్షక ఇంజనీర్, ఇరిగేషన్ సర్కిల్, గద్వాల్- 509 125.

# దిక్కులేని పశు వైద్యశాలలు




## పట్టిపీడిస్తున్న మందుల కొరత.. వేధిస్తున్న వైద్యులు, సిబ్బంది సమస్య
## శిథిలావస్థలో భవనాలు.. అలంకార ప్రాయంగా పశువుల ఆసుపత్రులు

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పశువుల ఆసుపత్రుల పరిస్థితి దయనీయంగా తయారైంది. వివిధ జిల్లాల్లో పశువులకు వైద్య సేవలు అంతంత మాత్రంగానే అందుతున్నాయనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. నిధులు చాలిననినవిడుదల చేయకపోవడంతో ఆసుపత్రులు మొక్కుబడిగా పనిచేస్తున్నాయి. చాలా ఆసుపత్రుల్లో మందుల కొరత తీవ్రంగా ఉంది. ప్రధానంగా వైద్యులు, సిబ్బంది, మందుల కొరత కారణంగా పూర్తి స్థాయిలో చికిత్స అందడం లేదు. ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, గేదెలు తదితర వాటికి ఏదైనా సమస్య వచ్చి వెటర్నరీ ఆసుపత్రులకు తీసుకెళితే అక్కడ మందులు ఉండడం లేదు. హాస్పిటళ్లకు జీవాలను తీసుకెళితే మందులు రాసి బయట కొనుక్కోమని సిబ్బంది చెబుతుండటంతో రైతులపై ఆర్థిక భారం పడుతోంది. అత్యవసర సమయాల్లో సైతం అందచేయాల్సి న మందులు కూడా లేకపోవడంత ప్రైవేటు మెడికల్ షాపులలో కొనుగోలు చేయాల్సి న పరిస్థితులు ఉన్నాయి. కేవలం నట్టల నివారణ మందులు మినహా ఇతర వైద్య సేవలు దాదాపుగా అందుబాటులో లేవని రైతులు చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో వెటర్నరీ డాక్టర్లు, ఇతర సిబ్బంది, అటెండర్లు తగినంత మంది లేకపోవడంతో ముఖ్యంగా ఇంటర్నల్ ఏరియాలు, తండాలకు సరైన పశు వైద్యం అందడం లేదని వాపోతున్నారు. రాష్ట్రంలోని పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, గోదావరిఖని, మంథనిలో ఏరియా, 10 ప్రైవమరీ, 7 సబ్ సెంటర్లు ఉండగా, 5గురు డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ జిల్లాల్లో 39 వెటర్నరీ హాస్పిటల్స్, సబ్ సెంటర్లు ఉండగా 24 మందే డాక్టర్లు ఉన్నారు. 44 అటెండెంట్ పోస్టులకు 16 మంది మాత్రమే ఉన్నారు. జిల్లాకు ఏటా అరకొరకగా 17 నుండి 25 లక్షల రూపాయల వరకూ గ్రాంటును ఇస్తున్నా అవి ఏ మూలకూ సరిపోవడం లేదని వైద్యులు అంటున్నారు. జిల్లాలోని చాలా ఆసుపత్రుల్లో యాంటీ బయోటిక్, లివర్ టానిక్‌లు, ఫీడ్ సప్లిమెంట్‌లు, నట్టల నివారణ మందులు దొరకడం లేదని ఆందోళన చెందుతునార్రు. అదేవిధంగా ఆదిలాబాద్ జిల్లాలో 44 పశువుల ఆసుపత్రులు ఉండగా, అందులో 10 వరకూ అసౌకర్యాలతోనే కొట్టుమిట్టాడుతున్నాయి. చాలా చోట్ల ఆసుపత్రులు అద్దె, తాత్కాలిక భవనాల్లో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల భవనం శిథిలావస్తకు చేరుకుని కూలిపోయే పరిస్థితి నెలకొందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సొంత భవనం అయినా స్లాబు మూడేళ్ల క్రితం కూలిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఐదారు సంవత్సరాల క్రితమే భవనం శిథిలావస్థకు చేరుకున్నా నూతన భవన నిర్మాణం గూర్చి పట్టించుకోవడం లేదు. జిల్లా కేంద్రంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇక మండలాలు, ఇతర మారుమూల గ్రామాల్లో ఉన్న పశు వైద్య శాలలు మరింత దయనీయంగా ఉన్నాయి. అలాగే తాండూరు మండలంలోని పశు వైద్యశాల భవనం పూరితగా శిథిలావస్థకు చేరుకోగా ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితి ఉంది. నెన్నెల, కన్నెపల్లి, చెన్నూరు మండలాల్లోని పలు గ్రామాల్లో పశు వైద్యశాలలకు సరైన భవనాలు లేవని చెబుతున్నారు. సిబ్బంది విషయానికి వస్తే అరకొర సిబ్బందే గతవుతున్నారు. జిల్లాలోని పశు వైద్య శాలల్లో దాదాపు 10 ఖాళీలు ఉన్నాయి. ఇక గొర్లు, మేకలు తదితర వాటికి ఏదైనా అనారోగ్యం వస్తే ప్రైవేటు మందుల దుకాణంలో కొనగులు చేయాల్సి వస్తోందని అంటున్నారు. కొన్నిసార్లు నట్టల మందులు, గాలి కుంటు వ్యాధి నివారణకు అవసరమైన ఇంజక్షన్లు అందుబాటులో లేవంటున్నారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పశు వైద్య శాలలు అరకొర సౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయని జీవాల యజమానులు వాపోతున్నారు.

## వెటర్నరీ పాలిటెక్నిక్ కోర్సులకు నోటిఫికేషన్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికిగాను పాలిటెక్నిన్ కోర్సుల ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. రెండు సంవత్సరాల పాలిటెక్నిక్ కోర్సుల ప్రవేశానికి గాను 10వ తరగతి ఉత్తీర్ణులై, టీఎస్ పాలిసెట్-2003 పరీక్షలలో అర్హత సాధించిన అగ్రికల్చరల్ విద్యార్థులు అర్హులు. ఈ కోర్సుల్లో చదివిన విద్యార్థులకు ప్రభుత్వ రంగంలో వెటర్నరీ అసిస్టెంట్లు, డెయిరీ ఫామ్, పౌల్ట్రీ ఫామ్, పెట్ హాస్పిటళ్లు, మత్స్య పరిశ్రమలో ఉద్యోగ, ఉపాధి అకాశాలు ఉంటాయి. ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ నెల 19వ తేదీ లోపు విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పశు వైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ జ్ఞానప్రకాశ్ తెలిపారు.

## ఎల్‌పిజి కమర్షియల్ గ్యాస్ ధరల తగ్గింపు

**ముంబై, జూన్ 1:** ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్ల ధరలు వినియోగదారులకు భారీ ఊరటను కలిగించనున్నాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల ధర జూన్ 1, గురువారం రూ.83 తగ్గించింది. ప్రస్తుతం తగ్గిన గ్యాస్ సిలిండర్ల ధరలు కేవలం కమర్షియల్ గ్యాస్‌కి మాత్రమే వర్తిసాయి. కాగా డొమెస్టిక్ గ్యాస్ ధరలలో ఎటువంటి మార్పులేదు. 14.2 కేజీల గ్యాస్ ధరల్లో ఎటువంటి మార్పులేదు. కావున దీని ధర రూ.1,133 వద్ద స్థిరంగా ఉంది. అదే సమయంలో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర 1,856.50 వద్ద నుంచి రూ.1,773కి తగ్గింది. 2023 మే 1న కూడా కమర్షియల్ గ్యాస్ ధరలు ఏకంగా రూ.171.50 తగ్గాయి. అప్పుడు కూడా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరలలో ఎలాంటి మార్పులేదు.



ప్రస్తుతం కమర్షియల్ గ్యాస్ ధరలు తగ్గి, డొమెస్టిక్ గ్యాస్ ధరల్లో మార్పు లేకపోవడం వల్ల సామాన్య ప్రజలు కొంత నిరాశ చెందుతున్నారు. తాజాగా ధరలు తగ్గిన తర్వాత దేశంలోని వివిధ నగరాల్లో 19 కేజీల సిలిండర్ల ధరలను గమనిస్తే, ముంబైలో ధర రూ.1,725, కోల్‌కతాలో రూ.1,875.50కి దిగొచ్చింది. అలాగే దేశ రాజధానిలో కొత్త ధర రూ.1,773గా ఉంది. మార్చి నెలలో దేశంలోని చమురు కంపెనీలు కమర్షియల్ సిలిండర్లపై ఏకంగా రూ.350.50ను పెంచి తర్వాత, ఏప్రిల్ నుంచి ఇలా వరుసగా మూడు నెలల నుంచి ధరలు తగ్గిస్తూ ప్రజలకు ఊరటను అందిస్తున్నాయి. ఈ క్రమంలో గృహ వినియోగదారులకు మాత్రం మొండి చేయి చూపించాయి కంపెనీలు. అనేక నెలలుగా డొమెస్టిక్ సిలిండర్ల ధరల తగ్గింపు కోసం దేశంలోని సామాన్య ప్రజలు ఎదురుచూస్తున్నప్పటికీ, ధరలు పెరగడమే తప్ప తగ్గింది లేదని చెప్పుకోవాలి. ఈ క్రమంలో చివరగా మార్చిలో గృహ వినియోగదారులు వాడే సిలిండర్లపై రూ.50 మేర ధరలను పెంచడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కోసం ప్రత్యేక వెబ్‌సైట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 1:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కోసం ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేసింది. ఐ అండ్ పిఆర్ ఆధ్వర్యంలో ఈ వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు. ప్రాధాన్యతా రంగాలు, సమాచారం,ఫోటోలు,వీడియోలతో ఈ వెబ్‌సైట్ ఏర్పాటైంది. దశాబ్దిడాట్‌తెలంగాణడాట్‌గవ్‌డాట్‌ఇన్ పేరుతో వెబ్‌సైట్‌ను ఏర్పాటు చేశారు.

## 10 కోట్ల యూనిట్లకు తగ్గిన విద్యుత్ డిమాండ్

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** ప్రస్తుతం వ్యవసాయ పనులు లేకపోగా, వేసవి తీవ్రత అధికంగా ఉన్నా తెలంగాణలో విద్యుత్ రోజువారీ గరిష్ట వినియోగం గణనీయంగా తగ్గింది.గత మార్చి నెలలో యాసంగి పంటల సాగు విషయంలో విద్యుత్ బోర్లు వాడకం వల్ల రోజు వారీ కరెంటు వినియోగం అత్యధికంగా 28.30 కోట్ల యూనిట్లు నమోదైంది. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని రకాల విద్యుత్ కనెన్షన్లకు కలిపి కరెంటు వినియోగం 18.30 కోట్ల యూనిట్లుగా నమోదవుతోంది. అంటే వ్యవసాయానికి వాడే విద్యుత్ లేకపోవడంతో రోజుకు 10 కోట్ల యూనిట్ల మేర కరెంటు వాడకం తగ్గినట్లయింది. ప్రస్తుతం డిమాండ్, వినియోగం లేనందున రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో కరెంటు ఉత్పత్తి నిలిపివేశారు. దీంతో ఈ థర్మల్ విద్యుత్ కేంద్రాలకు వార్షిక మరమ్మతు పనులు చేస్తున్నారు. ఇదే సమయంలో పవర్ బ్యాకింగ్ విధానం కింద మధ్యప్రదేశ్ నుండి తీసుకున్న కరెంటును తిరిగి తెలంగాణ డిస్కంలు వెనుక్కి ఇస్తేస్తున్నాయి. రాష్ట్రానికి కొరత ఉన్నప్పుడు మిగులు కరెంటు ఉన్న రాష్ట్రం నుండి వాడుకుని, తిరిగి ఇక్కడ మిగులు ఉన్నప్పుడు దాన్ని ఆ రాష్ట్రానికి తెలంగాణ డిస్కంలు వెనక్కి ఇస్తున్నాయి.



## ఇలాంటివి సాధ్యమని నేను ఊహించలేదు: రాహుల్

**వాషింగ్టన్, జూన్ 1:** రాజకీయాల్లోకి వచ్చిన కొత్తల్లో లోక్‌సభ సభ్యత్వం రద్దును తాను ఊహించలేదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత సంతతి వారిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రధానిపై బుధవారం రాహుల్ విమర్శలు చేసిన విషయం విదితమే. తాజాగా కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్‌లో మాట్లాడుతూ, 'నేను రాజకీయాల్లోకి అడుగుపెట్టిన సమయంలో వేటిని ఎదుర్కోవాల్సి వస్తుందో అస్సులు ఊహించలేదు. అసలు ఇలా జరుగుతుందని అసలు అనుకోలేదు. కానీ ఆ తర్వాత దీనిని నాకు లభించిన పెద్ద అవకాశంగా భావించా. నాకు లభించిన వాటిల్లో ఇదే పెద్ద అవకాశం. రాజకీయాలంటే అలానే ఉంటాయి' అన్నారు. ఇక భారత్ జోడో యాత్రపై రాహుల్ గాంధీ మాట్లాడుతూ, 'ఈ కథ ఆరు నెలల క్రితం మొదలైంది. అప్పట్లో మేం ఇబ్బందులు పడుతున్నాం. ప్రతిపక్షాలన్నీ చిక్కుల్లో ఉన్నాయి. అధికార పక్ష ఆర్థిక ఆధిపత్యం, సంస్థాగత పెత్తనం నడుస్తున్నాయి. మా దేశంలోనే మేం ప్రజాస్వామ్య పోరాటం చేయడానికి అవస్థలు పడుతున్నాం. ఆ సమయంలో భారత్ జోడో యాత్ర చేయాలని నిర్ణయించుకున్నాను' అని పేర్కొన్నారు.

స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో భారత్ నుంచి వచ్చిన విద్యార్థులతో సత్సంబంధాలు కొనసాగించాలని అనుకుంటున్నట్లు వెల్లడించార. వారితో తాను ముచ్చటించడానికి ఇది మంచి సమయమని అభిప్రాయపడ్డారు. భారత్-చైనా సంబంధాలు అంత సులువుకాదని, కఠినంగా ఉండబోతున్నాయని రాహుల్ అభిప్రాయపడ్డారు.

## కీవ్‌పై రష్యా క్షిపణుల వర్షం - ముగ్గురి మృతి


**మాస్కో, జూన్ 1:** మాస్కోపై డ్రోన్ దాడులు జరిగిన మర్నాడే రష్యా తీవ్రంగా స్పందించింది. కీవ్‌పై గురువారం ఉదయం భారీ ఎత్తున క్షిపణి దాడులను చేసింది. దాదాపు 10కిపైగా క్షిపణులను గురువారం తెల్లవారుజామున ప్రయోగించింది. ఈ దాడుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో తొమ్మిదేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. గత నెల కీవ్‌పై రష్యా 17 దాడులు చేసింది. వీటిల్లో చాలావరకు రాత్రి వేళల్లో చోటు చేసుకొన్నవే. తాజా దాడులకు సంబంధించిన చిత్రాలను ఉక్రెయిన్ అధికారులు విడుదల చేశారు. యుద్ధం మొదలైన తర్వాత ఇటీవల కాలంలో రష్యా ఆత్మాహుతి డ్రోన్లు, క్రూజ్ క్షిపణులను ఎక్కువగా వాడుతోంది. ముఖ్యంగా ఉక్రెయిన్ ఎదురు దాడి చేస్తోందని అంచనా వేయడంతో ఆ దేశ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులను చేస్తోంది. మరోవైపు బుధవారం ఉక్రెయిన్ జరిపిన షెల్లింగ్ కారణంగా లుహాన్స్క్ ప్రాంతంలో ఓ కోళ్లఫారం వద్ద ఐదుగురు చనిపోగా, 19 మంది గాయపడినట్లు రష్యా పేర్కొంది. ఇక గురువారం తెల్లవారుజామున బెల్గొరోడ్ సమీపంలోని షెబ్‌కిబినో వద్ద ఉక్రెయిన్ జరిపిన దాడిలో ఇద్దరు గాయపడ్డారని ఆ ప్రాంత గవర్నర్ టెలిగ్రామ్ ఛానెల్‌లో పేర్కొన్నారు. రాత్రి వేళ దాదాపు గంటన్నర పాటు ఉక్రెయిన్ దళాలు షెల్లింగ్ చేసినట్లు పేర్కొనార్నరు. అమెరికా నుంచి మరో 300 మిలియన్ డాలర్ల ప్యాకేజీ ఉక్రెయిన్‌కు అందనుండడంపై రష్యా మండిపడింది. తమను వ్యూహాత్మకంగా ఓడించాలనే లక్ష్యంతో ఇలా చేస్తోందని పేర్కొన్నారు. ఇదే సమయంలో వారి మిత్రదేశాలకు ఆయుధాలు సరఫరా చేసి, అనవసరమైన పనులను అమెరికా ప్రోత్సహిస్తోందన్నారు. ఈ మేరకు అమెరికాలోని రష్యా రాయబారి ఆంటోనీ ఆంటనోవ్ వెల్లడించారు. బుధవారం బైడెన్ ప్రకటన వెలువడిన తర్వాత రష్యా ఈ విధంగా స్పందించింది.

# రెజ్లర్లకు న్యాయం చేయాలని రాష్ట్రపతిని కలుస్తాం
## సంయుక్తకిసాన్‌మోర్చా సమితి నేత రాకేష్ తికాయత్

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశరాజధానిలో నిరసనలు తెలుపుతున్న రెజ్లర్లకు సంయుక్తకిసాన్‌మోర్చా, ఖాప్ పంచాయిత్ నేతలు సంపూర్ణ మద్దతునుప్రకటించారు. రెజ్లర్లు తమ పతకాలను గంగలో కలిపి వేసే నిర్ణయానికి పోవద్దని, రాజీలేని పద్దతిలోనే తాము రెజ్లర్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు రైతు నాయకుడు రాకేష్ తికాయత్ వెల్లడించారు. అవసరం అయితే తాము భారత రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందచేస్తామని, రాష్ట్రపతి జోక్యం కోరతామని చెప్పారు. ఢిల్లీ సరిహద్దుల్లోనిముజఫర్‌నగర్‌లో జరిగిన మెగా సమావేశంలో ఆయన సభికుల నుద్దేశించి ప్రసంగించారు. మరోవక్క ఢిల్లీ పోలీసులు రైతుసంఘాల నేతలు ఢిల్లీలోని రెజర్లర్ల నిరసనల వద్దకు వస్తున్నారన్న సమాచారంతో ఢిల్లీ నలుమూలలా ఉన్న సరిహద్దులవద్ద ఆంక్షలు విధించారు. సమగ్ర తనిఖీలతోనే వాహనాలను పంపిస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనాసరే రెజ్లర్ల న్యాయమైన డిమాండ్ పరిష్కరించేంతవరకూ తాము వారిని వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. గంగాలో నిమజ్జనం కంటే వాటిని వేయలం వేయాలని అలాచేస్తే మొత్తంప్రపంచం వేలం లోకి రాకుండా వారిని నిలు వరించి మద్దతిస్తుందని తెలిపారు. మీరు రెజ్లర్లకు ఎందుకు మద్దతి స్తున్నారన్న అంశంపై మాట్లాడుతూ రెజ్లర్లవి న్యాయమైన డిమాండ్లని, బీహార్‌లో లాలూ యాదవ్ కుటుంబాన్ని ముక్కలు చేసారని, ములాయంసింగ్ యాదవ్‌కుటుంబం లోను చిచ్చు రేపారని, ఇపుడు రాజస్థాన్‌లోకూడా కొనసాగిస్తు న్నారని రైతు నేతలు వెల్లడించారు. రెజ్లర్ల నిరసనపై ఢిల్లీపోలీసులు ఉక్కుపాదం మోపి అణిచి వేత చర్యలపై రెజ్లర్లు తీవ్ర నిరసన తెలు పుతూ తమ పతకాలను గంగలో కలిపివేస్తా మంటూ హరిద్వార్‌కు బయలుదేరారు. తికాయత్ జోక్యంతోనే వారంతా ఆగిపోయారు. జనవరి నుంచి రెజ్లర్లు యుద్ధంతరహాలో ఆందో ళన చేస్తున్నా బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్‌పై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని అన్నారు. ఏడుగురు అథ్లెట్లను లైంగికంగా వేధించారని, వారిలో ఒక మైనర్‌కూడా ఉందని వారు ఆరోపిస్తున్నారు. బిజెపి ఎంపి కూడా అయిన బ్రిజ్‌భూషణ్ తనపై నమోదుచేసిన ఆరోపణలు రుజువైతే ఎలాంటి శిక్షకైనా తాను సిద్ధమేనని పేర్కొంటున్నారు. ఏ ఒక్క ఆరోపణ రుజువు చేసినా నేనే ఉరి వేసుకుంటానని ప్రకటించారు. ఏ ఆధారం ఉన్నా వాటిని కోర్టులోనే అందచేయండని తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. పోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని, ఎలాంటి అవాంఛిత చర్యలకు పాల్పడవద్దని కేంద్రం హెచ్చరించింది. కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఢిల్లీపోలీసు దర్యాప్తు ముగిసేంత వరకూ వేచి ఉండాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. ఢిల్లీపోలీసులు ఇప్పటికే సుప్రీంకోర్టుకు ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారని, విచారణ పూర్తి అయ్యేంత వరకూ ఎలాంటి అనుచిత చర్యలకులోను కావద్దని, క్రీడలు, క్రీడాకారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయని చెప్పారు.

# అమెరికా అధ్యక్ష రేసులోకి మైక్‌పెన్స్
## ట్రంప్‌కు పోటీగా మాజీ ఉపాధ్యక్షుడు

**వాషింగ్టన్,జూన్ 1:** రిపబ్లికన్‌పార్టీనాయకుడు డొనాల్డ్‌ట్రంప్ హయాంలో ఉపాధ్యక్షుడుగా పనిచేసిన మైక్‌పెన్స్ అధ్యక్ష పదవి పోటీలోకి వచ్చారు. అంతేకాకుండా రిపబ్లికిన్ నామినేషన్‌కోసం తన ప్రచారాన్ని వచ్చేవారం లోవానుంచి ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ఫ్లోరిడా గవర్నర్ పోటీలోకి రాగా మూడో వ్యక్తిగా మాజీ ఉపాధ్యక్షుడు రంగంలోకి రావడంతో మాజీ అధ్యక్షుడుడొనాల్డ్‌ట్రంప్‌కు పోటీ పెరుగుతోంది. గ్రాండ్ ఓల్డ్‌పార్టీ(.జిఒపి)లో ట్రంప్‌కు పోటీ అభ్యర్థులు మరింతగాపెరుగుతున్నారు. ఈనెల ఏడవ తేదీ తన 64వ పుట్టినరోజు సందర్భంగా మైక్‌పెన్స్ తన ప్రచారాన్ని డెస్ మోయినెస్‌నుంచి ప్రారంభించనున్నారు. ప్రచారం ప్రారంభం సందర్భంగా ఆయన ఒక విడియో సందేశం విడుదలచేస్తారని తేలింది. ఇప్పటికే రాన్‌డిసాంటిస్, న్యూజెర్సి మాజీ గవర్నర్ క్రిస్ క్రిస్టీకూడా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలోకి వస్తున్నారు. ఇక నిక్కీ హేలి కూడా 2024లో అధ్యక్ష పదవికి పోటీచేసే లక్ష్యంతో ఉన్నారు. ఇపుడు మాజీ ఉపాధ్యక్షుడు మైక్‌పెన్స్ తన స్వరాష్ట్రం ఇండియానాకు బదులుగా లోవా ప్రాంతంలో ప్రచారం ప్రారంబించడానికి కారణం అక్కడ ఆయనకు అభిమానులు, మద్దతు దారులు ఎక్కువ ఉండటమేనని తెలుస్తోంది. ఈప్రాంతంలో ఉన్న ఇవాంజలికల్ క్రిస్టియన్ ఓటర్లు మెజార్టీ ఓటుబ్యాంకుగా మారవచ్చన్న ధీమాతోనే పెన్స్ ఇక్కడనుంచే ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు వినికిడి. ఈ ఓటర్లే రిపబ్లికన్ ఓటర్ల జాబితాలో మెజార్టీ భాగం ఉన్నట్లుఆపార్టీనేతలు ఇప్పటికీ విశ్వసిస్తారు.



ప్రచారం ఎక్కువగా టౌన్‌హాల్స్, రిటైల్‌షాప్స్‌లవద్ద జరుగుతాయని చెపుతున్నారు. లోవాలో ఉన్న పిజ్జారాంచ్‌చైన్ వంటి షాపింగ్ మాల్స్‌కూడా సందర్శిస్తూ ఓటర్లను కలుస్తారని అంచనా. రిపబ్లికన్ ఓటర్లకు పెన్స్ కొత్తేమీ కాదు. ట్రంప్‌కు రెండవ కమాండర్‌గా వ్యవహారిం చినపెన్స్ రిపబ్లికన్ కాంగ్రెస్‌లో దశాబ్దా కాలానికిపైగా పనిచేసారు. 2020 ఎన్నికలవరంగా ట్రంప్‌తో వచ్చిన విభేదాలతో ఆయన స్వతంత్ర్య వ్యక్తిత్వంతో ముందుకు సాగారు. రెండున్నరేళ్లపాటు ట్రంప్ నిర్ణయాలకు ఆయన దూరంగానే ఉన్నారు. ఇపుడు రిపబ్లికన్ల అభ్యర్థిగా మెజార్టీ ఓట్లు సాధించుకుంటే పెన్స్ అభ్యర్థిత్వానికే రిపబ్లికన్లు ఓటువేయక తప్పదన్న నమ్మకంతో ఆయన అధ్యక్షపదవి రేసులోకి వచ్చారు.

## కొండచరియలు విరిగిపడి చిక్కుకుపోయిన 300 మంది యాత్రికులు

**డెహ్రాడూన్, జూన్ 1:** ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తోన్న వారికి మరోసారి కొండచరియలు తీవ్ర అంతరాయం కలిగించాయి. భారీగా కొండచరియలు విరిగిపడడంతో 300 మంది ప్రయాణికులు చిక్కుకుపోయారు. వాటి వల్ల రాష్ట్రంలోని పితోరాగఢ్ జిల్లాలోని లఖన్‌పూర్ సమీపంలోని లిపులేఖ-తవఘాట్ రహదారి 100 మీటర్ల మేర కొట్టుకుపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది.

ప్రయాణికుల రాకపోకల కోసం రెండు రోజుల తర్వాత ఈ రోడ్డును తెరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రకు ఈసారి భారీ సంఖ్యలో భక్తులు పోటెత్తుతున్నారు. మంచుకొండల్లో ప్రయాణానికి అక్కడక్కడా వీరికి కొంత అసౌకర్యం కలుగుతున్నట్లు తెలుస్తోంది. నవంబరు రెండోవారం వరకూ ఈ యాత్ర ఉంటుంది.

ఈ సమయంలో కొండచరియలు విరిగిపడడం ఆందోళనకరగంగా మారింది. ఈ క్రమంలో వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది. అల్మోరా, చమోలీ, చంపావత్, డెహ్రాడూన్, హరిద్వార్, గర్వాల్, నైనిటాల్, రుద్రప్రయాగ, తెహ్రీ గర్వాల్, పితోరాగఢ్, ఉద్దమ్ సింగ్ నగర్, ఉత్తరకాశీ జిల్లాల్లో తుఫాన్, ఉరుములతో కూడిన వర్ష సూచనలు ఉన్నాయని పేర్కొంది. అలాగే యాత్రికులంతా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పోలీసులు అడ్వైజరీ జారీచేశారు. 'అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండండి.

సురక్షిత ప్రాంతాల్లోనే వాహనాలను పార్కింగ్ చేయండి. యమునోత్రి, గంగోత్రి యాత్రకు వచ్చే ప్రయాణికులు వాతావరణ సూచన తర్వాతే తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలి. వెంట రెయిన్ కవర్, గొడుగు, వెచ్చని వస్త్రాలు ఉంచుకోవాలి' అని అందులో పేర్కొన్నారు.

# తొమ్మిదేళ్లలో మద్యం రాబడి రూ.2 లక్షల కోట్లు
## యేటా భారీగా ఖజానాకు పెరుగుతున్న ఆదాయం

**హైదరాబాద్, జూన్ 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరుగా మద్యం విక్రయాలు మారాయి. రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖ ద్వారా అత్యధికంగా ఆదాయం వస్తుండగా, ఆ తర్వాత స్థానంలో ఎక్సైజ్ శాఖ నిలిచింది. ఏటా మద్యం విక్రయాల ద్వారా లభించే ఆదాయం భారీగా పెరుగుతూ వస్తోంది. ప్రతీ ఏడాది 3 వేల కోట్ల రూపాయల నుండి 5 వేల కోట్ల రూపాయల వరకూ మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా తెలంగాణ సర్కార్‌కు దాదాపు 2 లక్షల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. 2014-15 ఆర్థిక సంవత్సరంలో 10,833 కోట్ల రూపాయలుగా ఉన్న ఎక్సైజ్ శాఖ ఆదాయం 2022-23 సంవత్సరానికి దాదాపు 35 వేల కోట్ల రూపాయకు చేరింది.

మద్యం విక్రయాల ద్వారా 2014-15 ఆర్థిక సంవత్సరంలో 10,833 కోట్ల రూపాయలు చొప్పున్న రాష్ట్ర ఖజానాకు రాబడి రాగా, తదుపరి సంవత్సరం 2015-16లో 12,760 కోట్ల రూపాయలు, 2016-17లో 14,184 కోట్ల రూపాయలు, 2017-18లో 17,597 కోట్ల రూపాయలు, 2018-19లో 20,959 కోట్ల రూపాయలు, 2019-20లో 22,605 కోట్ల రూపాయలు, 2020-21లో 27,888 కోట్ల రూపాయలు, 2021-22 ఆర్థిక సంవత్సరంలో 32,859 కోట్ల రూపాయలు మేర తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం లభించింది. రాష్ట్ర వ్యాప్తంగా రోజుకు దాదాపు 90 నుండి 100 కోట్ల రూపాయల వరకూ విలువైన మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో 2022-23 ఆర్థిఖ సంవత్సరంలో 35,145.10 కోట్ల రూపాయల విలువైన 3.52 కోట్ల లిక్కర్ కేసులు, 4.79 కోట్ల బీరు కేసులు అమ్మకాలు జరిగాయి. మద్యంపై రాష్ట్ర ప్రభుత్వం విధించే వ్యాట్, ఎక్సైజ్ సుంకంతో పాటు, లైసెన్స్‌ల ఫీజు, సిట్టింగ్ రూమ్‌ల అనుమతులు, ప్రత్యేక వేడుకలకు ఇచ్చే అనుమతుల ఫీజులు తదితర వాటి ద్వారా తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతోంది.

# మణిపూర్ డిజిపి బదలీ
# కొత్త డిజిపిగా రాజీవ్‌సింగ్

## శాంతిభద్రతల కోసం రెండు కమిటీల ఏర్పాటు
## 'వెంటనే ఆయుధాలు అప్పగించండి': అమిత్ షా వార్నింగ్

**ఇంఫాల్, జూన్ 1:** కొన్ని రోజులుగా మండిపోతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు కేంద్రం చర్యలు ప్రారంభించింది. ఇప్పటికే ఆ రాష్ట్ర పర్యటనలో ఉన్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా శాంతిని నెలకొల్పేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మణిపుర్‌లో చెలరేగిన ఘర్షణలను హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలోని కమిటీ విచారణ జరుపుతుందని వెల్లడించారు.ప్రస్తుత డిజిపి పి.డైన్గల్‌ను హోంశాఖకు బదిలీచేసి ఆయన స్థానంలో సిఆర్‌పిఎఫ్ ఐజిగా వ్యవహరించిన త్రిపుర ఐపిఎస్ క్యాడర్‌కు చెందిన రాజీవ్‌సింగ్‌ను కొత్త డిజిపిగా నియమించారు. ఇక్కడ ఉన్న గిరిజన తెగలకు ఎటువంటి సబంధం లేని తటస్థ వర్గానికి చెందినవారిని డిజిపిగా నియమిస్తే శాంతిభద్రతలను సత్వరమే కట్టడిచేయవచ్చన్న లక్ష్యంతోనే డిజిపిని బదిలీచేసారు. అలాగే ఈ హింసకు సంబంధించిన ఆరు కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ దర్యాప్తు చేస్తుందని చెప్పారు. మరోపక్క మిలిటెంట్లకు తీవ్ర హెచ్చరికలు జారీచేశారు. 'దాదాపు నెలరోజులుగా మణిపుర్‌లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఘర్షణల్లో తమవారిని కోల్పోయిన కుటుంబాలకు సంతాపం తెలియచేస్తున్నాను. గత మూడు రోజులుగా నేను ఇంఫాల్, మోరె, చురాచాంద్‌పుర్ సహా పలు ప్రాంతాల్లో పర్యటించాను. రాష్ట్రంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పే దిశగా స్థానిక అధికారులతో మాట్లాడాను. ఈ ఘటనలపై దర్యాప్తు జరిపేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో ఓ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దానిపై త్వరగా ప్రకటన చేస్తాం. అలాగే మణిపుర్ గవర్నర్ నేతృత్వంలోని పిస్ కమిటీని ఏర్పాటు చేశాం. ఈ ఘటనల వెనక కుట్రలను గుర్తించేందుకు ఉన్నతస్థాయి సిబిఐ దర్యాప్తునకు ఆదేశించాం. ఈ దర్యాప్తు పూర్తి తటస్థంగా ఉంటుందని హామీ ఇస్తున్నా. అలాగే మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.10 లక్షల పరిహారాన్ని అందిస్తాయి. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు హోం శాఖకు చెందిన ఉన్నతస్థాయి అధికారులు రాష్ట్రంలో పర్యటిస్తారు' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఎవరి చెంత అయినా ఆయుధాలు ఉన్నట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని అమిత్ షా హెచ్చరించారు. నకిలీ వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని పౌరులను అభ్యర్థిస్తున్నాను. ఆయుధాలు కలిగి ఉన్నవారు వెంటనే వాటిని పోలీసులకు అప్పగించాలి. నేటి నుంచి కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఎవరి వద్ద అయినా ఆయుధాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన అన్నారు. మణిపుర్ గత కొన్ని రోజులుగా హింసాత్మకంగా మారిన విషయం విదితమే. ఎస్టీ హోదా కోసం మెయితీలు చేసిన డిమాండ్‌కు మణిపుర్ వ్యాలీ ప్రాంతానికి చెందిన చట్టసభ్యుల నుంచి మద్దతు లభించింది. దీంతో గిరిజన ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇది ఘర్షణకు దారితీసింది. మణిపుర్ జనాభాలో 53శాతం మంది మెయిటీ వర్గానికి చెందిన వారే.



మణిపుర్ వ్యాలీలో వారి ప్రాబల్యం ఎక్కువ. బంగ్లాదేశ్, మయన్మార్ నుంచి వస్తోన్న అక్రమ వలసదారులతో తాము సమస్యలు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎస్టీ హోదా విషయంలో మెయిటీలు, గిరిజనులకు మధ్య జరిగిన ఘర్షణల్లో పదుల సంఖ్యలో మరణాలు నమోదయ్యాయి. అలాగే ఆయుధాలతో తిరుగుతున్న పదుల సంఖ్యలో మిలిటెంట్లను భద్రతా బలగాలు కాల్చిచంపినట్లు ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రకటించారు. అలాగే మణిపూర్‌ప్రజల్లో భయాందోళనలను త ఒలగించి శాంతిని నెలకొల్పేందుకు గవర్నర్ అనసూయా ఉయికే నేతృత్వంలో మరో కమిటీని ఏర్పాటుచేస్తున్నామని చెప్పారు. ఈ కమిటీలో అన్ని రాజకీయ పార్టీలప్రతినిదులు మైతీ, కుకీ వర్గాలప్రతినిధులతోపాటు ప్రజాసంఘాల నాయకులు కూడా ఉంటారని హోంమంత్రి తెలిపారు.



గురువారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ముతో భేటీ అయిన నేపాల్ ప్రధాని ప్రచండ

# ప్రతి తెలంగాణ బిడ్డ గర్వించే సందర్భం

≫ చేసుకున్నారు. రాష్ట్ర సాధన పోరాట క్రమంలో తాను ఎదుర్కొన కష్టాలను,అవమానాలను, అధిగమించిన అడ్డంకులను,సిఎం కెసిఆర్ యాది చేసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ,వేలాది సభలను నిర్వహిస్తూ సబ్బండ వృత్తులను సకల జనులను సమీకరిస్తూ సమన్వయ పరుస్తూ అందరి భాగస్వామ్యం సహకారంతో,శాంతియుత పద్ధతిలో పోరాటాన్ని కొనసాగించి,కేంద్రం మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించచిన మొత్తం ప్రక్రియను, ఈ క్రమంలో సహకరించిన వారందరినీ సిఎం యాది చేసుకున్నారు. విజయతీరాలకు చేరుకున్న ఈ మొత్తం ఉద్యమ ప్రస్థానంలో ఇమిడివున్న.... నిర్దిష్ట పరిస్థితులకు అనుసరించిన నిర్దిష్ట కార్యాచరణను,' బోధించు సమీకరించు పోరాడు'అని పంథా ద్వారా సాధించిన విజయాన్ని సిఎం కెసిఆర్ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా స్మరించుకున్నారు.

తొమ్మిదేండ్ల క్రితం 2014 జూన్ 2నాడు భారత్ దేశంలో 29వ రాష్ట్రంగా అవతరించిన తెలంగాణ, అనుమానాలను పటాపంచులు చేస్తూ,బాలారిష్టాలను దాటుకుంటూ,ప్రత్యర్థులు కుయుక్తులను తిప్పికొడుతూ నిలదొక్కుకోవడం అత్యద్భుతమని సిఎం అన్నారు. వొకనాడు వెనుకబాటుకు గురైన తెలంగాణ నేడు సమస్త రంగాలలో దేశాన్ని ముందుకు తీసుకుపోతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కృషి ప్రజలందరి భాగస్వామ్యంతో,ఈ తొమ్మిదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశానికే ఆదర్శవంతంగా నిలవడం పట్ల సిఎం కెసిఆర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. మున్నెన్నడూ ఎరుగని రీతిలో' తెలంగాణ మోడల్' పాలన దేశ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందన్నారు. తెలంగాణ వంటి పాలన కావాలని అని రాష్ట్రాల ప్రజలు కోరుతున్నారని, ఈ దిశగా దేశ ప్రజలందరికీ ఆదరాభిమామానాలను చూరగొనడం తెలంగాణ ప్రజలు సాధించిన ఘన విజయమని సిఎం పేర్కొన్నారు. ప్రతి వొక్క తెలంగాణ బిడ్డ గర్వించాల్సిన గొప్ప సందర్భమిదని సిఎం కెసిఆర్ అన్నారు. వ్యవసాయం,సాగునీరు,విద్యుత్, విద్య,వైద్యం,సంక్షేమం,ఆర్థిక రంగం సహా సమస్త రంగాలలో గుణాత్మక అభివృద్ధి సాధిస్తూ,మహోజ్వల స్థితికి చేరుకుంటున్న తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని మూడు వారాల పాటు అంగరంగవైభవంగా,పండుగ వాతావారణంలో జరుపుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని సిఎం తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఫలాలను ఆస్వాధిస్తున్న ఆనందకర సమయంలో తమ సంతోషాలను పంచుకుంటూ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగస్వాములై రాష్ట్ర ప్రజలందరూ వాడ వాడనా సంబురాలను జరుపుకోవాలని సిఎం కెసిఆర్ పిలుపునిచ్చారు.

# వానాకాలం సాగుకు.. అరకొర రుణాలే గతి!

≫ సంబంధం లేకుండా ఉంది. వాస్తవానికి పత్తి సాగుకు ఎకరానికి 60 వేల రూపాల మేర పెట్టుబడి అవుతుండగా, టెస్కాబ్ మాత్రం 45 వేల రూపాలయనే నిర్ణయించింది. ఇందులోనూ బ్యాంకులు దాదాపు 30 వేల రూపాయల వరకే ఇస్తున్నాయి. ఈవిధంగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌కు అనుగుణంగా రుణాలు ఇవ్వకపోవడంతో పాటు, నిర్దేశించిన లక్ష్యం మేరకు పంపిణీ చేయడంలో బ్యాంకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయి. దీంతో వడ్డీ వ్యాపారులను రైతులు ఆశ్రయిస్తున్నారు. ప్రతీ సీజనుకు ఎరువులు, విత్తనాలు కూలీల ఖర్చులు పెరిగిపోతున్నాయి. కానీ వీటిని పరిగణనలోకి తీసుకోకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ నిర్ణయించడం పట్ల రైతాంగంలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

# అప్రూవర్‌గా మారిన శరత్‌చంద్రారెడ్డి

≫ ఇటీవల ఆశ్రయించారు. ఈ పిటీషన్‌పై గురువారం విచారణ జరిపిన న్యాయస్థానం అనుమతులు మంజూరు చేయడంతో పాటు దానికి సంబంధించిన తదుపరి కార్యాచరణ ముందుకు తీసుకెళ్లాలని ఈడీకి నోటీసులు జారీ చేసింది.




**న్యూఢిల్లీ, జూన్ 1:** జిఎస్టీ రాబడులు గతనెలకంటే 12 శాతంపెరిగాయి. గత ఏడాది మేనెల వసూళ్లతోపోలిస్తే 12 శాతంపెరిగి 1.57 లక్షలకోట్లవరకూ ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వశాఖ ప్రకటించింది. స్థూల జిఎస్టీ రాబడులు మేనెలలో 1,57,090 కోట్లరూపాయలుగా ఉంటే సెంట్రల్ జిఎస్‌టి 28,411 కోట్లు, రాష్ట్ర జిఎస్‌టి 35,828 కోట్లు, సమీకృత జిఎస్టీ 81,363 కోట్లు చొప్పున వసూలయినట్లు ఆర్థికశాఖప్రకటించింది. ఐజిఎస్‌టిలో దిగుమతులద్వారానే 41,772 కోట్లవసూలయింది. అలాగే సెస్‌రూపంలో 11,489 కోట్ల రూపాయలుంది. వాటిలో ఈ సెస్‌లో కూడా దిగుమతులరూపంలో 1057 కోట్లవరకూ ఉన్నట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. గత ఏడాది మేనెలలో 1.41 లక్షలకోట్లవరకూ జిఎస్టీ రాబడులుంటే ఈ ఏడాది మేనెలలో మాత్రం జిఎస్టీ రాబడులు రికార్డుస్థాయిలో 1.87 లక్షలకోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం వెల్లడించింది. దేశీయ లావాదేవీలద్వారా గత ఏడాది కంటే ఈ సారి 11శాతం ఎక్కువ వసూలయిందని తేలింది.

## వారం - వర్జ్యం

2-6-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తె రోహిణి

త్రయోదశి ఉ.10-47; విశాఖ తె.05-30

వర్జ్యం ఉ.10-58 ల 12-34

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**వృషభం:** ఉద్యోగులకు బాగుంటుంది. కోర్టు సమస్యలు పరిష్కారం.

**మిథునం:** శత్రుబాధలు తీరిపోతాయి. చోర భయం పొంచి వుంది.

**కర్కాటకం:** గృహ సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో విజయం.

**కన్య:** మొండి బకాయిలు వసూలు. విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం.

**తుల:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు ఉన్నత పదవి లభిస్తుంది.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలుంటాయి. గృహ యోగం. విద్యార్థులకు శుభ యోగం.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**మీనం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# పోలవరం ప్రాజెక్టు 2025కు సాకారం

## కీలక సమావేశంలో గడువు పొడిగింపు

**విజయవాడ,జూన్1,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత ఆలస్యం అయ్యేటట్లుగా ఉంది.ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికి తాజా గడువును 2025 జూన్ వరకు పొడిగించారు. కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ ఆధ్వర్యంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి ఢిల్లీలో కీలక సమీక్షా సమావేశం జరిగింది.ప్రాజెక్టు నిర్మాణం,సవరించిన అంచనాల మేరకు నిధుల కేటాయింపు, ప్రాజెక్టు ముంపు బాధితులకు పునరావాసం తదితరంశాలు సమావేశంలో చర్చించారు.ప్రాజెక్టు ప్రస్తుత నిర్మాణ పురోగతి,ధయాఫ్రమ్ వాల్ నిర్మాణం పనులు,ఇతర నిర్మాణాలపై ఈ చర్చల్లో ప్రస్తావనకు వచ్చింది.ఈ సమావేశంలో ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పూర్తి స్దాయి వ్యయం అంచనాలపై ప్రస్తావనకు వచ్చినా,ఆ దిశలో చర్చలు జరుగలేదని సమాచారం.అయితే తొలి దశలో నిర్దేశిత ఎత్తును అనుసరించి అడహక్ నిధుల కింద రూ.17,414 కోట్లు ఇవ్వాలని సమావేశంలో ఏపీ ప్రభుత్వం కోరింది.ఏపీ ప్రభుత్వ అభ్యర్ధనను పరిశీలిస్తామని కేంద్రం సమావేశంలో స్పష్టం చేసింది.2025 జూన్ నాటికి



పోలవరం పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఏడాది ముందే పూర్తి చేయాలని ప్రయత్నిస్తున్నామన్నారు.41.15 మీటర్లు ఎత్తువరకు ఆర్అండ్ఆర్ నిధులు ఇవ్వాలని కోరామని ఏపీ సర్కారు సమావేశంలో కోరింది.పోలవరం తొలి దశ పనులు పూర్తికి సంబంధించిన అంచనా వ్యయం రూ.16,952.07 కోట్లుకు సంబంధించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు తెలిపారు.కాంటూర్ పరిధిలో తొలుత 123 గ్రామాలు ముంపుకు గురవుతాయని గుర్తించామని,వాటిలోని 20,946 కుటుంబాలకుగాను ఇప్పటికే 12,060 కుటుంబాలకు పునరావాసం కల్పించామని రాష్ట్ర అధికారులు వివరించారు.లైడార్ సర్వేలో వాటితో పాటు 36 గ్రామాలు 41.15 మీటర్లు కాంటూర్ పరిధిలోకి వస్తాయని తెలిందని వివరించారు.ఆ గ్రామాల్లోని 16,642 కుటుంబాలకు తొలి దశలోనే పునరావాసం కల్పించాల్సి ఉంటుందన్నారు.వేరసి మొత్తం 25,528 కుటుంబాలకు పునరావాసం కల్పించాల్సి ఉందని అధికారులు తెలిపారు. ఇందుకు రేఊ.7,304 కోట్లు అవసరమని, కేంద్ర జల్‌శక్తి శాఖకు అధికారులు నివేదించారు.వాటిని ఆమోదించి నిధులిస్తే పునరావాసాన్ని త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు.దీనికి స్పందించిన కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్ సానుకూలరీతిలోనే స్పందించారు.

ప్రాజెక్టు నిర్మాణాన్ని సాధ్యమైనంత వరకు ముందుగా పూర్తి చేసే దిశలో కేంద్ర జలశక్తి శాఖ సహకరిస్తుందని ప్రకటించారు.తొలిదశ సవరించిన అంచనా వ్యయాన్ని ఖరారు చేసే ప్రక్రియ తుది దశలో ఉందని.ఆ మేరకు నిధులు ఇస్తామని చెప్పారు.పోలవం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయించాలని ఏపీ సీఎం జగన్ ఇటీవల కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను స్వయంగా కలుసుకుని విజ్ఞప్తి చేసారు.ఈ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి పెండింగ్ నిధులు మంజూరు చేయాలని కోరారు.పోలవరం నిర్మాణంపై జరిగిన కీలక సమీక్షలోను ఏపీ జలవనరుల శాఖా అధికారులు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని 2025 జూన్‌ను తుది గడువుగా పెట్టుకున్నా,అంత కన్నా ముందుగానే పూర్తి చేస్తామని అధికారులు సమావేశంలో వెల్లడించారు.

## కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా తేల్చే అంశాన్ని కేంద్రానికి నివేదించండి

### కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు తెలంగాణ లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1:** కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా తేల్చే అంశాన్ని వీలైనంత త్వరగా కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాఆలని రాష్ట్ర ప్రభుత్వం నదీ యాజమాన్య బోర్డును కోరింది. ఈ మేరకు కృష్ణా నదీ యాజమాన్య బోర్డ చైర్మన్‌కు తెలంగాణ నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్ లేఖ రాశారు. మే 10వ తేదీన బోర్డు 17వ సమావేశంలో తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా నీటి వాటా అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని లేఖలో పేర్కొన్నారు. కెఆర్ఎంబీ మినట్స్‌లోనూ ఈ అంశాన్ని పొందుపర్చామని, కేంద్రానికి పంపినట్లు తమకు ఎలాంటి సమాచారం లేదని అందులో తెలిపారు. కృష్ణా నదిపై రెండు రాష్ట్రాలకూ చాలా ప్రాజెక్టులు ఉన్నాయని,నీటి వాటా నిష్పత్తి తేలకుండా వాటికి జలాలను తరలించడం సాధ్యం కాదనాఇ అన్నారు. కొత్త నీటి సంవత్సరం కూడా ప్రారంభమైందని,వీలైనంత త్వరగా ఈ అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని కోరారు.

## తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్1:** శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సకల జనుల అలుపెరుగని పోరాటాలు,అమరుల త్యాగా ల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని తెలిపారు. స్వరాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షల మేరకు పరిపాలన కొనసాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.





# చెన్నైలో 2 పడవలనుంచి భారీ ఎత్తున బంగారం స్వాధీనం

**చెన్నై, జూన్ 1:** తమిళనాడులో భారీ ఎత్తున బంగారాన్ని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. రెండు పడవల్లో శ్రీలంకనుంచి భారత్‌కు సముద్ర మార్గంలో బంగారాన్ని అక్రమంగా తరలిస్తుండగా ఒక్కసారిగా అధికారులు ప్రత్యక్షం అయ్యారు. దీనితో ఆ పడవలోని స్మగ్లర్లు తమ వద్ద ఉన్న 11 కిలోల బంగారాన్ని సముద్రంలో విసిరేసారు. అయితే భారత కోస్ట్‌గార్డ్, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ కస్టమ్స్ సిబ్బంది కలిసి రెండురోజులపాటు ఆపరేషన్‌నిర్వహించి ఆ పసిడిని స్వాధీనంచేసుకున్నారు. మరో పడవలో 21.2 కిలోల బంగారం గుర్తించి పట్టుకున్నారు. ఈ రెండు ఘటనల్లో మొత్తం 20 కోట్లకుపైగా విలువైన 32.6 కిలోల బంగారం స్వాధీనంచేసుకున్నట్లు డిఆర్ఐ వెల్లడించింది. కొందరు స్మగ్లర్లు పెద్ద ఎత్తున బంగారాన్ని శ్రీలంకనుంచి భారత్‌కు అక్రమంగా తరలిస్తున్నట్లు డిఆర్ఐ అధికారులకు సమాచారం అందింది. ఈ మేరకు నిఘా పెట్టగా తమిళనాడులోని మండపం ఫిషింగ్ హార్బర్ ప్రాంతంలో రెండు బోట్ల కదలికలు అనుమానాస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. వాటిని వెంబడించగా తప్పించుకునే క్రమంలో ఓ పడవలోని ముగ్గురు స్మగ్లర్లు తమ వద్ద ఉన్న 11.6 కిలోల బంగారు కడ్డీలను సముద్రంలో పారేసారు. చివరకు వారిని అదుపులోకి తీసుకున్న అధికారులు ప్రత్యేక ఆపరేషన్‌లోభాగంగా డైవర్లను రంగంలోకి దించి సముద్రంలో పారేసిన బంగారాన్ని వెలికితీసారు. మరొక పడవలో 21 కిలోలకుపైగా బంగారం స్వాధీనంచేసుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.



గురువారం చెన్నైలో తమిళ సిఎం స్టాలిన్‌తో భేటీ అయిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్, పంజాబ్ సిఎం మాన్

# డైరెక్టర్ల బదలీ

≫ డైరక్టరుగా పనిచేస్తున్న వెంకటేశ్వర్లును గ్రేటర్ హైదరాబాద్‌కు యాదగిరి స్థానంలో బదిలీ చేశారు. ఇక బస్ భవన్‌లో మెడికల్, అడ్మినిస్ట్రేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా పనిచేస్తున్న వినోద్‌కుమార్‌ను కరీంనగర్ జోనల్ కార్యాలయానికి బదిలీ చేశారు. అలాగే ఆర్టీసీలో చీఫ్ పర్సనల్ మేనేజర్‌గా పనిచేస్తున్న రవాణా మంత్రి ఓఎస్డీ కృష్ణకాంత్‌కు పదోన్నతి కల్పించి ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా అడ్మినిస్ట్రేషన్, మెడికల్ విభాగంలో పోస్టింగ్ ఇచ్చారు.

# రుతుపవనాలు

≫ సముద్రంలో ఏర్పడిన తుపాన్లు, వాతావరణం అనుకూలంగా లేకపోవడం వల్ల నాలుగు రోజులు ఆలస్యంగా ఈ నెల 4వ తేదీన దేశంలోకి నైరుతి వస్తుందని వెల్లడించింది.

కేరళ నుండి తెలంగాణ రాష్ట్రంలోకి రావడానికి దాదాపు 2 వారాల సమయం పడుతుందని తెలిపింది. కేరళ నుండి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోకి రావటానికి సమయం పడుతుందని స్పష్టం చేసింది. నైరుతి రుతుపవనాలు ఈ నెల 8వ తేదీన ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశిస్తాయని, ఆ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడానికి నాలుగు రోజుల సమయం పడుతుందని వివరించింది. జూన్ 12వ తేదీ నాటికి ఆంధ్రప్రదేశ్ అంతటా రుతుపవనాలు విస్తరిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. ఇక నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోకి జూన్ 10 నుండి 12వ తేదీ మధ్యలో ప్రవేశిస్తాయని వెల్లడించింది. వాతావరణం అనుకూలిస్తే ఈ నెల 16వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని తెలియచేసింది.

# దశాబ్దాలుగా పటిష్టం

≫ పశ్చిమబెంగాల్, నేపాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలసరిహద్దులతో నేపాల్ కొనసాగుతోంది. వస్తుసేవల రవాణా, సహకారంకోసం నేపాల్ ఎక్కువగా భారత్‌పైనే ఆధారపడుతోంది. భారత్‌మీదుగానే నేపాల్‌కు నదీజలాలు వెళుతుంటాయి. 1950లో భారత్‌నేపాల్‌మధ్య శాంతి మైత్రీ ఒప్పందం ఇప్పటికీ కొనసాగుతోంది. ఈఒప్పందం కారణంగానే రెండుదేశాలమధ్య సంబంధాలు మరింత మెరుగుపడినట్లు తెలుస్తోంది.

నేపాల్ విదేశాంగమంత్రి ఎన్‌పి సౌద్‌కూడా ప్రధానివెంట వచ్చిన ప్రతినిధిబృందంలో ఉన్నారు. సరిహద్దుసమస్యలు, రవాణా, వాణిజ్యం, ఇరుదేశాలమధ్య కనెక్టివిటీఅంశాలు కీలక అజెండాగా ద్వైపాక్షిక చర్చల్లో ఉంటాయని ఆయన తెలిపారు.

# మూడోసారి బిఆర్ఎస్‌దే

≫ నిర్మాణం మొదలుకొని అన్ని విషయాల్లోనూ, వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ఆరోపించడం... ప్రతిపక్షాలకు పరిపాటిగా మారిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు టెండర్ ప్రక్రియ జాతీయ రహదారుల టెండర్ల మాదిరిగానే జరిగిందని వివరించారు. ఓఆర్ఆర్ టెండర్లపై ఎలాంటి విచారణకైనా సిద్ధమని మున్సిపల్ శాఖ ఇప్పటికే ప్రకటించిందని... లీగల్ నోటీసులు అందుకున్నవారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల వద్ద ఆధారాలుంటే కోర్టుకి సమర్పించాలని... ప్రజల ముందు పెట్టాలని కెటిఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో బిజెపి లేనేలేదని... సోషల్ మీడియాలో మాత్రమే అప్పుడప్పుడు హంగామా చేస్తుందని కెటిఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తమతో పోటీ పడే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి వస్తామన్న భ్రమల్లో హస్తం పార్టీ ఉంటే వారిష్టమని, షర్మిల,కేఏ పాల్ లాంటి వారు కూడా అధికారంలోకి వస్తామని చెబుతున్నారని,వారిదీ భ్రమేనని విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ 90 నుంచి 100 స్థానాల్లో సునాయసంగా గెలిచి తిరిగి అధికారంలోకి వస్తుందని స్పష్టం చేశారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని కెటిఆర్ పునరుద్ఘాటించారు.

వచ్చే ఎన్నికల్లో తమ సిఎం అభ్యర్థిగా కెసిఆర్ ఉంటారని, బిజెపి,కాంగ్రెస్‌కు ధైర్యముంటే వారి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలని కెటిఆర్ సవాల్ విసిరారు. బిఆర్ఎస్‌లో మంచి పనితీరు ఉన్న ఎమ్మెల్యేల అందరికీ మళ్లీ సీట్లు దక్కుతాయని అన్నారు. అయితే ఈ క్రమంలోనే పనితీరు సరిగా లేని ఎమ్మెల్యేలు తమను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందని కెసిఆర్ భావిస్తున్నట్లు కెటిఆర్ చెప్పారు. ఎన్నికలకు ఇంకా ఆరు నెలల సమయం ఉన్నందున... ఇప్పుడే టిక్కెట్లపై ఏమీ చెప్పలేమని కెటిఆర్ వివరించారు. ఎంఐఎం ఎన్ని సీట్లలో పోటీ చేస్తుందో ఆ పార్టీ ఇష్టమన్న కెటిఆర్... ప్రజలు మత ప్రాతిపదికనే ఓట్లు వేస్తారంటే తాను నమ్మనన్నారు. తెలంగాణలో మైనారిటీలకు చేసిన కార్యక్రమాలపై ఇతర రాష్ట్రాల్లో గొప్పగా చెప్పిన అసదుద్దీన్ ఓవైసి... ఇక్కడ ఎందుకు భిన్నంగా మాట్లాడారో ఆయన తేల్చుకోవాలని కెటిఆర్ వ్యాఖ్యానించారు. మైనారిటీలు ఎంఐఎం,కాంగ్రెస్,బిఆర్ఎస్‌కు మాత్రమే ఓట్లేస్తారని కాకుండా... ప్రజలు మంచి ప్రభుత్వాన్ని ఎంచుకుంటారని విశ్వసిస్తున్నట్లు కెటిఆర్ తెలిపారు. కేవలం ఒక పార్టీని అధికారం నుంచి దించాలన్న ఆలోచన విధానానికి బిఆర్ఎస్ వ్యతిరేకమని పేర్కొన్నారు. తెలంగాణలో జరుగుతున్న మంచి విధానాలను... ఇతర రాష్ట్రాల్లోనూ అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. దేశంలో కేవలం కాంగ్రెస్,బిజెపి మాత్రమే ఉన్నాయన్న ప్రచారం ఆలోచన విధానం తప్పని కెటిఆర్ వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల వల్లనే బిజెపి అధికారంలోకి వచ్చిందని, రాహుల్‌గాంధీ ఒక పార్టీని కాకుండా ఎన్జీవో దుకాణాన్ని నడపాలన్నారు. గుజరాత్‌లో ఎన్నికలుజరిగితే పారిపోయిన రాహుల్‌గాంధీ విషయం అందరికీ తెలుసనన్నారు. దేశంలో అత్యుత్తమ ప్రధానమంత్రుల్లో ఒకరైన పీవి నరసింహారావుకు ఢిల్లీలో సమాధి కట్టకుండా కాంగ్రెస్ పార్టీ అవమానం చేసిందన్నారు. కర్ణాటక,మహారాష్ట్ర సహా అన్ని రాష్ట్రాల్లోనూ పోటీ చేసే దిశగా ఆలోచిస్తున్నామన్నారు. ఏపీలోనూ బిఆర్ఎస్ పని ప్రారంభించిందని, అక్కడ పార్టీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించామన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన మోదీ ప్రభుత్వం గద్దె దిగాల్సిన అవసరం ఉందని కెటిఆర్ తెలిపారు. బిజెపికి ధైర్యముంటే... దేశానికి చేసిన మంచి పనులపై ప్రజల్లో చర్చ పెట్టాలని సవాల్ విసిరారు. గతంలో నోట్ల రద్దుతో ఏం సాధించారో ఇప్పటి వరకు చెప్పని ప్రధాని... ఇప్పుడు రెండు వేల రూపాయల నోట్ల మార్పిడితో ఏం సాధిస్తారో కూడా... ప్రజలకు సమాధానం చెప్పడం లేదన్నారు. లోక్‌సభ స్థానాల పెంపుపై ఇప్పటి నుంచి ఆరోగ్యవంతమైన చర్చ జరగాల్సిన అవసరం ఉందని కెటిఆర్ వివరించారు. దక్షిణాది వర్సెస్ ఉత్తరాది అనేది తన వాదన కాదని... జనాభా నియంత్రణ చేపట్టిన రాష్ట్రాలు నష్టపోవద్దనే తన వాదనని కెటిఆర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అన్ని రాష్ట్రాలకూ సమాన హక్కులు ఉండాలని వివరించారు. ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో పెరిగే సీట్లు మొత్తం దక్షిణాది రాష్ట్రాల సీట్ల కన్నా ఎక్కువగా ఉండనున్నాయని వెల్లడించారు. దేశ ప్రగతికి మద్దతిచ్చిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకూడదని... అలాంటి పరిస్థితి వస్తే ఎవరూ సహించరని తెలిపారు. తాము పన్నులు చెల్లిస్తున్నామని...ఉచిత పతకాలు అనుచితం అంటున్నవారు... దేశంలో ప్రతీ ఒక్కరు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నులు చెల్లిస్తున్నారని గుర్తుంచుకోవాలని కెటిఆర్ స్పష్టం చేశారు.

# సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్లు

≫ చేకూరే లబ్ది గురించి వివరించారు. ఈ నేపథ్యంలో రైల్వే బోర్డు తాజాగా ఈ రెండు రూట్లలో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు నిర్ణయం తీసుకుంది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కేంద్రం నిర్ణయాన్ని వెల్లడించింది. ఈ రెండు రైల్వే లైన్లు కలిసి 942 కిలోమీటర్ల మార్గంలో గరిష్టంగా 220 కెఎంపిహెచ్ వేగంతో ప్రయాణించేలా రైల్వే లైన్ నిర్మాణానికి అవసరమయ్యే సర్వేను నిర్వహించనున్నారు. ఈ సర్వేను ఆరు నెలల్లో పూర్తిచేయనున్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న కేంద్ర ప్రభుత్వం అనుసంధాతను మెరుపరిచే దిశగా చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగానే కేంద్రం ఈనిర్ణయం తీసుకుందన్నారు. ఇప్పటికే రెండు రాష్ట్రాల్లో కొత్త రైల్వే లైన్లు, రైల్వేస్టేషన్‌లు, వైఫైలు, రూ.30వేల కోట్ల రూపాయల డబ్లింగ్, ట్రిప్పింగ్ లైన్లు, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లను కేంద్రం తెలుగు రాష్ట్రాలకు అందించింది. వీటికి అదనంగా తెలంగాణలో వ్యాగన్ తయారీ, ఓవర్ హోలింగ్ కేంద్రాన్ని ఎంఎంటిఎస్ రెండోదశ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ, చర్లపల్లి టర్మినల్ వంటి ప్రాజెక్టులను కేంద్రం ఇప్పటికే చేపడుతుందన్నారు.

# పాక్ లేకుండానే ఆసియాకప్2023?




**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 ఆతిథ్యంపై ఇంకా స్పష్టత రాలేదు. టోర్నీ ఆతిథ్య హక్కులు పాకిస్థాన్‌వద్దే ఉన్నాయి. కానీ పాక్ గడ్డపైకి భారత్‌జట్టును పంపించేందుకు బిసిసిఐ అంగీకరించడంలేదు. అంతేకాకుండా తటస్థ వేదికగా టోర్నీని నిర్వహించాలని బిసిసిఐ డిమాండ్‌చేసింది. హైబ్రిడ్‌మోడల్‌ని తెరపైకి తెచ్చిన పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు భారత్ ఆడే మ్యాచ్‌లను యుఎఇ వేదికగా నిర్వహిస్తామని చెప్పింది. మిగిలిన మ్యాచ్‌లు పాక్ గడ్డపైనే జరగాలని కోరింది. కానీ బిసిసిఐ అందుకు అంగీకరించడంలేదు. సెప్టెంబరులో యుఎఇలో ఎండలు ఎక్కువగా ఉంటాయని ప్లేయర్లు ఇబ్బందులు పడతారని బిసిసిఐ చెపుతోంది. ఓవరాల్‌గా ఆసియాలోని మిగిలిన క్రికెట్‌దేశాల మద్దతునుకూడా సంపాదించిన బిసిసిఐ టోర్నీని శ్రీలంకలోనిర్వహించేలా పావులు కదుపుతోంది. ఆసియాకప్ 2023 టోర్నీని శ్రీలంకలో నిర్వహిస్తే అది పాకిస్థాన్‌కు గట్టి దెబ్బ తగులుతుంది. 2009లో శ్రీలంక క్రికెటర్లపై లాహోర్‌లో దాడి తర్వాత అక్కడ ఇప్పటివరకూ ఎలాంటి టోర్నీ జరగలేదు. కనీసం ఆసియాకప్‌రూపంలో ఓ పెద్ద టోర్నీనినిర్వహించి మళ్లీ పూర్వవైభవం తీసుకురావాలని పాక్‌బోర్డు ఆశించింది. కానీ ఇపుడు శ్రీలంకకి తరలిపోయేలా కనిపిస్తుండటంతో పాక్‌బోర్డు దిక్కుతోచనిస్థితిలో పడిపోయింది. అలాగే శ్రీలంకకి తమ జట్టును ఆసియాకప్‌కోసం పంపేదిలేదని కూడా పాక్‌బోర్డు ప్రకటించింది. ఈ ఏడాదిచివరిలో భారత్ వేదికగానే మొదటి వన్డేప్రపంచకప్ జరగనుంది. భారత్ గడ్డపైకి కూడా పాక్‌జట్టును పంపించబోమని పాక్‌బోర్డు చెపుతోంది. ఈ రెండు టోర్నీలకు జట్టుని పంపే విషయంపై తుదినిర్ణయం పాక్‌ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. బిసిసిఐకూడా పాక్‌గడ్డపైకి జట్టునుపంపే విషయంలో భారత ప్రభుత్వానిదే తుదినిర్ణయమని తేల్చింది. పాక్‌బోర్డు బెదిరింపులుచూస్తే ఆసియాకప్‌కు జట్టును పంపే ఛాన్స్ లేనట్లుగా ఉంది. ఒకవేళ పాక్‌రాకపోయినా ఆసియాకప్ 2023 జరిగి తీరుతుందని ఆసియా క్రికెట్‌కౌన్సిల్ పెద్దలు చెపుతున్నారు. ఆసియాకప్, వన్డేప్రపంచకప్‌లో ఆడకపోతే పాక్‌కే ఆర్థికంగా పెద్దమొత్తంలో నష్టం వస్తుంది. అలా కాకుండా ఒప్పుకుంటే రెండు టోర్నీల్లోనూ ఆ జట్టు ఆడాల్సి వస్తుంది. దాంతో ఇపుడు ఎటూ తేల్చుకోలేకపాక్‌బోర్డు ఇపుడు ఇరుకునపడుతోంది.



## లండన్‌లో టీమిండియా ప్రాక్టీస్ షురూ!

**లండన్:** ఐపిఎల్ 2023 ముగిసిన వెంటనే టీమిండియా మొత్తం జట్టు లండన్‌లో ప్రాక్టీస్ సెషన్‌ముమ్మరంచేసింది. ఈనెల 7 నుంచి 11వ తేదీవరకూ లండన్‌లోని ఓవల్‌మైదానంలో జరిగే ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్ గెలిచే పట్టుదలతో ఉంది. భారత కాలమానం ప్రకారం ఈమ్యాచ్ ఏడోతేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభం అవుతుంది. ఓవల్ పిచ్ బ్యాటింగ్‌కి అనుకూలమని వార్తలు వస్తుంటే మ్యాచ్ జరిగే కొద్దీ స్పిన్‌కి సహకరించే సూచనలు ఉన్నాయి. ఇక ఓవల్‌లో తొలి నాలుగురోజులు వర్షం పడే అవకాశాలు లేవని వాతావరణశాఖ తెలిపింది. కానీ చివరిరోజుమాత్రం 56శాతం వర్షం కురిసే సూచనలున్నాయని తెలిపింది. దాంతో రిజర్వ్ డేని కేటాయించారు. ఒకవేళ రిజర్వుడేలో కూడా ఆట సాధ్యంకాకపోతే మ్యాచ్‌డ్రా లేదా రద్దుగా ముగుస్తుంది. అదే జరిగితే అప్పుడు భారత్, ఆస్ట్రేలియా జట్లని సంయుక్త విజేతలుగాప్రకటిస్తారు. డబ్ల్యుటిసి ఫైనల్‌కి భారత్ జట్టు రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, ఛతేశ్వర్ పుజారా, విరాట్‌కోహ్లి, అజింక్యరహానె, కెఎస్‌భరత్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్‌షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమేష్‌యాదవ్, జయదేవ్ ఉనద్కత్, ఇషాన్‌కిషన్‌లు ఉంటారు. స్టాండ్‌బై ప్లేయర్లుగా యశస్విజైస్వాల్, ముకేశ్‌కుమార్, సూర్యకుమార్‌యాదవ్‌లు నిలుస్తారు.




## ఓవల్‌లో ఫైనల్ టీమిండియాదే!


**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియాలమధ్య జరగనున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ 2021:23 ఫైనల్‌మ్యాచ్‌లో భారత్‌కే ఎక్కువ ఛాన్స్‌లున్నాయన్న అంచనాలు పెరిగిపోతున్నాయి. బ్యాటింగ్ బౌలింగ్ విభాగాలతోపాటు ఇతర రికార్డులపరంగా రెండుజట్లు సమతూకంగా ఉన్నాయి. అయితే ఇంగ్లండ్‌లోని మొత్తం వేదికల్లో ఓవల్ మైదానంలోనే ఆస్ట్రేలియాకు అతితక్కువ సక్సెస్‌రేట్ ఉంది. 1880లో జరిగిన ఇనాగరల్ టెస్ట్‌మ్యాచ్‌నుంచి ఈ వేదికపై ఆసీస్ ఆడిన 38 మ్యాచ్‌ల్లోకేవలం ఏడింటమాత్రమే విజయం సాధించింది. ఇక విన్నింగ్ రేషియోకూడా 18:42గా ఉంది. గత 50 ఏళ్లలో ఓవల్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియా కేవలం రెండుసార్లుమాత్రమే విజయం సాధించింది. ఆసీస్‌కు ఇంగ్లండ్‌లో అత్యధికంగా లార్డ్స్‌లో అత్యధిక సక్సెస్‌రేట్ 39.72గా ఉంది. అలాగే టీమిండియాకు కూడా ఓవల్‌లో మెరుగైన రికార్డు ఏమీలేదు. భారత జట్టు ఇక్కడ ఆడిన 14 మ్యాచ్‌ల్లోకేవలం రెండింట్లోమాత్రమే గెలిచింది. భారత్ చివరిసారిగా ఇక్కడ 2021లో గెలిచింది. నాటి మ్యాచ్ లో భారత్ 157పరుగుల భారీతేడాతో ఇంగ్లండ్‌ను మట్టికరిపించింది. రికార్డులవిషయం చూస్తేప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్ ఆడేందుకు భారత్ ఆస్ట్రేలియాకు చెందిన ఆటగాళ్లు ఇప్పటికే లండన్‌కు చేరారు. రెండు జట్లు గెలుపుపై ధీమాగా ఉన్నా ఆసీస్‌తోపోలిస్తే టీమిండియాకే విజయావకాశాలు ఎక్కువ ఉన్నాయి. గిల్, కోహ్లి, షమీ సూపర్‌ఫామ్‌లో ఉండటం టీమిండియాకు కలిసొచ్చే అంశంగా క్రికెట్ ఫ్యాన్స్ చెపుతున్నారు.

## డబ్ల్యుటిసికి జెర్సీ స్పాన్సర్ కరవు!

**న్యూఢిల్లీ:** ప్రపంచంలోకెల్లా సంపన్నమైన క్రికెట్‌బోర్డుగా బిసిసిఐకి పేరున్నా లండన్ ఓవల్‌లో జరిగే డబ్ల్యుటిసి ఫైనల్‌కు జెర్సీ స్పాన్సర్‌ను రాబట్టలేకపోయింది. ఇప్పటివరకూ టీమిండియాకు జెర్సీ స్పాన్సర్‌గా వ్యవహరించే బైజూస్ తన కాంట్రాక్టునుంచి తప్పుకుంది. అప్పటినుంచి మరో కొత్త స్పాన్సర్‌ను అన్వేషిస్తున్నా ఇప్పటికీ సాధ్యంకాలేదు. అందువల్లనే ఇపుడు లండన్ ఓవల్ టెస్టుకు సాదాసీదా జెర్సీతోనే మ్యాచ్‌కు వస్తుందని చెపుతున్నారు. ఈ జెర్సీపై కేవలం బిసిసిఐ, ఆడిడాస్ లోగోలు మాత్రమే ఉంటాయి. బిసిసిఐ ఇటీవలే భారత్ టూల్‌కిట్ స్పాన్సర్‌గా అడిడాస్‌తో డీల్‌చేసుకుంది. అయితే కొత్త స్పాన్సర్‌ను ఇప్పటికీ రాబట్టుకోలేకపోవడం ప్రపంచ క్రికెట్‌పరంగా భారత్‌కు అవమానకరం. ఇప్పటికయినా కీలకమైన మ్యాచ్‌లు, ఫైనల్స్ వంటివాటికి టీమిండియా జెర్సీ స్పాన్సర్‌ఉ దొరకబట్టుకోవాలని ఫ్యాన్స్ మండిపడుతున్నారు.

## ఫియాన్సీని క్రికెట్‌ప్రపంచానికి చూపిన గైక్వాడ్!

**ముంబయి:** చెన్నై ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ తన ఫియాన్సీని క్రికెట్ ప్రపంచానికి పరిచయం చేసాడు. ఫైనల్‌లో సిఎస్కె గెలిచిన తర్వాత ఐపిఎల్‌ట్రోఫీ చేతబట్టి తన ఫియాన్సీతో కలిసి సందడిచేసాడు. దీనితో ఒక్కసారిగా నెట్టింట ఈఫోటో వైరల్ అయిపోయింది. మరో రెండురోజుల్లో రుతురాజ్ గైక్వాడ్ వివాహం కానున్నది. ఆతనికాబోయే భార్యపేరు ఉత్కర్ష పవార్. 24 ఏళ్ల ఈ యువతి మహారాష్ట్ర తరపున దేశవాళీ క్రికెట్‌కూడా ఆడటం విశేషం. రుతురాజ్‌మాదిరిగా కేవలం బ్యాటింగ్ మాత్రమే కాకుండా బౌలింగ్‌కూడా చేయగల ఆల్‌రౌండర్. చలయితే గత 18 నెలలనుంచి ఆమెక్రికెట్‌కు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుతం పూణెలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌న్యూట్రీషియన్, ఫిట్‌నెస్ సైన్స్‌లో చదువుకుంటోంది. రుతురాజ్ ఉత్కర్ష వివాహం జూన్3వ తేదీ జరుగుతుంది. అందువల్లనే డబ్ల్యుటిసి మ్యాచ్‌కు స్టాండ్‌బైగా ఉన్న రుతురాజ్ అందుబాటులో ఉండలేనని బిసిసిఐకి సమాచారం ఇచ్చాడు. దీనితో యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు.



## చికిత్సకు ముందు భగవద్గీతతో సిఎస్కేధోనీ



**ముంబయి:** టీమిండియా మాజీ కెప్టెన్, సిఎస్కెసారథి మహేంద్రసింగ్‌ధోనీ ముంబయికి చేరాడు. ఐపిఎల్ సీజన్‌లో పాల్గొన్న ధోనీని మోకాలి గాయం వేధించింది. దాంతో టోర్నీ ముగియగానే ముంబయికి చేరిన ధోనీ అక్కడ కోకిలాబెన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్సకుముందు ధోనీ భగవద్గీతని చదువుతున్న ఫోటో ఒకటి బయటకు వచ్చింది. మనశ్శాంతి కోసమే ధోనీ భగవద్గీత పారాయణంచేస్తున్నాడని తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడిన ధోనీ 185.71 స్ట్రైకరేట్‌తో 104 పరుగులుచేసాడు. మోకాలి గాయం కారణంగా కేవలం స్లాగ్ ఓవర్లలో బ్యాటింగ్‌కి వచ్చిన ధోనీ ఈ ఏడాది ఎదుర్కొన్న బంతులు కూడా చాలా తక్కువే. దాంతో ఐపిఎల్ సీజన్‌ముగియగానే ఆతడు రిటైర్మెంట్ ప్రకటిస్తాడని అంతా ఊహించారు. వచ్చే ఏడాది ఐపిఎల్‌లో ఆడతానని స్పష్టంచేసిన ధోనీ మరో ఆరునెలల్లో ఒకనిర్ణయం తీసుకుంటానని చెప్పాడు.

సర్జరీ తర్వాత ఫిట్‌నెస్ ఆధారంగా రిటైర్మెంట్‌పై ధోనీ నిర్ణయం తీసుకుంటాడని ఫ్యాన్స్ అంచనాలువేస్తున్నారు. అయితే మోకాలి గాయం కారణంగా ధోనీ కనీసం వికెట్లమధ్యకూడా సౌకర్యంగా పరుగులు తీయలేకపోయాడు. గాయం తీవ్రతనిపరిశీలించిన వైద్యులు సర్జరీ చేయించుకోవాలనిసూచించినట్లు తెలుస్తోంది. అందువల్లనే దోనీ ఇపుడు ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరాడు.

## కార్వీ రిజిస్ట్రేషన్ రద్దు చేసిన సెబి..

**ముంబై, జూన్ 1:** మార్కెట్లో ట్రేడ్ చేసే వారు తమ సంపదను ఆయా కంపెనీల్లో పెట్టుబడి పెడుతూ, మంచి రాబడిని సంపాదించడానికి చూస్తుంటారు. ఈ క్రమంలో ఇన్వెస్టర్లకు,ఎక్ఛేంజీలకు మధ్య స్టాక్ బ్రోకర్లు వారధిగా ఉంటారు. కానీ వారే అక్రమాలకు పాల్పడితే మార్కెట్‌పైనే పెట్టుబడిదారులు నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉంది. కార్వీ స్టాక్ బ్రోకింగ్ సంస్థ విషయంలో ఇదే జరిగింది. ఖాతాదారుల నిధులను వారి సమ్మతి లేకుండా ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించిన కార్వీ స్టాక్ బ్రోకింగ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ రద్దు చేసింది. ఖాతాదారులకు తెలియకుండా వారి డీమ్యాట్ ఖాతాల్లో ఉన్న సెక్యూరిటీలను తాకట్టు పెట్టినందుకు నెల క్రితం మార్కెట్ నుంచి ఆ సంస్థను నివేదించింది. తమకు అప్పగించిన పవర్ ఆఫ్ అటార్నీని దుర్వినియోగం చేసినందుకు 21 కోట్ల జరిమానా కూడా విధించింది. రిజిస్ట్రేషన్ రద్దు చేస్తున్నప్పటికీ స్టాక్ బ్రోకర్‌గా పూర్తి చేయాల్సిన బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుందని మార్కెట్ రెగ్యులేటర్ కార్వీకి తెలిపింది. ఫీజులు, ఇతర బకాయిలు కూడా చెల్లించాల్సిందేనని వెల్లడించింది. డీమ్యాట్ ఖాతాల ద్వారా మోసానికి పాల్పడినట్లు గుర్తించిన సంవత్సరాల తర్వాత కార్వీని డిఫాల్టర్‌గా గుర్తించి భారతీయ స్టాక్ ఎక్ఛేంజీలు బహిష్కరించాయి. కార్వీ తన ఖాతాదారుల నిధులను చట్టవిరుద్ధంగా తాకట్టు పెట్టడమే కాకుండా, తద్వారా సేకరించిన డబ్బును తన రియల్ ఎస్టేట్ విభాగంలోకి మళ్లించింది. ఈ స్టాక్ బ్రోకింగ్ సంస్థ కార్వీ కేపిటల్ వైపు మళ్లించిన 1,400 కోట్లకుపైగా డబ్బును తిరిగి చెల్లించాలని కూడా రెండు సంస్థలను సెబి ఆదేశించింది.




## ప్రపంచ బిలియనీర్‌గా మళ్లీ ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, జూన్ 1:** ప్రపంచ కుబేరుల జాబితాలో మరోసారి నంబర్ వన్‌గా నిలిచారు టెస్లా, ట్విట్టర్ సిఇఒ ఎలాన్ మస్క్. బ్లూమ్‌బెర్గ్ నివేదిక ప్రకారం టెస్లా సిఇఒ యొక్క నికర విలువ ఇప్పుడు దాదాపు 192 బిలియన్ డాలర్లు. ఈ సంపదతో ప్రపంచంలో నంబర్ వన్‌గా ఎలాన్ మస్క్ నిలిచారు. గతంలో నంబర్ వన్ స్థానంలో ఉన్న లగ్జరీ వ్యాపారవేత్త, ఫ్రెంచ్ లగ్జరీ బ్రాండ్ అయిన లూయిస్ విట్టన్ యొక్క సిఇఒ బెర్నార్డ్ ఆర్నాల్డ్‌ను వెనక్కి నెట్టి ఎలాన్ మస్క్ తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు. ప్రస్తుతం బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క నికర విలువ 187 బిలియన్ డాలర్లు. బుధవారం ఎల్వీఎంహెచ్ షేర్లు 2.6శాతం క్షీణించడంతో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఆస్తుల నికర విలువ 186.6 బిలియన్ డాలర్లకు పడిపోయింది. గత డిసెంబర్‌లో బెర్నార్డ్ ఆర్నాల్డ్ ఎలాన్ మస్క్‌ను అధిగమించి ప్రపంచంలోనే అత్యంతసంపన్నుడిగా మొదటి స్థానంలో నిలిచారు. విలాసవంతమైన వస్తువుల అమ్మకాల్లో గణనీయమైన పురోగతి కారణంగా ఆర్నాల్డ్ సంపద పెరిగింది. దీంతో ఎల్వీఎంహెచ్ స్టాక్ ధర భారీగా పెరిగింది. దీంతో ఆయన మొదటి స్థానానికి రాగా, అప్పుడు మస్క్ రెండో స్థానానికి పడిపోయారు. ఇక తాజాగా బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం ప్రపం చంలోనే అత్యంత సంపన్నమైన వ్యక్తిగా తన స్థానాన్ని తిరిగి దక్కించుకున్నారు మస్క్. బ్లూమ్ బెర్గ్ నివేదిక ప్రకారం బుధవారం నాటికి మార్కెట్లు ముగిసే సమయానికి ఎలాన్ మస్క్ నికర ఆస్తుల విలువ సుమారు 192 బిలియన్ డాలర్లుగా ఉందని వెల్లడించారు. ఇది బెర్నార్డ్ ఆర్నాల్డ్ యొక్క సంపదను అధిగమించింది.




## స్టాక్ సూచీలకు తప్పని నష్టాలు

**ముంబై, జూన్ 1:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో వరుసగా రెండోరోజూ నష్టాలు నమోదయ్యాయి. ఉదయం ఫ్లాట్‌గా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు మధ్యాహ్నం వరకు స్వల్ప లాభాలతో ట్రేడయ్యాయి. చివరి గంటన్నరలో పూర్తిగా నష్టాల్లోకి జారుకొని ఇంట్రాడే కనిష్టాల వద్ద నష్టాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 193.70 పాయింట్లు క్షీణించి 62,428.54 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 46.65 పాయింట్లు క్షీణించి 18,487.75 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.42 వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, టిసిఎస్, యాక్సిస్‌బ్యాంకు, విప్రో, బజాజ్‌ఫైనాన్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, మారుతి సుజుకి, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## 10% పెరిగిన ఇంధన అమ్మకాలు!

**న్యూఢిల్లీ, జూన్ 1:** దేశవ్యాప్తంగా ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడం, వేసవిలో ప్రయాణాలు పెరగడంతో ఈయేడాది మే నెలలో పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన అమ్మకాలు 9-10 శాతం పెరిగాయి. ప్రభుత్వరంగ చమురు కంపెనీల నుంచి లభించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, గతేడాది ఇదే నెలలో పెట్రోల్ అమ్మకాలు 10.4శాతం పెరిగాయి. పెట్రోల్ వినియోగం గత నెలలో 2019 నాటితో పోలిస్తే దాదాపు పావు వంతు ఎక్కువగా విక్రయించబడింది. సెలవుల్లో ప్రయాణాలు పెరగడంతో పాటు కార్లు, మోటార్‌సైకిళ్ల అమ్మకాలు పెరగడం, ఆర్థిక కార్యకలాపాల మద్దతు అమ్మకాల వృద్ధికి దోహదపడ్డాయి. అలాగే పారిశ్రామిక, మైనింగ్ కార్యకలాపాల పెరగడంతో రిటైల్ డిమాండ్ పెరిగి డీజిల్ వినియోగం 9.3శాతం వృద్ధి నమోదైంది. కర్ణాటకలో ఎన్నికలు కూడా డీజిల్ డిమాండ్ పెరిగేందుకు దోహదపడ్డాయి. 2019 నాటితో పోలిస్తే గత నెల డీజిల్ అమ్మకాలు 7శాతం పెరిగాయి. ఇక విమాన ప్రయాణాలు పెరగడంతో జెట్ ఇంధన అమ్మకాలు కూడా గతేడాది కంటే 8.7శాతం పెరిగాయి. దేశీయ విమానయాన ప్రయాణం రికార్డుస్థాయిలో పెరిగినప్పటికీ, అంతర్జాతీయ ప్రయాణాలు కరోనా ముందు స్థాయి నుంచి ఇంకా కోలుకోలేదు. 2019 మే నెల కంటే జెట్ ఇంధన అమ్మకాలు 5.3శాతం తక్కువగా ఉన్నాయి. వంట గ్యాస్ అమ్మకాలు గతేడాది కంటే 9.8శాతం పెరగ్గా, 2019 కంటే 20శాతం వృద్ధి చెందాయి.




## వన్‌ప్లస్ ఇండియాకు సిఇఒ నవనీత్ నక్రా గుడ్‌బై

**ముంబై, జూన్ 1:** ప్రముఖ స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీ వన్‌ప్లస్ ఇండియాకు ఆ కంపెనీ సిఇఒ నవనీత్ నక్రా రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో వైదొలుగుతున్నట్లు తెలిపారు. ఆయన రాజీనామాను వన్‌ప్లస్ ధ్రువీకరించింది. తన అభిరుచులకు అనుగుణంగా నడుచుకోవాలని అనుకుంటున్నానని, కుటుంబ సభ్యులతో ఆనందకరమైన జీవితం గడపాలనుకుంటున్నట్లు తెలిపారు. 2020లో నవనీత్ నక్రా వన్‌ప్లస్‌లో వైస్ ప్రెసిడెంట్‌గా, చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా తన ప్రయాణం ప్రారంభించారు. 2021లో వన్‌ప్లస్ ఇండియా సిఇఒగా నియమితుల య్యారు. వన్‌ప్లస్‌లో చేరకముందు ఆపిల్ కంపెనీలో పనిచేశారు. ఈ మూడేళ్ల ప్రయాణంలో వన్‌ప్లస్ ఇండియా అభివృద్ధికి నక్రా ఎంతో కృషి చేశారని వన్‌ప్లస్ ఓ ప్రకటనలో తెలిపింది. ఆయన భవిష్యత్ ఆకాంక్షలు నెరవేరాలని ఆకాక్షించింది. భారత రీజియన్ పై మునుపటి ఫోకస్ కొనసాగుతుందని వన్‌ప్లస్ పేర్కొంది. నక్రా హయాంలోనే నార్డ్ సిరీస్‌లో మిడ్ సెగ్మెంట్ స్మార్ట్‌ఫోన్లతో పాటు, ఇతర స్మార్ట్ డివైజులు భారత మార్కెట్లో అందుబాటులోకి వచ్చాయి.




## 31 నెలల గరిష్టానికి తయారీ రంగం!


**న్యూఢిల్లీ, జూన్ 1:** ఈ యేడాది మే నెలలో తయారీ రంగ కార్యకలాపాలు 31 నెలల గరిష్టానికి చేరాయి. అధిక డిమాండ్, ఉత్పత్తే దానికి కారణమని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ నివేదికలో పేర్కొంది. కొత్త ఆర్డర్లు గణనీయంగా పెరగడం కూడా తయారీ పిఎంఐ పుంజుకునేందుకు కారణమని పేర్కొంది. తయారీ కార్యకలాపాలను సూచించే పిఎంఐ సూచి గత నెలలో 58.7 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు ఏప్రిల్‌లో ఇది 57.2 పాయింట్లుగా ఉంది. దాంతో వరుసగా 23వ నెలలోనూ తయారీ పిఎంఐ 50 పాయింట్ల ఎగువన నమోదైనట్లు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా వెల్లడించింది. సాధారణంగా పిఎంఐ సూచి 50 కంటే ఎక్కువ ఉంటే వృద్ధిగానూ, అంతకంటే తక్కువగా నమోదైతే క్షీణతగానూ పరిగణిస్తారు. గత ఆరు నెలల్లో కంపెనీలు అంతర్జాతీయ అమ్మకాల్లో వృద్ధిని చూడడంతో మే నెలలో పుంజుకున్న ఆర్డర్లలో ఎగుమతులు కీలక పాత్ర పోషించాయి. మెరుగైన సరఫరా, అనుకూల మార్కెట్ పరిస్థితుల కారణంగా దేశీయ తయారీ సంస్థలు ఉత్పత్తిని పెంచాయి. తయారీ రంగ కార్యకలాపాలు పెరగడం దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తులకు ఉన్న గిరాకీని సూచిస్తోందని ఎస్అండ్‌పి గ్లోబల్‌మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పోలియానా డి లిమా అన్నారు. దేశీయ ఆర్డర్ల పెరుగుదల ఆర్థికవ్యవస్థ వృద్ధికి దోహదపడుతుంది. అలాగే అంతర్జాతీయ వ్యాపారం గ్లోబల్ మార్కెట్లలో భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుందని, తద్వారా భారత్ సామర్థ్యాన్ని మరింత పెంచుతుందని పోలియానా పేర్కొన్నారు.



# వాణిజ్యం

## ఐటిరిటర్నుల దాఖలు గడువు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 1:** అధికంగా ఆదాయం ఆర్జిస్తున్న వ్యక్తులు ప్రతి యేటా ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయాల్సిన విషయం విదితమే. అదేవిధంగా తమ క్లయింట్లు జరిపే ఎక్కువ విలువ కలిగిన లావాదేవీలను ఆయా ఆర్థిక సంస్థలు ఐటి శాఖకు నివేదించాల్సి ఉంటుంది. ఆర్థిక లావాదేవీల స్టేట్ మెంట్ (ఎస్ఎఫ్‌టి) ద్వారా వీటి వివరాలను ఆదాయపు పన్ను విభాగానికి అందిస్తూ ఉంటాయి. ఇందుకు సంబంధించి మరికొంత సమయాన్ని పెంచుతున్నట్లు ఐటి శాఖ ప్రకటించింది. 2022-23లో ఎస్ఎఫ్‌టి రిటర్న్‌లను దాఖలు చేయడానికి తుది గడువును మరో రెండు రోజులు పొడిగిస్తున్నట్లు ఐటి డిపార్ట్‌మెంట్ తెలిపింది. తద్వారా తమ క్లయింట్లు చేసిన అధిక-విలువ కలిగిన లావాదేవీలను నివేదించడానికి బ్యాంకులు, విదేశీ మారకపు, ఇతర రిపోర్టింగ్ ఎంటిటీలకు అదనపు సమయం లభించినట్లయింది. వాస్తవానికి 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్ఎఫ్‌టి ఫైల్ చేయడానికి చివరి తేదీ మే 31. అయితే రిపోర్టింగ్ పోర్టల్‌లో అధిక ట్రాఫిక్ కారణంగా కొందరు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు ఐటి విభాగం దృష్టికి వెళ్లింది. దీంతో రిటర్నులను సజావుగా ఫైల్ చేయడం కోసం మరో రెండు రోజుల పాటు పోర్టల్ తెరిచే ఉంటుందని ఆదాయపు పన్ను శాఖ ట్వీట్ చేసింది. ఎస్ఎఫ్‌టి రిటర్న్‌ల దాఖలులో జాప్యం జరిగితే, డిఫాల్ట్ అయిన ప్రతి రోజుకు వెయ్యి వరకు జరిమానా విధించవచ్చు. నాన్-ఫైలింగ్ లేదా సరికాని స్టేట్‌మెంట్‌లను ఫైల్ చేయడం వల్ల కూడా పెనాల్టీ పడే అవకాశం ఉంది. ఒక వ్యక్తి చేసిన అధిక విలువ లావాదేవీలను ఈ ఎస్ఎఫ్‌టి ద్వారానే ఆదాయపు పన్ను శాఖ ట్రాక్ చేస్తుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.